ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 4 పేజీలు: 10+4 వెల: 6.50

అంతరిక్షంలో ఏం జరుగుతోంది?
నేడు మహాకుంభ్‌మేళాకు ప్రధాని మోడీ 5

## తెలంగాణ కులగణన
# దేశానికే దిక్సూచి

**ఈ సర్వేతో సామాజిక విప్లవం సాధించాం: సీఎం రేవంత్**

56 శాతంపైగా ఉన్న బిసిలకు సముచిత స్థానం

వచ్చే స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42% టిక్కెట్లు

ప్రజాప్రతినిధులే సరిగా సహకరించలేదు..

అసెంబ్లీలో సర్వేను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేతో సామాజిక విప్లవానికి నాంది పలుకుతుందని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ కుల సర్వే దేశానికే ఒక దిక్సూచని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ మంగళవారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఉదయం వాయిదా పడిన తదుపరి మధ్యాహ్నం 2.20 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే సీఎం సామాజిక కుల గణన సర్వే నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సర్వే ప్రకారం రాష్ట్రంలో ఏ, బీ, సీ, డీ, ఈ వర్గాల్లో ఉన్న బీసీల శాతం 56.33గా తేలిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ 61,84,319 మంది (17.43 శాతం) ఉన్నారని తెలిపారు. అలాగే బీసీలు (ముస్లిం మైనారిటీలు మినహా) 46.25 శాతం గా ఉన్నా రని, బీసీల జనాభా 1,64,09,179గా ఉందని వెల్లడించారు. ఇక ఎస్టీలు 37,05,929 మంది (10.45శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 మంది (12.56 >>2

## ఎస్సీ వర్గీకరణకు
# అసెంబ్లీ ఏకగ్రీవం

ఫిబ్రవరి 4.. తెలంగాణ సోషల్ జస్టిస్ డే

**నా రాజకీయ జీవితంలో ప్రత్యేకం: సీఎం రేవంత్‌రెడ్డి**

**వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి, బిఆర్ఎస్**

**3 గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు**

**గ్రూప్1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్**

గ్రూప్2 లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9 శాతం

గ్రూప్3 లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కమిషన్ సిఫారసు సారాంశాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశారు. మూడు >>2



## రాహుల్ స్ఫూర్తితోనే
# సామాజిక సర్వే

క్రమశిక్షణ, నిబద్ధతతో కులగణన జరిపించాం

అంకెల గారడీతో ప్రజల్లో అపోహలు కల్పించవద్దు: మంత్రి ఉత్తమ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధినేత,లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక ఆర్థిక,విద్య, ఉద్యోగ,రాజకీయ కులగణన సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు.మంగళవారం రోజున రాష్ట్ర శాసనసభలో సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కుల గణనపై జరిగిన చర్చలో బిజెపికి చెందిన సభ్యుడు పాయల శంకర్ లేవనెత్తిన సందేహాలపై ఆయన తీవ్రంగా స్పందించారు.సామాజిక ఆర్థిక,విద్య,ఉద్యోగ,రాజకీయ,కులగణన సర్వే భారీ స్థాయిలో జరిగిన కసరత్తు అని క్రమశిక్షణతో నిబద్ధతతో నిర్వహించామని ఆయన అన్నారుఅంకెల గారడీతో అనవసరంగా ప్రజల్లో అపోహలు, అనుమానాలు సృష్టించవద్దని ఆయన విపక్షాలకు హితవు పలికారు.అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో ఓసిల శాతం 21 ఉండగా అది ఇప్పుడు 15నికి తగ్గిందన్నారు. అదే విదంగా అదే సమగ్ర సర్వేలో బిసిల శాతం 51 ఉండగా అది తాజాగా నిర్వహించిన సర్వేలో బిసిల శాతం 56 నికి పెరిగిందన్నారు.గణాంకాలు ఇంత స్పష్టంగా ఉంటే ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నారన్నారు.సద్విమర్శలను హుందాగా స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తప్పులు గుర్తిస్తే సరిదిద్దుకోవడంలో వెనకకు పోమని ఆయన తేల్చి చెప్పారు.ప్రతిపక్షాలకు అనుమానాలు ఉంటే ప్రజెంటేషన్ ద్వారా నివృత్తి చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ తరహా.సామాజిక ఆర్థిక,విద్య,ఉద్యోగ,రాజకీయ,కులగణన సర్వే యావత్ భారతదేశంలో ఎక్కడా జరగలేదన్నారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రాన్ని పదేళ్ల పాటు పాలించిన పార్టీ ఈ ఊసే ఎత్తలేదన్నారు.ప్రధాని మోడీతో సహా బిజెపి పాలిత రాష్ట్రాలలో >>2



మంగళవారం న్యూఢిల్లీలో ఓ పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బంది

## నేడే ఢిల్లీ
# పోలింగ్

హ్యాట్రిక్ కోసం ఆప్, గద్దెనెక్కాలని బిజెపి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** కేంద్రపాలితప్రాంతం, అందులోనూ దేశరాజధాని నగరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలు ఫోకస్‌ను పెంచాయి. ముఖ్యంగా ఆమ్ ఆద్మీపార్టీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్‌సాధించాలని పట్టుదలగా ఉంటే రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ ఢిల్లీ సింహాసనంపై తమదే పట్టు ఉండాలని భారతీయ జనతాపార్టీ భావిస్తోంది.ఈనేపథ్యంలో ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను ఈనెల 5వ తేదీ జరిగే >>2

## 25 కోట్ల మందికి
# పేదరికం నుంచి విముక్తి

### గరీబీ హఠావో ఆచరణలో చూపించాం

**లోక్‌సభలో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** వికసిత్‌భారత్ నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని, గడచిన పదేళ్లలో 25 కోట్లమందిని పేదరికం నుంచి విముక్తిచేయగలిగామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మ విశ్వాసం పెంచిందని మరోసారి మా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నందుకు ధన్యవాదాలని తెలిపారు. రాష్ట్రపతిప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలు విపక్షాల విమర్శలకు పదునైన మాటలతో జవాబిచ్చారు. కాంగ్రెస్, ఆప్ పార్టీలను తన మాటల తూటాలతో ఎద్దేవాచేస్తూ ప్రసంగం కొనసాగించారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని, గత ప్రభుత్వాలు గరిబీ హటావో అని నినాదాలుమాత్రమే చేసాయని కొందరునేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టిసారించారని, మేం మాత్రం ఇంటింటికీ నల్లా నీరు ఇవ్వడంపై దృష్టిపెట్టామని, దేశంలో పేదలకోసం 12 కోట్లకుపైగా మరుగుదొడ్లు నిర్మించామన్నారు. కొందరునేతలు పేదల గుడిసెలవద్ద ఫోటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తారని, సభలో పేదలగురించి మాట్లాడితే ఈనేతలు మొహం చిరాగ్గాపెడతారని ఎద్దేవాచేసారు. గతంలో ఢిల్లీనుంచి రూపాయి పంపిస్తే గ్రామాలకు 16 పైసలే చేరుతోందని ఒకప్రధాని వాపోయారని అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని, ఇపుడు ఢిల్లీనుంచి ఒకరూపాయి పంపిస్తే ఆగ్రామానికి పూర్తిగా రూపాయి చేరుతోందని, నగదుబదిలీద్వారా నేరుగా వెళుతోందన్నారు. కొందరు వ్యక్తులు వెచ్చటి నీటికొనులు, లగ్జరీ షవర్లపై దృష్టి పెడతారని మేం ఇంటింటికీ నీళ్లివ్వడంపై దృష్టిపెడతామన్నారు. ప్రభుత్వ పథకాలతో ఆదాచేస్తుంటే ప్రజాధనంతో శీష్‌మహల్ కట్టుకోడానికి ఎప్పుడూ వినియోగించలేదన్నారు. ఆదాయపు పన్ను తగ్గించి బిజెపి సారథ్యంలోని ఎన్డీయేమధ్యతరగతికి పొదుపు పెంచిందని, 2014కు ముందు టాక్స్ బాంబులు విసిరేవారని, బుల్లెట్లు పేల్చేవారని, ప్రజాజీవనంపై ఎంతోభారం పడేదని ఆ గాయాలనుంచి తమ ప్రభుత్వం స్వస్థత చేకూర్చి ముందుకుపోతోందన్నారు. ఇకపై 12 లక్షలవరకూ ఎవరూ పన్ను చెల్లించనవసరంలేద న్నారు. ఎన్నికల్లో హామీలిచ్చి తర్వాతచేతులెత్తేస్తారని ఇలాంటి పార్టీలు యువత భవిష్యత్తుకు విపత్తు ఆప్‌దా వంటివని హర్యానాలోమేం ఎలా పనిచేసామో అందరూ చూసారని, ఉద్యోగాలిస్తామనిచెప్పాం ఇచ్చామని, మహారాష్ట్రలో మంచి ఫలితాలుసాధించామని, ప్రజల ఆశీస్సులతోనే ఈ విజయాలన్నీ చేపట్టామన్నారు. కొందరు అర్బన్ నక్సల్స్ భాషలో మాట్లాడుతూ ఇండియన్‌స్టేట్‌నున బహిరంగంగానే సవాల్ చేస్తారని ఇలా మాట్లాడేవారికి రాజ్యాంగం గురించికానీ దేశ ఐకనయతగురించి కానీ అవగాహనలేదన్నారు. భారత రాజ్యాంగం ఎలాంటి వివక్షకు తావీయదని, రాజ్యాంగాన్ని జేబుల్లోపెట్టుకుని తిరుగుతున్నవారికి ముస్లిం మహిళలను ఎలాంటికష్టాల్లోకి నెట్టేసారన్నది తెలియదని ఎద్దేవాచేసారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు చిట్టచివరి వ్యక్తికికూడా ఫలాలు అందాలన్నదే మా లక్ష్యమని, ఎస్సీ ఎస్టీ ఒబిసి కులాలకు గరిష్ట అవకాశాల కల్పనకు మా ప్రభుత్వం పనిచేస్తోందని కొందరికికులం గురించి మాట్లాడటం ఫ్యాషన్‌గా ఉంటుందని గడచిన 39 ఏళ్లుగా ఒబిసి ఎంపిలు ఒబిసి కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తికల్పించాలని >>2



## జిఎస్టీ శ్లాబ్‌ల కుదింపు త్వరలో..

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** పరోక్షపన్నుల వ్యవస్థ జీఎస్టీలో తక్కువ రేట్లు,తక్కువశ్లాబులు ఉండేలా చేస్తున్న కసరత్తు పూర్తయిందని త్వరలోనే జిఎస్టీ మండలి ఈ శ్లాబ్‌లపై నిర్ణయం ప్రకటిస్తుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రస్తుతం జిఎస్టీలో ఐదు, 12, 18, 28 శాతం శ్లాబ్‌లున్నాయని లగ్జరీ, మత్తు ఉత్ప్రేరక ఉత్పత్తులన్నింటినీ 28శాతం శ్లాబ్‌లో ఉంచినట్లు ఆమె తెలిపారు. ఇక ప్యాకేజ్డ్ ఫుడ్, ఇతర నిత్యావసరాల వస్తువులను ఐదుశాతం శ్లాబ్‌లోనే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఉన్న జీఎస్టీ మండలిలో ఇప్పటికే మంత్రులబృందం జిఎస్టీరేట్ల హేతుబద్ధీకరణపై కసరత్తుపూర్తిచేసిందని, రేట్లను సరళీకృతంచేసే కసరత్తు పూర్తయిందని మంత్రి తెలిపారు. వాస్తవానికి ఈ మంత్రుల బృందంమూడేళ్లనుంచీ కసరత్తులు చేస్తోందని కసరత్తులుపూర్తి అయి ఇక నిర్ణయం ప్రకటించడంజరుగుతుందన్నారు. కొత్తబడ్జెట్‌లోప్రకటించిన ఆదాయపు పన్నుశ్లాబులు సామాన్య మధ్యతరగతికి ఎంతోమేలు చేస్తాయని అన్నారు. అయితే దీనివల్ల >>2

# వర్గీకరణపై భయపడొద్దు..



మంగళవారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌కు గజమాలవేసి కృతజ్ఞతలు తెలుపుతున్న మంత్రి దామోదర తదితరులు

### ఎవరి ప్రయోజనాలకు విఘాతం రాదు..

**ఉమ్మడి రాష్ట్రంలో భారీ ఆందోళనలు జరిగాయి: మంత్రి దామోదర**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం,అభద్రతాభావం కలుగుతోందని, వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. వర్గీకరణ కోరుతూ ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. ఈ ఆందోళనల ఫలితంగా 1996లో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్‌ను నియమించారని,ఆ తర్వాత 2000 ఏప్రిల్ 1వ తేదీన ఉమ్మడి ఏపీలో వర్గీకరణ చట్టం చేశారు. 2000 నుంచి 2004 వరకూ వర్గీకరణ అమలు అయిందని తెలిపారు.2004 నవంబర్ 5న వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో మళ్లీ పరిస్థితి మొదటికొచ్చిందని గుర్తు చేశారు.వైఎస్ ముఖ్యమంత్రి అయ్యాక వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేశారని,ఆర్టికల్ 341 సవరించి, వర్గీకరణ కోసం చర్యలు తీసుకోవాలని 2005 డిసెంబర్ 10న తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని,ఈ తీర్మానం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 2006లో జస్టిస్ ఉషామెహ్రా కమిషన్‌ను నియమించిందన్నారు.2000 నుంచి 2004 సంవత్సరం వరకూ అమలైన వర్గీకరణతో జరిగిన మంచి, చెడులను అధ్యయనం చేసి, ఉషామెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చిందన్నారు.వర్గీకరణకు ముందు రెల్లి వంటి కులాల విద్యార్థులకు కనీసం ఒక్క మెడిసిన్ సీటు కూడా వచ్చేది కాదు.వర్గీకరణ అమలులో ఉన్న 4 సంవత్సరాలు, ఆ కమ్యునిటీ నుంచి సగటున సంవత్సరానికి 30 మంది విద్యార్థులకు మెడిసిన్ సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. దళిత నాయకత్వానికి గుర్తింపును ఇచ్చింది కాంగ్రెస్ తొలి కేబినేట్‌లోనే రక్షణ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్‌కు, దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఏపీలో దామోదర సంజీవయ్యకు అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు.వర్గీకరణకు అనుకూలంగా ఉన్నామని,మా నాయకుడు రాహుల్ గాంధీ గారు 2018లో హైదరాబాద్‌లో జరిగిన ఎడిటర్స్ మీట్‌లోనే స్పష్టం చేశారని తెలిపారు. చేవెళ్ల డిక్లరేషన్ సభలో, >>2



ఎస్సై శ్వేత (ఫైల్)

## రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై దుర్మరణం

### కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం

**వాహనదారుని మృతి.. జగిత్యాల జిల్లాలో ఘటన**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం. చిల్వ కోడూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్సై శ్వేత ,మోటార్ సైకిల్ పై వెళుతున్న నరేష్ సులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. ప్రస్తుతం జగిత్యాల >>2



## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి
# నోటీసులు

**ప్రొసీజర్‌లో భాగంగానే నోటీసులు ఇచ్చారన్న సిఎం రేవంత్**

ఫిరాయింపు ఎపిసోడ్‌లో కీలక పరిణామం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. ఫిరాయింపు విషయంలో లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలంటూ అందులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ ఆధారంగా శాసన కార్యదర్శి డాక్టర్ వి.నరసింహా చార్యులు మంగళవారం నోటీసులు పంపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అసెంబ్లీ కార్యదర్శి ఈ నోటీసులు ఇచ్చారు. అయితే వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు కోరారు. 2024 మేలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం. సంజయ్ కుమార్, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. అయితే స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆయనకు తగిన ఆదేశాలివ్వాలని కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవలే బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు.. తగిన సమయం అంటే ఎంత అంటూ ప్రశ్నించింది. నిర్దిష్ట సమయం చెప్పాలంటూ శాసనసభ కార్యదర్శిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రెటరీ నరసింహా చార్యులు నోటీసులు ఇచ్చారు.అయితే బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారిన ఏడుగురు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీచేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం సంజయ్‌కుమార్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. అనంతరం ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపింది.ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలని గతంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను, తాజాగా కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కలిపి విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ >>2



ప్రయాగ్‌రాజ్ కుంభ్‌మేళాలోని త్రివేణి సంగమం వద్ద మంగళవారం పుణ్యస్నానాలు చేసిన భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# త్రివేణి సంగమంలో భూటాన్‌రాజు పుణ్యస్నానం

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 4:** మహాకుంభ్‌మేళాలో భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్ పవిత్రస్నానం ఆచరించారు. మంగళవారం ఉదయం ఆయన యుపి ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌తో కలిసి ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమంలో పవిత్రస్నానంచేసారు. ఆ తర్వాత గంగా హారతిలోపాల్గొన్నారు. కుంభ్‌మేళాలోపాల్గొనేందుకు ముందురోజే వాంగ్‌చుక్ లక్నోకు చేరుకున్నారు. ఆయనకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సాదర స్వాగతం పలికారు. ఇండియాభూటాన్‌మధ్య ఆధ్యాత్మిక సాంస్కృతిక సంబందాలను బలోపేతంచేస్తూ భూటాన్‌రాజు మహాకుంభ్‌కు హాజరుకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇరుదేశాలకు చెందిన పలువురు ప్రముఖులు భక్తులు గంగా హారతి, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారత్‌కు వచ్చేసిన భూటాన్‌రాజుకు చౌదరి చరణ్‌సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సీఎఉం యోగి ఆదిత్యనాథ్‌స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భారతీయ సాంస్కృతిక ప్రదర్శనలతో కళాకారులు వాంగ్‌చుక్‌కు స్వాగతంపలికారు.

# కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఓకే

## సిఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ భేటీ

## స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల పెంపుపై సుదీర్ఘ చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ నివేదిక కు రేవంత్ రెడ్డి కేబినేట్ ఆమోద ముద్ర వేసింది. మంగళవార ఉదయం 11 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్ సమావేశంలో ఈ రెండింటిపైనా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులంతా హాజరయ్యారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేబినెట్‌లో మొదట చర్చకు వచ్చింది. 2023 అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ.. తాము అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల్లో 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చింది. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో స్థానిక సంస్థల్లో బీసీ డిక్లరేషన్ పెంచేందుకు సమగ్రంగా కులగణన చేయాలని ప్రభుత్వం నిర్ణయంచి.. ఆ మేరకు 50 రోజుల పాటు ఈ సర్వేను నిర్వహించింది. సమగ్ర కులగణనలో బీసీ జనాభాను 46శాతంగా చేర్చింది. ముస్లింలలో ఉన్న బీసీలతో కలిపితే 56 శాతంగా తేల్చారు. సమగ్ర కులగణనపై సబ్‌కమిటీ నివేదిక కేబినెట్‌కు చేరగా.. దీనిపై చర్చించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ నివేదిక, సమగ్ర కులగణనకు సంబంధించిన సర్వే నివేదికను కేబినెట్ ఆమోదించింది. దీన్ని అమలు చేయాలంటే కేంద్రం చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి.. ఈ నివేదికను ఆమోదించి అసెంబ్లీలో చర్చించిన తర్వాత కేంద్రానికి పంపాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. దాంతో పాటు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి అంశంపై రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలో ఏ, బీ, సీ మూడు వర్గాలుగా విభజించి.. ఏ గ్రూప్‌కు ఒక శాతం సంచార జాతులను చేర్చగా, బీ గ్రూప్‌లో మాదిగ, మాదిగ ఉపకులాలు-9%, సీగ్రూప్‌లో మాలమాల ఉపకులాలకు 5% రిజర్వేషన్ ఇవ్వాలని ప్రతిపాదించినట్లుగా తెలుస్తోంది. ఈ నివేదికపై సమగ్రంగా చర్చించి కేబినెట్‌లో ఓ నిర్ణయం తీసుకుని ఆమోద ముద్ర వేశారు. మంగళవారం శాసనసభలో ఈ రెండు నివేదికలపై సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కౌన్సిల్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ రెండు నివేదికలపై ప్రకటన చేశారు.

# రాహుల్ స్ఫూర్తితోనే సామాజిక సర్వే

>> సామాజిక ఆర్థిక,విద్య,ఉద్యోగ,రాజకీయ,కులగణ నసర్వే ఎందుకు నిర్వహించలేదో అన్నది ఇక్కడి బిజెపి నాయకులు రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.మూడు కోట్ల 70లక్షలున్న రాష్ట్ర జనాభాలో.సామాజిక ఆర్థిక,విద్య,ఉద్యోగ,రాజకీయ, కులగణన. సర్వే బృందం 3.54 లక్షల మందిని వ్యక్తిగతంగా కలిసి వివరాలు సేకరించినట్లు ఆయన వివరించారు.150 ఇండ్లకు యూనిట్ చొప్పున మార్కింగ్ చేసి ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి. సామాజిక ఆర్థిక,విద్య,ఉద్యోగ,రాజకీయ,కులగణ నసర్వే నిర్వహించినట్లు ఆయన వెల్లడించారుప్రతి మందికి ఒక సూపర్ వైజర్‌ను నియమించి ఈ ప్రక్రియ పూర్తి చేశామన్నారు.మొత్తం ఈ సర్వేలో లక్షా మూడు వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారన్నారు.అంతే గాకుండా 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు రాత్రి పగుళ్లు శ్రమించి సృష్టించిన చారిత్రాత్మక ఘట్టం ఇది అన్నారు.4 ఫిబ్రవరి 2024 న మొదలు పెట్టిన ఈ ప్రక్రియ సరిగ్గా సంవత్సరం తిరిగేసరికి అంటే 4 ఫిబ్రవరి 2025 నాటికి 160 కోట్ల ఖర్చు చేసి పూర్తి చేసిన ఘనత ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానీకె దక్కుతుందన్నారు. బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనారిటీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.అటువంటి మా చిత్తశుద్ధిని శంకించవద్దన్నారు.సామాజిక ఆర్థిక,విద్య,ఉద్యోగ,రాజకీయ,కులగణ నసర్వే భారతదేశ చరిత్రలోనే సరికొత్త అధ్యాయంగా ఆయన అభివర్ణించారు.

# అసెంబ్లీ ఏకగ్రీవం

>> దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్నారని,సుప్రీం కోర్టు తీర్పు మేరకు వర్గీకరణకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. దళితులకు అన్ని రంగాల్లో అపార అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. తాను 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా..నా రాజకీయ జీవితంలో నాకు ఆత్మ సంతృప్తిని కలిగించిన ఫిబ్రవరి 4,2025, తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా జరుపుకుందామని,ఈ రోజు నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తిండిపోతుందన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. ఎస్సీ వర్గీకరణ ప్రవేశపెట్టేఇలాంటి అవకాశం నాకు రావడం సంతోషం అని చెప్పారు. చరిత్ర పుటల్లో ఇది శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. వర్గీకరణకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని స్పంకల్పించామని తెలిపారు.82 రోజుల్లో, అతి తక్కువ సమయంలో సంక్లిష్టమైన సమస్యకు పరిష్కారం చూపడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆనాడు ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై సభలో చర్చకు తాను అడ్జర్న్ మోషన్ అందిస్తే నన్ను సభ నుంచి బయటకు పంపించారని గుర్తు చేశారు. కానీ ఈనాడు సభా నాయకుడిగా వర్గీకరణ అమలుకుకు సభలో నిర్ణయం తీసుకుంటున్నామని చెప్పారు.ఇది బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందన్నారు.రంగుల గోడలు.. అద్దాల మేడలు కాదు.. చివరి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలన్న అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా మా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఇందుకు సభ్యులందరి సహకారం ఉండాలని కోరుతున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపైన ప్రభుత్వం చేసిన ప్రకటనకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం చేసిన ప్రకటనను పూర్తిగా మద్దతు ఇస్తున్నామని, ప్రభుత్వం వర్గీరణ కోసం చేసే ప్రతి ప్రయత్నానికి అండగా ఉంటామని తెలిపారు,కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ కోసం పోరాడితే.. మా ప్రభుత్వం ఏదో అడ్డుకున్నట్లు చిత్రీకరించే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేయడం సరికాదన్నారు.వర్గీకరణ కోసం గాంధీభవన్ వద్ద అమరులైన ఉద్యమకారులకు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుంటే తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ గుర్తించి ఆర్థిక సహాయం అందించారని చెప్పారు. 2014, 29 నవంబర్లో దీక్ష దివాస్ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్మానంని వర్గీకరణ కోసం అసెంబ్లీలో ప్రవేశపెట్టామని, రాజ్యాంగ సవరణ చేసి వర్గీకరణ కోసం చట్టం చేయాలని ఆనాడు ఇదే శాసనసభలో తీర్మానం చేశామన్నారు.కేవలం తీర్మానం చేసి చేతులు దులుపుపోకుండా తీర్మాన కాపీని నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్వయంగా వెళ్లి అందించామన్నారు. సామాజిక స్వేచ్ఛ లభించకుండా.. చట్టం ద్వారా లభించే ఏ హక్కు అయినా నిరర్థకమన్న అంబేద్కర్ స్ఫూర్తితో బోధించు సమీకరించి పోరాడు అన్న ఆయన నినాదంతో మా పార్టీ ముందుకు పోయిందన్నారు. వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో దేశంలోని ప్రముఖ న్యాయనిపుణులను పెట్టి కేసు వాదించడం జరిగిందన్నారు.జస్టిస్ షమీం అక్తర్ నివేదికలో రెండు ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి.. సామాజికంగా ఆర్థికంగా, విద్యాపరంగా అవకాశాలు ఉండాలని చెప్పింది మా ప్రభుత్వమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో దళిత పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు మా ప్రభుత్వం ప్రయత్నం చేసిందన్నారు. అనాడు దళిత పారిశ్రామికవేత్త అయిన వినోద్ కామ్లి చెప్పిన ఫైట్ ద కాస్ట్ విత్ కాపిటల్ అన్న స్ఫూర్తితో ఆర్థికంగా దళిత పరిశ్రామిక వేత్తలను తయారు చేసేందుకు ప్రయత్నం చేశామన్నారు.అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లడుతూ ఎస్సీ వర్గీకరణకు బిజెపి పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని మోడీ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు అన్ని కోణాల్లో ఆలోచించి... ఎస్సీలకు ప్రభుత్వ ఫలాలు అందాలని నిర్ణయించి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వంపై ఈ విషయంలో పెద్ద బాధ్యత ఉందని,ఎస్సీ వర్గీకరణలో ఎవరికి ఎటువంటి అపోహలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ పడుతున్న శ్రమను బిజెపి,ప్రధాని మోడీ గుర్తించి ఆయనను చేరదీశారని, ఎస్సీ వర్గీకరణ పోరటానికి బిజెపి ఎంతో కృషి చేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై బిజెపి చేసిన కృషిని సిఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించాల్సిన అవసరం ఉందని పాయల్ శంకర్ అన్నారు. కాగా,ఎస్సీలను 3 గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీలలో మొత్తం 59 ఉప కులాలను కమిషన్ గుర్తించింది. దాని ప్రకారం 3 గ్రూపులుగా వర్గీకరణ చేయాలని సూచించింది. గ్రూప్1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ సిఫారసు చేయగా ఆ ఉపకులాల జనాభా శాతం 3.288. గ్రూప్2 లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9 శాతం రిజర్వేషన్ సిఫారసు చేయగా జనాభా శాతం 62.748. గ్రూప్3 లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్ సిఫారసు చేయగా, ఆ ఉపకులాల జనాభా 33.963 శాతం. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. అయితే సిఎం రేవంత్ సభలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు.

**3 గ్రూపులుగా వర్గీకరించిన వివరాలు**

| గ్రూప్ | ఉపకులాలు | రిజర్వేషన్ % | జనాభా % |
|---|---|---|---|
| గ్రూప్1 | 15 | 1 | 3.288 |
| గ్రూప్2 | 18 | 9 | 62.748 |
| గ్రూప్3 | 26 | 5 | 33.963 |
| మొత్తం | 59 | 15 | 100% |

# 30 జిల్లా కోర్టులకు జడ్జీల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి4:** తెలంగాణలో జిల్లా కోర్టులకు జడ్జిలను హైకోర్టు నియమించింది.ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 30జిల్లాలకు జిల్లా జడ్జీలను నియమిస్తూ హైకోర్టు నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేలా పలు జిల్లాలకు జడ్జిలను హైకోర్టు నియమించింది. ఈ మేరకు వారికి కీలక ఆదేశాలు జారీ చేసింది.

**న్యాయమూర్తుల వివరాలు..**

- ఎల్ జస్టిస్ సుజోయ్ పాల్-హైదరాబాద్
- జస్టిస్ పి. సామ్ కోశీ -రంగారెడ్డి
- జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి-మేడ్చల్‌మల్కాజిగిరి
- జస్టిస్ మోషుమి భట్టాచార్య-హనుమకొండ, వరంగల్
- జస్టిస్ టి.వినోద్ కుమార్- నల్గొండ
- జస్టిస్ కె. లక్ష్మణ్ -కరీంనగర్
- జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి-ఖమ్మం
- జస్టిస్ పి. సుధ 'సంగారెడ్డి
- జస్టిస్ జి. రాధారాణి -సూర్యాపేట
- జస్టిస్ ఎన్. తుకారాంజీ- నిజామాబాద్
- జస్టిస్ టి.మాధవి దేవి- సిద్దిపేట
- జస్టిస్ కె. సురేందర్ -భువనగిరి
- జస్టిస్ సూరేపల్లి నంద- కొత్తగూడెం
- జస్టిస్ జువ్వాడి శ్రీదేవి -మహబూబ్‌నగర్
- జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ -మంచిర్యాల
- జస్టిస్ ఎం.జి. ప్రియదర్శిని- పెద్దపల్లి
- జస్టిస్ సి.వి. భాస్కర్ రెడ్డి -వికారాబాద్
- జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్ -జగిత్యాల
- జస్టిస్ నగేష్ భీమపాక -మహబూబాబాద్, ములుగు
- జస్టిస్ పుల్లా కార్తీక్-కామారెడ్డి
- జస్టిస్ కె. శరత్-నాగర్ కర్నూల్
- జస్టిస్ జె. శ్రీనివాసరావు -మెదక్
- జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు -సిరిసిల్ల
- జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి -నిర్మల్, ఆసిఫాబాద్,
- జస్టిస్ జె. అనిల్ కుమార్- జనగాం
- జస్టిస్ కె. సుజనా -వనపర్తి
- జస్టిస్ వై. రేణుక -ఆదిలాబాద్
- జస్టిస్ ఎన్. నర్సింగ్‌రావు -గద్వాల్
- జస్టిస్ ఇ. తిరుమల దేవి -భూపాలపల్లి
- జస్టిస్ బి.ఆర్. మధుసూధన్ రావు-నారాయణపేట.

# 24 నుంచి ఎపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు!

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే అవకాశముంది. ఈ సమావేశాలు మూడు వారాలకు పైగా నిర్వహించవ్చని ప్రాథమిక సమాచారం మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది.

ఏ రోజున బడ్జెట్ పెట్టాలనేది ఇంకా ఖరారు కావాల్సి ఉంది. సమావేశాలు ఎన్ని పని దినాలు ఉండాలి? ఏయే బిల్లులను ఈసారి సభ ముందుకు తేవాలి? తదితరాలపై ప్రభుత్వం ఈ వారంలో ప్రాథమిక నిర్ణయం తీసుకోనుంది. తర్వాత శాసనసభ వ్యవహారాల సలహా మండలిలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై దుర్మరణం


>> జిల్లా క్రైమ్ బ్యూరోలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తుంది. కరీంనగర్ దగ్గర స్వగ్రామం నుండి కారులో విధులకు బయలుదేరింది, ధర్మారం మీదుగా రాజారాం పల్లె మీదుగా చిల్వకోడూర్ గ్రామ శివారు లోకి రాగానే బైక్ ను తప్పించబోయి ఎస్సై శ్వేత కారు చెట్టును ఢీ కొట్టింది స్పాట్స్ లోనే ఎస్సై శ్వేత మృతి చెందగా, ఆమె మృతదేహాన్ని. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. కారు అతి వేగంగా ఉండటంతో ప్రమాదం తర్వాత కారు రోడ్డుకు కిందికి దూసుకెళ్లింది.. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. మృత దేహాలను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.., డీసీఆర్‌బీ జగిత్యాలలో జిల్లాలో పని చేస్తున్న ఎస్ఐ శ్వేత.. గతంలో కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లి ఎస్ఐగా పని చేశారు... రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఎస్ఐ శ్వేత కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ప్రధానాస్పత్రికి చేరుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వారిని పరామర్శించారు. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న బ్యాంకు ఉద్యోగి నరేష్ (28) కూడా మృతి చెందాడు.మృతుడు జగిత్యాల జిల్లా మల్యాల నరేష్ మల్యాల మం. కొండగట్టు కు చెందినవాడుగా గుర్తించారు. ఇతను మంచిర్యాల జిల్లా లక్షెట్టి పేట పట్టణంలోని డి బి ఎస్ బ్యాంక్ లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. సంఘటన స్థలాన్ని ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పి రఘు చందర్ సందర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# వర్గీకరణపై భయపడొద్దు..

>> వర్గీకరణకు కట్టుబడిఉన్నామని ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే గారు స్వయంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక కూడా అదే స్టాండ్ మీద ఉన్నామని,వర్గీకరణకు అనుకూలంగా వాదించడానికి, సీనియర్ అడ్వకేట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి నియమించారని,విచారణ తీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాన్ని సీఎం ఢిల్లీకి పంపించారని గుర్తు చేశారు. గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీన ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని ఏడుగురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పిందని,వర్గీకరణ అంశంలో ఆర్టికల్ 341 వర్తించదు అని స్పష్టం చేసిందన్నారు.సుప్రీం తీర్పు వచ్చిన గంటలోపే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేస్తూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును పరిశీలించి, వర్గీకరణను అమలు చేయడానికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చైర్మన్‌గా, గతేడాది సెప్టెంబర్‌లో కేబినెట్ సబ్ కమిటీని నియమించుకున్నామని,సబ్ కమిటీ పలుమార్లు సమావేశమై వర్గీకరణపై చర్చించడంతో పాటు, హైకోర్టు రిటైర్డ్ జడ్జితో వన్‌మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసి,సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యారంగాల్లో వెనుకబాటు తనాన్ని గుర్తించి, సమర్థవంతంగా వర్గీకరణ అమలు చేయడంపై అధ్యయనం చేయాలని సూచించింది. రిటైర్డ్ జడ్జి, జస్టీస్ షమీమ్ అక్తర్ చైర్మన్‌గా జ్యుడీషియల్ కమిషన్ నియమించినం.అన్ని వర్గాల నుంచి అప్పీల్స్, దరఖాస్తులను కమిషన్ తీసుకున్నది. ఉమ్మడి 10 జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో దళిత వర్గాల సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ స్థితిగతులను అధ్యయనం చేసిందన్నారు.ఏ కులానికీ,ఏ వర్గానికీ అన్యాయం జరగకుండా 3 గ్రూపులుగా దళిత కులాలను విభజించాలని కమిషన్ సూచించిందన్నారు.గ్రూప్ వన్‌లో అత్యంత వెనుకబడిన 15 కులాలను చేర్చి, వారి జనాభా, విద్య,ఉద్యోగం, సామాజిక, ఆర్థిక స్థితిగతుల ప్రకారం వారికి ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించాలని సూచించింది.రిజర్వేషన్ ఫలాలను కొంత వరకు పొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చి, ఆ కులాలకు 9 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని సూచించింది.రిజర్వేషన్ ఫలాలను మెరుగ్గా పొందిన 26 కులాలను గ్రూప్ 3లో చేర్చి వారికి 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని సూచించారు.

# జిఎస్టీ శ్లాబ్‌ల కుదింపు త్వరలో..

>> ఎలాంటి మందగమనం ఉండదని ఆమె భరోసా ఇచ్చారు. బడ్జెట్‌లోపన్ను ఉపశమనం కల్పించాలన్నది మోడీ సిద్ధాంతమని సక్రమంగా పన్నులు చెల్లించే వారి శ్రేయస్సును కూడా పటిఓటం చుకోవాల్సిన అవసరంఉందన్నారు. అలాగేపాతపన్ను వ్యవస్థకూడా అమలులోనే ఉంటుందన్నారు. ఇక మౌలికవనరుల రంగానికి మూలధన వ్యయం తగ్గించామనడం వాస్తవం కాదని ఈ ఏడాది బడ్జెట్‌లోరూ.11.21 లక్షలకోట్లు కేటాయించామని, అంటే జిడిపిలో 4.3శాతంగా ఉందన్నారు. 2025-26 సంవత్సరానికి బడ్జెట్‌లో 11.21 లక్షలకోట్లు కేటాయిస్తే అంతకుముందు ఏడాది 10.18 లక్షలకోట్లు, 2024లో 10లక్షలు, 2023లో7.5 లక్షల,2022లో 5.54 లక్షలకోట్లు, 2021లో 4.39 లక్షలకోట్లు మాత్రమే కేటాయించిన అంశాన్ని గుర్తుచేసారు. ఈసారి బడ్జెట్‌లో 4.4శాతం లోటు కనిపిస్తోందని జిడిపిలో 4.8శాతం నుంచి 4.4శాతానికి తగ్గుతుందన్న ధీమా ఆర్థికమంత్రి వ్యక్తంచేసారు.




టాటా స్టీల్ చెస్ మాస్టర్స్ 2025లో విజేతగా నిలిచిన గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద తన తల్లి నాగలక్ష్మి మ్తో కలిసి మంగళవారం చెన్నై విమానాశ్రయం చేరుకున్న దృశ్యం

# కులగణన దేశానికే దిక్సూచి

>> శాతంగా) ఉన్నారని చెప్పారు. ముస్లిం మైనారిటీల్లో బీసీలు 35,76,588 (10శాతం) మంది ఉన్నట్లు వివరించారు. అలాగే ముస్లిం మైనారిటీల్లో ఓసీలు 8,80,424 మంది (2.48 శాతంగా) ఉన్నారని చెప్పారు. కాగా రాష్ట్రంలో ఓసీలు 56,01,539 (15.79 శాతం) మంది ఉన్నట్లుగా పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీలు మినహా ఓసీలు 47,21,115 మంది (13.31 శాతం) అని తెలియచేశారు. కుల సర్వే డేటాను సంక్షేమ విధానాల తయారీకి వాడుతామని స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కుల సర్వే నివేదికను సభలో ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుల సర్వే నిర్వహించాలని 2024 ఫిబ్రవరిలో నిర్ణయించామని, ఇందుకు కర్ణాటక, బిహార్ సహ వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామన్నారు. సర్వేల తయారీలో వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నా మని వెల్లడించారు. దాదాపు 50 రోజులపాటు సర్వే జరిగిందన్నారు. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాల్లో, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాలో సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 1.12 కోట్ల కుటుంబాల సర్వే జరిగిందన్నారు. జనగణన కంటే పకడ్బందీగా కులగణన సర్వే చేసినట్లు చెప్పా రు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించారన్నారు. ఒక ఎన్యుమరేటర్ రోజుకు పది ఇండ్ల కంటే ఎక్కువ సర్వే చేయలేదని తెలియచేశారు. ఎనిమిది పేజీలతో ఉన్న ప్రశ్న పత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేసినట్లు చెప్పారు. 76వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు డేటా క్రోడీకరించగా, ఈ సర్వేకు రూ.125 కోట్లు ఖర్చు చేసి సమగ్ర వివరాలు సేకరించినట్లు వివరిం చారు. కుల సర్వేలో మొత్తం నాలుగు భాగాలు ఉందని, మొదటి మూడు భాగాలు సభలో ప్రవేశపెడుతున్నామని తెలిపారు. నాలుగో విభాగం పౌరుల వ్యక్తిగత సమాచారం ఉందని, వ్యక్తిగత గోప్యత చట్టం కారణంగా నాలుగో భాగం ప్రవేశపెట్టలేమని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ఏడాది లోపే సర్వే చేసినట్లు స్పష్టం చేశారు. కాగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ విధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి బీఆర్ఎస్, బీజేపీ కూడా సిద్ధమా? అని సవాల్ విసిరారు. 2011 నుంచి తెలంగాణలో అధికారిక జనాభా లెక్కలు లేవన్నారు. బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ అపోహాల సంఘం అధ్యక్షుల లెక్కలు చెబుతున్నారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హారీశ్‌రావు, పద్మారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డీకే అరుణ లాంటి వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. భూమి వివరాల కాలం ఉంది కాబట్టే సర్వేలో పాల్గొనలేదన్నారు. భూముల వివరాలు అడిగితే బీఆర్ఎస్ నేతలు ఎందుకు భయపడ్డారని నిలదీశారు. ఇల్లిల్లు తిరిగి సేకరించిన డేటాను తప్పు అంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఓ డాక్యుమెంట్‌ను సర్క్యులేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. సర్క్యులేట్ అవుతున్న డాక్యుమెంట్ లోనూ తప్పుడు లెక్కలే ఉన్నాయన్నారు. వాస్తవాలను సభ ముందు ఉంచితే విమర్శిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు చూపిస్తున్న డాక్యుమెంట్ అఫిషియలా కాదా అనేది ఆనాటి మంత్రులు చెప్పాలని నిలదీశారు. గత రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే చేయించి ఆ నివేదికను ఎందుకు బయటపెట్టలేని ప్రశ్నించారు. ఆ సర్వే నివేదికను ఒక కుటుంబం ఎందుకు దాచిపెట్టుకుందన్నారు. అంతేకాకుండా సమగ్ర సర్వే నివేదికను గత ప్రభుత్వ మంత్రివర్గంలో, అసెంబ్లీలో ఎందుకు ఆమోదించలేదని తప్పుపట్టారు. కులగణన ప్రకారం తెలంగాణ జనాభా మూడు కోట్ల 70 లక్షలకు పైగా ఉందన్నారు. మా కులగణన నివేదిక వందకు వంద శాతం పారదర్శకమని తేల్చి చెప్పారు. మోదీ ప్రధాని అయిన తర్వాత జనగణన చేయలేదన్నారు. జనాభా లెక్కలు చేయడం మోదీకి ఇష్టం లేదన్నారు. దేశంలో 1871 నుండి క్రమం తప్పకుండా జనాభా లెక్కలు జరుగుతున్నాయని, అయితే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంత వరకూ మళ్లీ జరప లేదని ఆరోపించారు. 2021లో చేయాల్సిన జనాభా లెక్కలు 2025 వచ్చినా మొదలు పెట్టలేదన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 50 లక్షలుగా ఉంటే, కులగణన లెక్కల ప్రకారం 3 కోట్ల 76 లక్షలకు పైగా ఉందని వివరించారు. ఈ సర్వేలో భవిష్యత్‌లో ఒక మైలు రాయిగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి, ఉపాధి పథకాలకు ఇది దిక్సూచిగా నిలుస్తుందని వెల్లడించారు. 56 శాతం పైగా ఉన్న బిసిలకు సముచిత గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
అష్టమి రా.12.36
భరణి రా.8.32
వర్జ్యం : ఉ.6.39-8.32
దు.ము.12.07-12.53
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆధ్యాత్మిక చింతన. ప్రముఖుల నుండి శుభవార్తలు వింటారు. వస్తులాభం. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం :** బంధువుల నుండి ధనలాభం పొందుతారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మిథునం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. వస్తు కొనుగోలు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కర్కాటకం:** దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటర్వ్యూలు అందుతాయి. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు.

**సింహం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వస్త్ర కొనుగోలు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు.

**కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కలవరపాటు కలిగిస్తుంది. సోదరుల కలయిక.

**తుల :** కోర్టుకేసు. కుటుంబసభ్యులు ఎదురై చికాకులు పెడతాయి. వాహనసౌఖ్యం. జీవిత భాగస్వామి నుండి సాయం అందుతుంది.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. ధనవ్యయం. ఆరోగ్యసమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. వస్తుసేకరణ.

**మకరం:** కొత్త పథకాలకు రూపకల్పన చేస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు పెడుతాయి. ఖర్చులు పెరుగుతాయి. బంధువుల కలయిక.

**మీనం :** ఉద్యోగ బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పేదరికం నుంచి విముక్తి

>> డిమాండ్‌చేస్తున్నారని గుర్తుచేసారు. కులాన్ని సొంత ప్రయోజనాలకు వాడుకోవాలనిచూసేవారు ఆ డిమాండ్ ఎందుకు పట్టించుకోలేదని విపక్షాల మాటలకు చేతలకు పొంతనే ఉండదన్నారు. అధికారం సేవచేసేందుకే అయితే జాతినిర్మాణం జరుగుతుందని, అధికారం వారసత్వంగా మారితే ప్రజాస్వామ్యం అవుతుందని మేం రాజ్యాంగ స్ఫూర్తితోముందుకువెళ్తామేని విపరాజకీయాలకు తావీయబోమని మోదీ స్పష్టంచేసారు.

# ఢిల్లీ పోలింగ్

>> పోలింగ్‌కోసం విస్తృత ఏర్పాట్లు చేసారు. మొత్తం ఒక కోటి 56 లక్షలమంది ఓటర్లకోసం 13,766 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటుచేసారు. తొలిసారిగా క్యూమేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను భారత్‌లో ఎన్నికల సంఘం ప్రవేశపెడుతోంది. పోలింగ్‌కేంద్రాలవద్ద తొలిసారి క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ క్యూ ఎంఎస్ యాప్‌ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఇప్పటికే సుమారు ఏడువేల మంది సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు ఇంటివద్ద ఓటుహక్కు వినియోగించుకున్నారు. 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీకి 70స్థానాల్లో 67 చోట్ల గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తే బిజెపి మూడు చోట్లమాత్రమే గెలిచింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 62 చోట్ల ఆప్ గెలిస్తే బిజెపికి ఎనిమిది సీట్లు వచ్చాయి. ఈరెండుసార్లూ కూడా కాంగ్రెస్ ఒక్కసీటుకూడా గెలవలేకపోయింది. ఈసారి ఢిల్లీపీఠం ఎవరిపరం అవుతుందన్నది ఈనెల 8వ తేదీ తేలిపోనున్నది. ఎన్నికలప్రచారంలో మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ప్రధానిమోదీలు ఇద్దరూ పోటాపోటీ ప్రచారంచేసారు. కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్రల్లో ఉచితాలకు ఓట్లు భారీగా రావడంతో ఢిల్లీలోకూడా పోటాపోటీగా ఈ పార్టీలు ఉచితాలనుప్రకటించాయి. కాంగ్రెస్‌కూడా తక్కువేమీ కాదన్నట్లు ఉచిత హామీలు ఇచ్చింది. కులగణన చేపడతామని ప్రకటించింది.

# అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు

>> పిటిషన్లను తెలంగాణ స్పీకర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీకి అందజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇవ్వడంపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఇదంతా ప్రొసీజర్‌లో భాగమేనని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ మార్క్ విజయం కులగణన, ఎస్సీ వర్గీకరణ

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ మార్క్ విజయం కులగణన, ఎస్సీ వర్గీకరణ అని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. సిఎం రేవంత్, మంత్రుల బృందానికి టిపిసిసి తరఫున శుభాకాంక్షలు అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పొందుపరిచిన విధంగా కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసామన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలు కులగణన, ఎస్సీ వర్గీకరణ అన్నారు. తెలంగాణ చరిత్రలో గొప్ప అధ్యాయాలు కులగణన, ఎస్సీ వర్గీకరణ అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కులగణన సర్వే చేపట్టి పూర్తి చేశామన్నారు. మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అనడానికి నిదర్శనం కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలంటూ హితవు పలికారు. బిసి, ఎస్సీల కోసం పదేళ్లలో బిఆర్ఎస్ ఏం చేసిందో కవిత, కెటిఆర్, హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే బీదల పార్టీ అని మరోసారి నిరూపితమైందన్నారు.

# జీవితాంతం ఎస్సీలు కాంగ్రెస్‌ను, రేవంత్‌రెడ్డిని గుర్తుపెట్టుకుంటారు

### ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జీవితాంతం ఎస్సీలు కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని గుర్తుపెట్టుకుంటారని ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక అంశం అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి కి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ అన్నారు. కాంగ్రెస్ జెండా దళితులకు అండ అని, ఇది ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ రుజువు చేసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు అండగా ఉన్నారన్నారు. తాను 2014 లో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై పోరాటం చేస్తే అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నన్ను అసెంబ్లీ నుంచి గెంటేసిందన్నారు. అపుడు నాకు అండగా రేవంత్ రెడ్డి నిలబడ్డారు. మా ఇద్దరినప్పటి కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ నుంచి బయటకు పంపింది. ఇప్పుడు మా అదృష్టంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు, ఆయన చాలా చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ చేస్తున్నారన్నారు. ఎలాంటి న్యాయ, సాంకేతిక సమస్యలు రాకుండా ఆయన వర్గీకరణ కు చేపట్టారు. ఇది మా కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అని, జీవితాంతం ఎస్సీలు కాంగ్రెస్ పార్టీని, రేవంత్‌రెడ్డిని గుర్తుపెట్టుకుంటారు అన్నారు.



# మినిస్టర్స్ క్వార్టర్స్‌ను ముట్టడించిన వీఆర్‌ఎలు

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** తమ సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం వీఆర్ఏలు మినిస్టర్స్ క్వార్టర్స్‌ను ముట్టడించారు. 3797 మంది వీఆర్ఏలను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.15 నెలలుగా ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కనీసం తమ గోడు వినడానికి మంత్రిని కలుస్తామని వారు పట్టుబట్టారు. పోలీసులు ఎంతసేపటికీ వారిని అక్కడ నుండి పంపేయడానికి ప్రయత్నించారే తప్ప లోపలికి అనుమతి ఇవ్వలేదు.దీంతో తాము మంత్రిని కలిసిన తర్వాతే ఇక్కడ నుండి కదులుతామని రోడ్డుపై బైఠాయించారు. మినిస్టర్స్ క్వార్టర్స్ దగ్గర పరిస్థితి ఉద్రిక్తత నెలకొనడంతో అక్కడకు పోలీసులు భారీ ఎత్తున చేరుకున్నారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వందలాది మంది అక్కడకు చేరుకోవడంతో వారిని అదుపు చేయడానికి పోలీసులు చాలా కష్టపడ్డారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

# ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ గంగులూరు ఎన్‌కౌంటర్ బూటకమని, దీనిపై వెంటనే నిజనిర్ధారణ జరిపి ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యానేరం కేసు నమోదు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి కన్వీనర్లు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, కో-కన్వీనర్లు ఎన్.నారాయణరావు, షేక్ షావలి, జ్యోతి, సురేష్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో 600 క్యాంపులు, 7 లక్షల బలగాలను వెంటనే తొలగించాలని, ఆదివాసీ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఆదివాసీల నరసంహారాన్ని వెంటనే ఆపాలని కోరారు. 1996 పేసా చట్టం గ్రామ సభ తీర్మానాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఆదివాసీ హత్యలపై సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, రాజ్యాంగ బద్ధంగా పాలన కొనసాగించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత జనవరి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు 350లకు పైగా బూటకపు ఎన్‌కౌంటర్లు జరిగాయని, ఆదివాసీలను జీవించే హక్కును లేకుండా ప్రభుత్వం చేస్తున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు పద్మకుమారి, చంద్రమౌళి, రాజు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలపై కుట్ర జరుగుతోంది.. కులగణన తప్పుల తడక

### సర్వేలో 98 లక్షల జనాభా తగ్గించారు

### అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో బీసీలపై కుట్ర జరుగుతోందని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం హడావిడీగా నిర్వహించిన కుల గణన సర్వేలో 98 లక్షల జనాభాను తగ్గించారని తప్పుపట్టారు. శాసనసభలో మంగళవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల గణన సర్వే నివేదికపై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు పొందేందుకు మాత్రమే బీసీల నినాదం ఎత్తుకుంటున్నారని విమర్శించారు. ఎన్ని కలప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు బీసీలు గుర్తుకు వస్తున్నారన్నారు. టికెట్ల కేటాయింపు దగ్గర నుంచే బీసీలకు అన్యాయం జరుగుతోందని చెప్పారు. జనాభా ప్రకారం బీసీలకు సగం సీట్లు ఇస్తామని రాజకీయ పార్టీలు చెబుతున్నా, అరకొరకగా టికెట్లు ఇస్తూ అది కూడా గెలుపు అవకాశాలు లేని స్థానాలను కేటాయిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంబీసీలకు రూ.3వేల కోట్లు కేటాయించినా, రూ.20 కోట్లు కూడా ఖర్చు చేయలేని మండిపడ్డారు. కుల సంఘాల భవనాలకు స్థలం కేటాయిం పులోనూ బీసీలకు అన్యాయం జరిగిందని చెప్పారు. బీసీ భవనాలకు స్థలాలను హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో కేటాయించారని, అగ్రవర్ణాల వారి కుల భవనాలకు మాత్రం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో కేటాయించి వివక్ష చూపారని పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కలకు, రాష్ట్రంలోని జనాభా సంఖ్యకు ఎక్కడా పొంతన లేదన్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్ ప్రకారం రాష్ట్ర జనాభా 4.33 కోట్లుగా చెబుతుండగా, కుల గణన సర్వే ప్రకారం మాత్రం రాష్ట్ర జనాభా 3.76 కోట్లు అని పేర్కొనడాన్ని తప్పుపట్టారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఈ సర్వేలో హిందూ, బీసీ, ముస్లిం బీసీలు అనే కొత్త పదాలను సృష్టించించడం సరికాదని అది న్యాయపరంగా నిలబడదని వెల్లడించారు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనే వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలు అంశం మా పరిధి కాదు, కేంద్రానిదని చెప్పి రాజకీయంగా తప్పించుకునే ప్రయత్నం చేయొద్దన్నారు. ఈ సర్వేను చట్టబద్ధత చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. స్థానిక సంస్థల గడువు ముగిసిందని, త్వరలో జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హడావుడి పడి తప్పుడు తడకలతో కూడిన కుల గణన సర్వే చేయడంతో దీన్ని కోర్టులు కొట్టివేస్తాయన్నారు. ప్రభుత్వం పెట్టిన ఈ నివేదిక చూస్తే బీసీల సంఖ్య తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అధ్యక్షుడిగా బండిని కాంగ్రెస్ తీసేయలేదు..**

**బండారు దత్తాత్రేయను బర్తరఫ్ చేసింది**

**మేం కాదు : మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బిసి బిడ్డ బండి సంజయ్‌ను తొలగించింది కాంగ్రెస్ పార్టీ కాదంటూ మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి వర్గం నుంచి బలహీన వర్గాలకు చెందిన బండారు దత్తాత్రేయను భర్తరఫ్ చేసింది కూడా మా పార్టీ కాదన్నారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనపై బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ చేసిన నిరాధార ఆరోపణలపై ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఒక్కసారి చరిత్ర తిరిగేయాలని, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ మార్గ నిర్దేశనంలో ఆయన ఆలోచనలకు అనుగుణంగా బిసిలకు మేలు చేయాలనే సంకల్పంతోనే ఈ సర్వేను నిర్వహించామన్నారు. ఒక బిసి బిడ్డగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని అభినందించించాల్సింది పోయి ప్రభుత్వాన్ని విమర్శించడం సరి కాదన్నారు. మీ పార్టీ నాయకుల మాదిరిగా బీసీ బిడ్డలు ఉన్నత స్థానంలో ఉంటే ఓర్వలేని తత్వం మాది కాదన్నారు. ఒక బిసి బిడ్డగా మీరు రాజకీయాల్లో ఉన్నత స్థానానికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వాస్తవా లను తెలుసుకోవాలని హితవు పలికారు.



# ఐటి కార్యాలయానికి వచ్చిన దిల్‌రాజు

**హైదరాబాద్, ఫిబ్రవరి, 4, ప్రభాతవార్త:** ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు మంగళవారం బషీర్‌బాగ్‌లోని ఐటి కార్యాలయానికి వచ్చారు. ఇటీవల ఆ యన ఇంటితో పాటు కార్యాలయం, సినీ కార్యాలయంలో ఐటి అధికారులు నాలుగు రోజుల పాటు సోదాలు నిర్వహించడం తెలిసిందే. దిల్‌రాజుతో పాటు పలువురు దర్శక నిర్మాతల ఇళ్లు, కార్యా లయాలపైనా దాడులు జరగడం విదితమే. ఐటి దాడుల అనంతరం వ్యాపారాలకు సం బంధించిన అన్ని పత్రాలతో కార్యాలయానికి రావా లని ఐటి అధికారులు దిల్ రాజుకు చెప్పడంతో ఆయన ఉదయం 11 గంటల సమయంలో ఐటి అధికారుల ఎదుట హాజరయ్యారు. గడచిన ఐదేళ్ల కాలంగా చెల్లించిన ఐ టి వివరాలతో పాటు పలు కీలక పత్రాలను ఈ సందర్భంగా దిల్ రాజు ఐటి అధికారులకు అందజేశారు. 2023 నుంచి 2025 మధ్యన



ఆయన నిర్మించిన భారీ సిని మాల పెట్టుబడి, రాబడికి సంబంధించిన లెక్కలు సవ్యంగా లేవని ఐటి అధికారులు తమ పరిశీలనలో తేల్చినట్లు వార్తలు రావడం తెలిసిందే. ఈ వార్తల నేపథ్యంలో దిల్ రాజు ఐటి కార్యాలయానికి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా దిల్ రాజును ఐటి అధికారులు రెండు గంటలకు పైగా విచారించారు. ఆయన సమర్పి ంచిన ఐటి పత్రాలను, డాక్యుమెంట్లను ఐటి అధికారులు పరిశీలించిన తరువాత రాజు వెనుదిరిగారు. ఇటీవల తన కార్యాలయంతో పాటు ఇంటిపై జరిగిన ఐటి దాడు లపై దిల్ రాజు స్పందించారు. 2008లో ఒకసారి ఆదాయపు పన్ను శాఖ దాడులు జరిగాయి. దాదాపు 16 ఏళ్ల తరువాత ఇప్పుడు మళ్లీ దాడులు జరిగాయి. మధ్య లో మూడుసార్లు సర్వేలు చేసి అకౌంట బుక్స్ చెక్ చేశారుజ వ్యాపార రంగంలో వున్న వారిపై ఇలాంటి దాడులు జరగడం సహజం. దాడుల్లో మా ఇంట్లో, కార్యాల యం లో భారీగా డబ్బులు పట్టుబడ్డాయి, ఏవేవో పత్రాలు లభించాయి అంటూ వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదు. మా దగ్గర అలాంటిది ఏమీ జరగలేదు. మావద్ద ఎలాంటి అనధికారిక డాక్యుమెంట్లు కానీ డబ్బులు కానీ ఐటి అధికారులు గుర్తించలేదని దిల్ రాజు స్పష్టం చేశారు.

# బంజారాహిల్స్‌లో ఒడిశా టూరిజం రోడ్‌షో

### పర్యాటక అభివృద్ధిలో ఒడిశా ముందంజ: ఉపముఖ్యమంత్రి ప్రవతి పరిడా

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** భారతదేశ పర్యాటక అభివృద్ధిలో ఒడిశా ముందంజలో ఉందని ఒడిశా ఉపముఖ్యమంత్రి, పర్యాటక, మహిళా, శిశుఅభివృద్ధి, మిషన్‌శక్తి శాఖల మంత్రి ప్రవతి పరిడా తెలిపారు. ఒడిశా ప్రభుత్వ పర్యాటక శాఖ, భారత వాణిజ్య, పరిశ్రమల మండలి (ఫిక్కీ) సంయుక్తంగా హైదరాబాద్ తాజ్‌కృష్ణలో ఒడిశా టూరిజం రోడ్‌షో నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒడిశాతో భాగస్వామ్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారతదేశం గురించి ఆలోచిస్తే, ఒడిశాను ఆలోచించాలని పేర్కొన్నారు. వ్యాపార అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించడం మా లక్ష్యమన్నారు. అపూర్వమైన పర్యాటక ప్రదేశాలు, ప్రశాంత మైన ప్రదేశాలు, విభిన్న పర్యాటక రంగాలలో అపారమైన అవకాశాలతో ఒడిశా పెట్టుబడి దారులకు అత్యుత్తమ అవకాశాలను అందిస్తుందని చెప్పారు. ఈ రోడ్‌షో ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల మధ్య పర్యాటక, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి, పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి, వ్యూహాత్మక భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడానికి దోహదం చేయనుందన్నారు. ఒడిశాలో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలు, రాష్ట్ర పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధిపై ఉన్న దృష్టి కోణం, పర్యాటక వృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాలు వివరించారు. ఒడిశాకు ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారడానికి అపారమైన సామర్థ్యం ఉందన్నారు. ఈ రోడ్‌షో ద్వారా మా విభిన్న ఆకర్షణలను ప్రదర్శించడమే కాకుండా పరిశ్రమల ప్రముఖులు, టూర్ ఆపరేటర్లు, పెట్టుబడిదారులతో కలిసి దీర్ఘకాలం పాటు భాగస్వామ్యాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. దీని ద్వారా ఒడిశా, తెలంగాణకు దీర్ఘకాల అభివృద్ధి అవకాశాలను అందించవచ్చన్నారు. తెలంగాణ ప్రాంతంలోని పర్యాటక నిపుణులు, పెట్టుబడిదారులకు ఈ రోడ్‌షో అద్భుతమైన అవకాశాలను అందిస్తుందన్నారు. హైదరాబాద్ ఒడిశాకు ప్రధాన మూలాధార మార్కెట్‌లలో ఒకటిగా ఉండటంతో, పరస్పర ప్రయోజనం, పర్యాటక వృద్ధిని నడిపించే భవిష్యత్ సహకారాలకు బలమైన పునాదిని సృష్టించేందుకు ఈ రోడ్‌షో ఒక అవకాశంగా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పర్యాటక కమిషనర్, కార్యదర్శి బల్వంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయానికి బాంబు బెదరింపులు.. ఆగంతకుడి అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి, 4, ప్రభాతవార్త:**తెలంగాణ సచివాలయానికి మూడు రోజులుగా బాంబు బెదరింపులు చేస్తున్న అగంతకుడిని ఎస్‌పిఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ బెదిరింపుల కాల్స్ సచివాలయ భద్రతా సిబ్బందిని కొన్ని గంటల పాటు ఉరుకులు పరుగులు పెట్టించాయి. వరుసగా మూడు రోజులుగా సచివాలయ ంలో బాంబు వుందని, పేల్చి వేస్తామని గుర్తు తెలియని వ్యక్తి సిఎం పిఆర్‌ఓకు ఫోన్ చేసి బెదిరించసాగాడు. దీనిపై ఆయన పోలీసులకు సమాచారం అందించారు. దీం తో వెంటనే రంగంలో దిగిన సచివాలయ భద్రత వ్యవహారాలు చూసే ఎస్‌పిఎఫ్ అధికారులు బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి కోసం ఆరా తీయగా అతను లంగర్‌హౌజ్‌కు చెందిన మీర్ మహమూద్ అలీ (22)గా తేలింది. లంగర్‌హౌజ్ వద్ద గల ఓ దర్గా గురించి సచివాలయానికి కొందరు ఫిర్యాదు చేయడంతోనే తాను ఈ బెదరింపులకు పాల్పడినట్లు అతను చెప్పాడు. నిందితుడిని మంగళవారం దారుసలాం వద్ద పట్టుకుని పోలీసులు కేసు నమోదు చేశారు.

# బిఆర్‌ఎస్ పార్టీ విప్‌లుగా కె.పి.వివేకానంద, సత్యవతి రాథోడ్

### అసెంబ్లీ స్పీకర్, మండలి ఛైర్మన్‌కు పత్రాల అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** శాసనసభ, శాసన మం డలిలో బిఆర్ఎస్ పార్టీ విప్‌లను ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు నియమించారు. శాసనసభలో బిఆర్ఎస్ విప్‌గా కె.పి. వివేకానందగౌడ్, శాసనమండలిలో విప్‌గా సత్యవతి రాథోడ్‌ను నియ మించారు. కెసిఆర్ నిర్ణయాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.టి.రామారావు, పార్టీ ఇతర నేతలు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు తెలియజేశారు. ఈ మేరకు నియామకపత్రాలను సభాపతికి అందజేశారు. కె.పి.వివేకానందగౌడ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియో జకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో తెలుగుదేశం పార్టీ నుండి ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత 2018, 2023 లో బిఆర్ఎస్ నుంచి గెలుపొందారు. శాసన మండలిలో సత్యవతిరాథోడ్ ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆమె నియామకానికి సంబంధించి పత్రాన్ని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి బిఆర్ఎస్ నేతలు అందజేశారు.

# డ్రగ్స్ కేసులో లావణ్యను ఇరికించే కుట్ర భగ్నం

### బయటపెట్టిన ఫిర్యాదురాలి లాయర్

### శేఖర్‌బాషాపై నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన లావణ్య

### శేఖర్‌బాషా, మస్తాన్‌సాయి కాల్ రికార్డింగ్ డివైస్ పోలీసులకు అప్పగింత

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** బిగ్‌బాస్ ఫేం ఆర్.జె.శేఖర్‌బాషా, మస్తాన్ సాయిలపై మంగళవారం మరోమారు నార్సింగి పోలీసులకు లావణ్య ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లావణ్య లాయర్ నాగూర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ... లావణ్యతోపాటు మరో యువతిని పార్టీ పేరుతో పిలిపించాలని, వారికి తెలియకుండా వారి బ్యాగుల్లో డ్రగ్స్ ఉంచి, శాశ్వ తంగా జైలు జీవితాన్ని గడిపేలా చేద్దామని శేఖర్ బాషా-మస్తాన్ సాయిలు మాట్లాడుకున్న సంభాష ణకు సంబంధించిన డివైస్‌ను నార్సింగి పోలీ సులకు అప్పగించామని వివరించారు.

మస్తాన్‌సాయి దాచుకున్న నగ్న వీడియోలకు సంబం ధించిన హార్డ్‌డిస్క్‌ను లావణ్య తన ఇంటికి తెచ్చు కొని, తనకు సంబంధించిన వీడియోలను తొలగిం చాలని పరిశీలిస్తే అందులో 300.వరకు యువ తులు, మహిళల నగ్న వీడియోలు కనిపించాయని, వీటిని ఉపయోగించుకొని శారీరకంగా, మానసికంగా, ఆర్థిపరంగా వేధిస్తున్నాడని, ఇతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇది వరకే నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఆ వీడియోలున్న హార్డ్‌డిస్క్‌ను కూడా పోలీసులకు అందించామని వివరించాడు. కోకాపేట్‌లోని లావణ్య ఇంటికి వచ్చి గొడవ పడుతుంటే 100కు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చామని, పోలీసులు వచ్చి మస్తాన్‌సాయిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారన్నారు. ఈ సమయంలోనే ఓ మొబైల్ ఫోన్ లావణ్య ఇంట్లో కిందపడి ఉందని, దాన్ని పరిశీలిస్తే లావణ్యతో పాటు మరో యువతిని డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు చేసిన కుట్రకు సంబంధించిన వాయిస్ రికార్డ్ లభించిందని, వెంటనే దీన్ని కూడా నార్సింగి పోలీసులకు అందించి, శేఖర్ బాషాపై కూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని తెలిపారు.




మీడియాతో మాట్లాడుతున్న లావణ్య లాయర్ నాగూర్‌బాబు

150 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ శేఖర్ బాషాకు ఎక్కడ లభిం చింది? వారు ఎక్కడ కొన్నారు? ఇప్పుడు దాన్ని ఎక్కడ ఉంచారు? ఎన్నాళ్ల నుంచి వీరు ఈ డ్రగ్స్ దందాను కొనసాగి స్తున్నారు? వంటి విషయాలన్ని పోలీసుల విచా రణలో బయట పడుతుందన్నారు.

డ్రగ్స్ వ్యాపారం చేస్తూ, మహిళలను డ్రగ్స్‌కు బానిసలను చేస్తూ వారికి తెలియకుండానే, నగ్న వీడియోలు తీసి, బ్లాక్‌మెయిల్ చేయడం శేఖర్‌బాషా, మస్తాన్ సాయిలకు అలవాటుగా మారిందని ఆరోపించారు. ఇలాంటి నేరాలు మరెవ్వరూ చేయ కుండా ఉండాలంటే వీరికి చట్టపరిధిలో కఠినమైన శిక్షపలు పడేలా చూడాలని పోలీ సులను కోరామని వివరించారు.

# వ్యక్తిగతంగా నన్ను తిడితే స్వాగతిస్తా.. కులాన్ని టార్గెట్ చేసి దూషిస్తే బాగోలేదు

### తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. మంగళవారం కోమటిరెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయన మాట్లాడుతూ గెలుపోటములను వ్యక్తులు కాదు ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల వేళ తీన్మార్ మల్లన్న బీ ఫాం నాకే ఇచ్చారు, పెద్ద ర్యాలీ చేసాం.. అన్ని వర్గాలను మెప్పించి గెలిపించుకున్నాం.. జిల్లాలో మంత్రిగా ఉండి ఎమ్మెల్సీ ఓడిపోవాలని ఎవరైనా కోరుకుంటారా? అని కోమటిరెడ్డి అన్నారు. ఆయన బిసి మీటింగ్ పెట్టి ఇతర కులాలను తిట్టడం కరెక్ట్ కాదు. బిసిల అభివృద్ధి కోసం కాంగ్రెస్ గొప్ప నిర్ణయం తీసుకున్నదని అన్నారు. కాంగ్రెస్ బీఫాం మీద గెలిచిన తీన్మార్ మల్లన్న తమపై, ప్రభుత్వంపై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. వ్యక్తిగతంగా నన్ను తిడితే స్వాగతిస్తా అన్నారు. కానీ ఒక కులాన్ని టార్గెట్ చేసిన తిట్టడం బాగోలేదని సీరియస్ అయ్యారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే నివేదికను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని చెప్పారు. కేంద్రం ఓకే అంటే ఓకే.. లేదంటే మా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని కీలక ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తమకెలాంటి ఇబ్బందిలేదు. ఈరోజు సభలో తీర్మానం చేస్తాం.. ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెలలోనే మరో రోజు సభ పెడుతామని అన్నారు.

# టెట్ ఫలితాలకు ఎన్నికల కోడ్ అడ్డంకి!

### స్పష్టత వచ్చిన అనంతరం ఫలితాల ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాల ప్రకటనకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. ఈ నేపథ్యంలో నేడు(బుధవారం) విడుదల కావల్సిన టెట్ ఫలితాలు వాయిదా పడ్డాయి. ఎన్నికల కమిషన్‌తో స్పష్టత తీసుకున్న అనంతరం ఫలితాలను విడుదల చేయడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గత నెల జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేడు(బుధవారం) ఫలితాలను విడుదల చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఫలితాల విడుదలకు పాఠశాల విద్యాశాఖ వర్గాలు ప్రభుత్వం నుంచి స్పష్టతకోరాయి. ప్రభుత్వం నుంచి మంగళవారం రాత్రి వరకు స్పష్టత రాకపోవడంతో.. నేడు ఫలితాల విడుదల లేనట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో జరిగిన టెట్ పేపర్-1కు 94,327 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 69,476 మంది (73.65శాతం) పరీక్షకు హాజరయ్యారు. పేపర్-2 గణితం, సైన్స్‌కు 93,263 మంది దరఖాస్తు చేసుకుంటే.. వారిలో 69,390 మంది (74.40శాతం) పరీక్షకు హాజరుకాగా.. సోషల్‌కు 88,163 మందికిగానూ 66,412 మంది (74,33శాతం) హాజరాయ్యారు. టెట్ పరీక్షలకి 2,75,753 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,05,278 మంది(74.44శాతం) హాజరయ్యారు. ఎన్నికల కమిషన్ నుంచి స్పష్టత వచ్చిన అనంతరం టెట్ ఫలితాలు విడుదల చేయనున్నారు.

# యుజిసి ప్రతిపాదనలపై తెలంగాణ విద్యాకమిషన్ సెమినార్

### రేపు విద్యావేత్తలతో నిర్వహించనున్న కమిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) కొద్ది రోజుల క్రితం ప్రతిపాదించిన సిఫారసులపై రాష్ట్రంలోని విద్యావేత్తలతో తెలంగాణ విద్యా కమిషన్ ప్రత్యేకంగా సెమినార్ నిర్వహించనుంది. ఈ నెల 6న కమిషన్ కార్యాలయం ఉన్న భవనంలోని గోదావరి హాల్‌లో సెమినార్‌ను నిర్వహించనుంది. ప్రజల అభిప్రాయాలను కోరుతూ ప్రజాక్షేత్రంలో యుజిసి ఉంచిన ముసాయిదా నిబంధనలు- 2025 చర్చించనున్నారు. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని నిర్ధారించాలంటే యుజిసి వంటి కేంద్ర సంస్థలు ఏ సరిహద్దుల్లో పనిచేయాలి అనే దానిపై మరియు రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణం కింద రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను గౌరవించాలంటే ముసాయిదా నిబంధనలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ప్రజల అభిప్రాయాన్ని తీసుకుని, ప్రతిపాదిత మార్గదర్శకాలపై అభ్యంతరాలను లేవనెత్తుతూ సంబంధిత అసెంబ్లీలలో తీర్మానాలను ఆమోదించాయి.

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Regd. Office: Kothagudem- 507101, Telangana

**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services / Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in - or- https://scclmines.com

**NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).**

**EST24O0117** - Procurement of Metal fan blade for Condensor of Package Air conditioners at STPP, Jaipur, Mancherial, Telangana -**11.02.2025 -12.01 PM.** **GM (E&M), STPP**

**E0624O0358** - Procurement of 7 Nos. of 6.4 Cu.M (not less than 6.0 Cu.M bucket capacity) Front End Loaders along with Spare Parts and Service Supervision under cost cap contract for a period of 09 years or 40,000 Hours whichever is earlier from the date of commissioning - **13.02.2025 - 17:00 Hrs.**

**E1924O0364** - Hiring of Security-Guards and Security Supervisors for S and PC Dept. of Corporate Area of SCCL for a period of 2 (Two) years under Unit Rate System -**15.02.2025 -17:00 Hrs.**

**E1024O0345** - Procurement of NFLP HT SRI Motors -**17.02.2025 -17:00 Hrs.**

**E1124O0366** - Drilling, Excavation, Loading, Transportation, Dumping, Spreading and Levelling, Etc., of 466.745 LBCM of IN-SITU OB (which includes 2.945 LBCM of top soil, 2.945 LBCM of sub soil, 440.495 LBCM of hard OB and 20.360 LBCM of coal), and re-handling of 19.465 LCM of loose top soil with conventional equipment, and additional works viz., 3000 shovel hours, 2000 dozer hours and 1,80,000 RMT of drilling at KTK opencast-III project, Bhupalpalli Area during a period of 36 months - **18.02.2025 - 15:00 Hrs.**

**E0324O0363** - Procurement of Biodegradable Waste management items (Plastic Bins and Covers) on rate contract basis for a period of 2 years -**18.02.2025 -17:00 Hrs.**

**E0124O0365** - Tender for Hiring of techno commercial consultant for Mining of Rare earth Elements (REEs) and Extraction of Rare earth elements from coal ash, clay and overburden - **18.02.2025 -17:00 Hrs.**

**E0624O0360** - Procurement of not less than 410 HP capacity Bulldozers with Spare Parts and Service Supervision contract with cost cap for a period of 09 years / 27,000 hours, whichever is earlier from the date of commissioning - **19.02.2025 - 17:00 Hrs.**

**E0624O0359** - Procurement of 11 Nos. of Diesel operated crawler mounted Hydraulic Rotary Blast Hole (RBH) Drills having capacity to drill 150 mm dia holes with Spare Parts under Cost Cap for a period of 07 years/ 15,000 hours from the date of commissioning whichever is earlier - **19.02.2025 - 17:00 Hrs.** **GM (MP)**

**NIT/Enquiry No. - Description /Subject / Estimated Contract Value - Last date and time.**

**CRP/CVL/BHP/TN-73(2)/2024-25, Dt.28.01.2025** - Earth transportation, filling & levelling in adjacent land of lease area at Uppal Railway siding for coal unloading & wharf loading activities at Bhupalpalli Area, Jayashankar Bhupalpalli Dist., Telangana State. (Invited under earmarked works - Contractors belonging to Waddera/Sagara/Uppara community only are eligible) - Rs. 62,34,800/- - **11.02.2025 - 05.00 PM.**

**CRP/CVL/RG-I/TN-86/2024-25, dt.30.01.2025** - Construction of Shopping Complex at Chowrastha near Market area in RG-I Area, Godavarikhani, Peddapalli Dist., Telangana State - Rs. 10,66,40,198/- - **14.02.2025 - 04.30 PM.** **GM (Civil)**

**PR/2025/ADVT/STPP/MP/CVL/11**

**DIPR.NO. 9947-PP/CL/ADVT/1/2024-25, DT: 04-02-2025**

వార్త

పరిపూర్ణమైన మనసుతో కలిసి పని చేయాలన్నదే జీవితం సూచించే అంశం. మనస్సు ఏకాగ్రతతో పని చేసినప్పుడే ఏకైక లక్ష్యం సిద్ధిస్తుంది.

న-విలియం జేమ్స్

# విద్య ఎవరి పరం?


నిధులు, విధుల కోసం కొట్లాడిన తెలంగాణకు ఇప్పుడు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విసి నియామకాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకానికి సంబంధించి విడుదల చేసిన మార్గదర్శకాలను వ్యతిరేకించే పరిస్థితి ఎదురైంది. కొత్తమార్గదర్శకాలను బట్టి నిధులు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కించే యుజిసి ఉన్నత విద్య నియామకాలపై ఆంక్షలు పెట్టడం సమంజసంగా లేదనే అభిప్రాయాన్ని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తంలు వ్యక్తం చేస్తున్నారు. యుజిసి ముసాయిదా ప్రకారం వర్సిటీల స్వతంత్రత దెబ్బతింటుందని విద్యావేత్తలు భావిస్తున్నారు. సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించడం యుజిసికి తగదని చెప్పారు. ఈ మార్గదర్శకాల ముసాయిదాపై కేరళ, తమిళనాడు రాష్ట్రాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. యుజిసి ప్రతిపాదిత ముసాయిదాను అమల్లోకి వస్తే వర్సిటీల వైస్ ఛాన్సలర్ నియామకాల్లో రాష్ట్రాలకు ఫ్లాంటి నియంత్రణ అధికారం ఉండదు. కేంద్రం ఎవరినైనా నియమించవచ్చు. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత పొందే అవకాశం ఇస్తే వారి బోధన సరైన స్థాయికి ఉండదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యుజిసి తీరు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నందున అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసేందుకు సమాయత్తమవుతున్నారు. యుజిసి కొత్త విద్యా విధానం 2020 కొత్త మార్గదర్శకాలను అమలు ఆధారంగా ఉన్నత విద్యాసంస్థలకు గ్రేడింగ్‌ని అందజేస్తాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి పూర్తి వ్యతిరేకం కాబట్టి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. విద్యపై రాష్ట్ర ప్రభుత్వమే 85 శాతం వ్యయపరుస్తోంది. అలాంటప్పుడు రాష్ట్ర విశ్వవిద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉంచాలనుకోవడం సరైన పద్ధతి కాదు. ఈ మార్గదర్శకాలు రాష్ట్ర విద్యావ్యవస్థకు విరుద్ధంగా ఉన్నాయన్న విషయం ఈపాటికేవన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష గ్రామీణ, ఆంగ్లేతర మాధ్యమ విద్యార్థులకు సీట్లనివ్వ నిరాకరిస్తే అది పెద్ద సంక్షోభానికి దారితీస్తుంది. విద్యార్థుల పాలిట నాలుగు సంవత్సరాల డిగ్రీ ఒక భారం మాత్రమే. బహుళ ప్రవేశ, నిష్క్రమణ వ్యవస్థలు విద్యార్థుల భవిష్యత్తును నష్టం చేయగలవు. ఉపాధ్యాయులకు లెక్కకు మించిన క్రమశిక్షణా చర్యలు వారిలో నైపుణ్యాన్ని తగ్గించగలవు. వైస్ ఛాన్సలర్లుగా బయట నిపుణులను నియామకం చేస్తే వ్యవస్థ వినాశనానికి దారితీస్తుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలో ప్రవేశించి వారి ధోరణిలో వారు ప్రసంగించడం, రాజకీయ ప్రస్తావనలు వలనవిద్యాసంస్థలను కలుషితం చేయవచ్చు. ఇలాంటి ప్రతిపాదనలు విశ్వవిద్యాలయాల విద్యా నైపుణ్యాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధనేతర సంఘాలు కొత్త మార్గదర్శకాలతో నష్టపోతాయి. యుజిసి కొత్త మార్గదర్శకాలలో చెప్పుకోదగిన ప్రతికూలతలున్నాయి. ఇంతవరకు నడచిన విద్య విధానాలలో కేవలం అకడమిక్ అర్హతలున్న వారినే వైస్ ఛాన్సలర్‌గా ఎంపిక చేసేవారు. కొత్త ప్రతిపాదనలను బట్టి చూస్తే ఎంతో అత్యంత ప్రధానమైన ఈ పదవికి విద్యావేత్తలు కానక్కర్లేదు. విద్యార్హతలు లేనివారిని కూడా నియమించుకోగల అవకాశంఉంది. యూనివర్సిటీల ఛాన్సలర్‌లుగా గవర్నర్లను నియమించరాదని జస్టిస్ మదన్ మోహన్ పూంచి కమిటీ నిర్దేశించింది. కానీ దానికి భిన్నంగా విసిల నియామక కమిటీ ఛైర్పర్సన్ నియామకానికి గవర్నర్‌కు అధికారమిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాదినేతకు గవర్నర్‌కు సఖ్యత లేక తమిళనాడులో చాలా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చివరికి వారి వివాదం సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. ఇలాంటి పరిస్థితే గతంలో తెలంగాణలో కూడా ఉండేది. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది. కేంద్ర ప్రభుత్వజోక్యం ఎక్కువయ్యే పరిస్థితి ఉంటుంది. ఇక కాంట్రాక్టు టీచర్ల విషయానికొస్తే ఇంతవరకు ఉన్న పది శాతం నియామక నిబంధనకు నీళ్ళొదిలేశారు. ఇలాంటి నిబంధనలతో యుజిసి ముసాయిదాను యూనివర్సిటీ, కాలేజీ టీచర్ల సంఘాల సమాఖ్య పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఎన్నో నిబంధనలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నందున యుజిసి ప్రతిపాదనలను ఉపసంహరించుకోవడం మేలు. కాలేజీ టీచర్ల నియామకాలు, ప్రమోషన్‌లకు నిర్దేశించిన విధానాలు, విద్యా ప్రమాణాలు నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ఫిబ్రవరి 5 లోగా అభిప్రాయాలు తెలపాలని కోరుతున్న యుజిసి ప్రతిపాద నలపై ఉన్నత విద్యావేత్తలు పెదవి విరుస్తున్నారు. ఆ నిర్ణయాలు ఏవీ ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచేవి కావని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ముసాయి దాను బట్టి ఉన్నత విద్యా నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తప్పించాలన్నదే యుజిసి ఆలోచనగా కనపడుతోంది. అకడమిక్ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా టీచర్లు పనితీరు లెక్కించే విధానం ఉండేది. అలాగే ప్రమోషన్లు కూడా. తాజా నిబంధనల్లో ప్రతిభ ఆధారిత ప్రమోషన్ల విధానం ఆహ్వానించదగినదే! కాగా అందు కోసం రూపొందించిన సంక్లిష్టమైన విషయాలపై విద్యా వేత్తలు, మేధావుల సంఘాలతో చర్చించి నిర్ణయించడం మేలు! ఈ నిబంధనలు కొత్తగా ఉద్యోగాల్లోకి చేరే వారికి సమంజసం కాదని టీచర్ల సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

అభిప్రాయాలు మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం, అవిశ్వాసం అన్నవి మీ పట్ల మీకున్న ఆత్మవిశ్వాసం అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి.



ఖలీల్ జిబ్రాన్

# క్లీన్ ఎనర్జీ దిశగా భారత్ అడుగులు

**శిలాజఇంధనాల కంటేచాలా సురక్షితమైనది కావడం అణుశక్తి మరో ముఖ్యమైన ప్రయోజనం. ప్రపంచవ్యాప్తంగా సంభవించే ప్రతి ఐదుమరణాలలో ఒకటి వీటిఉద్గారాల కారణంగా సంభావిస్తాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక్క 2018లోనే, శిలాజ ఇంధనాలు ప్రపంచవ్యాప్తంగా 8.7మిలియన్ల మంది ప్రాణాలను హరించాయి. 70 సంవత్సరాలలో, కేవలం 1979 నాటి త్రీమైల్ ఐలాండ్ ప్రమాదం, 1986 చెర్నోబిల్ విపత్తు 2011లో సంభవించిన ఫుకుషిమా అణు విపత్తు మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఏదేమైనప్పటికీ అణుశక్తి సామర్థ్యంగల తొమ్మిది దేశాలలో ఒకటైన భారత్, విశ్వశాంతిని కాంక్షించే దేశంగా వసుదైక కుటుంబం అన్న భావనకు నిదర్శనంగా నిలవాలి.**

యేచన్ చంద్ర శేఖర్

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల పారిశ్రామికీకరణ ప్రధానంగా బొగ్గు, సహజ వాయువు, పెట్రోలియం వంటి శిలాజ ఇంధనాల ద్వారా సాధ్యమైంది. ఇటీవలి సంవత్సరాలలో మాత్రమే ప్రపంచ దేశాలు సౌర పవన శక్తి వంటి ప్రత్యామ్నాయ, పునరుత్పాదక వనరులకు తెరలేపాయి. 1950లలో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించిన అణు విద్యుత్ కేంద్రాలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు శిలాజ ఇంధనాల కంటే చాలా తక్కువ కాలుష్య కారకాలను వెదజల్లే ప్రత్యామ్నాయ విద్యుదుత్పత్తి అవకాశాన్ని అందించాయి. 1970లలో తలెత్తిన ఇంధన సంక్షోభం ఆకాశాన్నంటిన చమురు ధరల నేపథ్యంలో మరిన్నిదేశాలు అణువిద్యుత్ కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా 1970 నుండి 1985 మధ్యకాలంలో చాలా రియాక్టర్లు నిర్మించబడ్డాయి. నేడు, అణుశక్తి ప్రపంచ ఇంధన డిమాండ్‌లో దాదాపు 10 శాతం తీరుస్తోంది. 32 దేశాలలో ప్రస్తుతం 439 అణువిద్యుత్ కేంద్రాలు పనిచేస్తుండగా దాదాపు 55 కొత్త రియాక్టర్లు నిర్మాణంలో ఉన్నాయి. 2020లో, 13దేశాలు తమ మొత్తం విద్యుదుత్పత్తిలో కనీసం 25 శాతం అణుశక్తి ద్వారా సాధించాయి. అణుశక్తి ఉత్పాదనలో ఇప్పటివరకు అమెరికా, చైనా, ఫ్రాన్స్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అమెరికా60శాతంశిలాజ ఇంధనాల ద్వారా 40 శాతం పునరుత్పాదక అణుశక్తిద్వారా విద్యుదుత్పత్తి చేస్తోంది. చమురు దిగుమతులను విచ్ఛిన్నం చేయాలనే అంతిమ లక్ష్యంతో ఫ్రాన్స్ 1970లలో తన అణు విద్యుత్ పరిశ్రమను విస్తరించనారంభించింది. ఈ చర్యభారీ పరిమాణంలో ఉద్గారాలను తగ్గించడంతో పాటు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేసింది. ప్రస్తుతం ఫ్రాన్స్ 56 ఆపరేటింగ్ రియాక్టర్లతో మొత్తం విద్యుదుత్పత్తిలో 70శాతం అణుశక్తిపై ఆధారపడుతోంది. భారత ప్రభుత్వం కూడా 2030 నాటికి మొత్తం దేశీయ విద్యుదుత్పత్తిలో 50 శాతం అణుశక్తి వంటి కార్బన్‌ఉద్గారాలను విడుదల చేయనివనరుల నుండి ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగడంతో పాటు 2040నాటికి 11,000 మెగావాట్ల కొత్త అణు విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని కూడా జోడించాలని ఆశిస్తోంది. అణుశక్తి తక్కువ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తిచేస్తుంది కాబట్టి దీనిని స్వచ్ఛమైన శక్తి (క్లీన్ ఎనర్జీ) వనరుగా పరిగణిస్తారు. 2024-25 ఆర్థికసర్వేలో, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థికసలహాదారు భారతదేశం తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు మారడంలో అణుశక్తి ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించడం, ఇది ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద తక్కువ కార్బన్ విద్యుత్ వనరు కావడంతో 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణుశక్తిని అభివృద్ధిచేయాలని భారత ప్రభుత్వం సంకల్పించింది. ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూ.20,000 కోట్లతో అణుశక్తి మిషన్ ఏర్పాటును ప్రతిపాదించారు. ఈ మిషన్ 2033 నాటికి కనీసం ఐదు స్వదేశీ చిన్న మాడ్యులర్ రియాక్టర్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. చిన్న అణు విచ్ఛిత్తి రియాక్టర్లను కర్మాగారాల్లో అభివృద్ధి చేసి, తరువాత ఇతర ప్రదేశాల్లో స్థాపించవచ్చు. ఇవి సాధారణంగా సాంప్రదాయ అణు రియాక్టర్ల కంటే తక్కువ సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రస్తుతం, భారతదేశంలో శిలాజేతర ఇంధన వనరులనుండి చేపడుతున్న మొత్తం శక్తి ఉత్పత్తిలో అణుశక్తి వాటా కేవలం 2.49శాతం మాత్రమే. దేశంలో అణుశక్తి ఉత్పాదన నెమ్మదిగా ఉన్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపుతో, వేగం పుంజుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో అణు విద్యుత్ కేంద్రాలను నిర్వహిస్తున్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐఎల్), మొదటిసారిగా భారత్ చిన్న రియాక్టర్లను



ఏర్పాటు చేయడానికి ప్రైవేట్ కంపెనీల నుండి పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా దేశ అణువిద్యుత్ రంగాన్ని వికేంద్రీకరించడానికి అధికారిక చర్యలు చేపట్టింది. ఆరు సంవత్సరాల తర్వాత, గత సంవత్సరం, గుజరాత్‌లోని ఒక అణు విద్యుత్ కేంద్రంలో 700 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లను ప్రారంభించిన ఎన్పీసిఐఎల్ ఇప్పుడు సంవత్సరానికి ఒక అణు రియాక్టర్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టాటా పవర్ ఈ రంగంలోకి ప్రవేశించాలని యోచిస్తున్న ప్రైవేట్ కంపెనీలలో మొదటిది కాగారిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టి, అదానీ గ్రూప్, వేదాంత కూడా అణుశక్తిలో పెట్టుబడులకు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వలన సాంకేతికపురోగతి, కార్యాచరణ సామర్థ్యం పెంపు, ఉత్పాదక ఖర్చుల తగ్గింపు, భద్రతా ప్రమాణాలను మెరుగు, అధిక మూలధన అవకాశం, భారీ అణుప్రాజెక్టుల ఆర్థిక సవాళ్ల పరిష్కారం, పోటీతత్వం, ఉత్తమ పద్ధతుల అమలు, అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞాన లభ్యత, ఉపాధి అవకాశాలు లాంటివి సానుకూల అంశాలు. కాగా, ఖర్చులను తగ్గించే విధానాల కారణంగా భద్రతా ప్రమాణాల రాజీవలన ప్రమాదాలకు ఆస్కారం, సున్నితమైన అణు సాంకేతిక పరిజ్ఞానాల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించడం, ప్రైవేట్ భాగస్వామ్యం వలన కీలకమైన జాతీయ మౌలిక సదుపాయాలపై విదేశీ యాజమాన్యం, నియంత్రణ, పరిమితనియంత్రణ, లాభదాయకతపై దృష్టి కారణంగా పర్యావరణ పరిరక్షణ, కార్మికుల భద్రత అణుశక్తి దీర్ఘకాలిక స్థిరత్వంపై రాజీ పడే అవకాశం లాంటివి ప్రతికూలాంశాలు. దాదాపు సున్నా కార్బన్ డయాక్సైడ్ లేదా ఇతర గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తి చేయని కారణంగా అణుశక్తిని తరచుగా క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ అని పిలుస్తారు. ఇతర పద్ధతుల ద్వారా శక్తి ఉత్పత్తి కోసం శిలాజ ఇంధనాలను కాల్చడం ద్వారా వెలువడే కాలుష్య కారకాలను అణుశక్తి ఉత్పత్తితో నిరోధించవచ్చు. ఇది యురేనియం అణువులను విభజించి విచ్ఛిత్తి ప్రక్రియ ద్వారా శక్తిని ఉత్పత్తి చేస్తుంది. విచ్ఛిత్తి ద్వారా విడుదలయ్యే వేడిని ఆవిరిని సృష్టించడానికి ఉపయోగిస్తారు. ఇది శిలాజ ఇంధనాల ద్వారా విడుదలయ్యే హానికారకమైన ఉప ఉత్పత్తులు లేకుండా విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి టర్బైన్‌ను తిరిగేలా చేస్తుంది. బొగ్గు, చమురు లేదా గ్యాస్ విద్యుత్ ప్లాంట్ల మాదిరిగా అణు విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ ఉత్పాదన సమయంలో కార్బన్ డై ఆక్సైడ్ ను ఉత్పత్తి చేయవు. ప్రపంచంలోని కార్బన్ రహిత విద్యుత్తులో మూడింట ఒక వంతు విద్యుత్తు అణు రియాక్టర్ల ద్వారా ఉత్పత్తి కావడమే కాకుండా వాతావరణ మార్పు లక్ష్యాలను చేరుకోవడంలో కూడా కీలక భూమికనిర్వహిస్తాయి. ఉద్గారాలను తగ్గించడంలో ఫ్రాన్స్ సాధించిన విజయాన్ని అణుశక్తి ప్రధాన అనుకూలాంశానికి స్పష్టమైన ఉదాహరణగా పేర్కొనవచ్చు. అణుశక్తి శుభ్రంగా ఉండి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను విడుదల చేయకుండా కాలుష్యరహిత శక్తిని అందిస్తుంది. చాలామంది భావిస్తున్నట్లుగా కాకుండా, అణు కర్మాగారాలలోని శీతలీకరణ టవర్లు నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడంతో వాతావరణంలోకి ఎటువంటి కాలుష్యకారక లేదా రేడియోధార్మిక పదార్థాలు విడుదల కావు. ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అన్ని శక్తి ప్రత్యామ్నాయాలతో పోలిస్తే, అణుశక్తి నిజానికి అత్యంత పరిశుభ్రమైన వనరులలో ఒకటి. అణుశక్తిని గ్రీన్‌సోర్స్ ఆఫ్ ఎనర్జీగా వర్గీకరించడం ద్వారా యూరోపియన్ కమిషన్ ఇటీవల అణుశక్తిపై స్పష్టమైన వైఖరిని తీసుకుంది. అణు రియాక్టర్ల నుండి వచ్చే అత్యంత రేడియోధార్మిక విషపూరిత ఉప ఉత్పత్తులు పదివేల సంవత్సరాల పాటు రేడియోధార్మికతను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, వాతావరణ మార్పు కంటే కూడా దీనిని చాలా సులభంగా పరిష్కరించగల పర్యావరణ సమస్యగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే, అణుశక్తిఉత్పత్తి ద్వారా ఉత్పత్తి అయ్యే అణువ్యర్థాలలో 90శాతం వరకు పునర్వినియోగించవచ్చు. శిలాజఇంధనాల కంటేచాలా సురకితమైనది కావడం అణుశక్తి మరో ముఖ్యమైన ప్రయోజనం. ప్రపంచవ్యాప్తంగా సంభవించే ప్రతి ఐదుమరణాలలో ఒకటి వీటిఉద్గారాల కారణంగా సంభావిస్తాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక్క 2018లోనే, శిలాజ ఇంధనాలు ప్రపంచవ్యాప్తంగా 8.7మిలియన్ల మంది ప్రాణాలను హరించాయి. 70 సంవత్సరాలలో, కేవలం 1979 నాటి త్రీమైల్ ఐలాండ్ ప్రమాదం, 1986 చెర్నోబిల్ విపత్తు 2011లో సంభవించిన ఫుకుషిమా అణు విపత్తు మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఏదేమైనప్పటికీ అణుశక్తి సామర్థ్యం గల తొమ్మిది దేశాలలో ఒకటైన భారత్, విశ్వశాంతినికాంక్షి ంచే దేశంగా వసుదైక కుటుంబం అన్న భావనకు నిదర్శనంగా నిలవాలి. ●

# రూపాయి పతనాన్ని ఆపలేరా..!


మేకిరి దామోదర్

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి మారకపు విలువ భారీగా పతనం అవుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయి విలువ ఆల్‌టైం కనిష్టానికి పడిపోయి, రూ.87.29 క్షీణించి పాతాళానికి పడిపోయింది. ఇంతేకాదు రూపాయి పతనం ఇంకా ఉందనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ ప్రభావం ఇప్పటికే వివిధ రంగాలపై కనిపిస్తుంది. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు ఖర్చులు నిమిత్తం గతంలో కంటే అధికమొత్తంలో చెల్లించాల్సి వస్తుంది, తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్లమేర మదుపర్ల సంపద ఆవిరి అయిపోతుంది. దిగుమతులు ఖరీదైపోతున్నాయి. ఈపరిస్థితి ఎంత కాలం ఉంటుందనే విషయాన్ని ఆర్థిక నిపుణులు అంచనా వేయలేకపోతున్నారు. అమెరికా అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే ట్రంప్ ప్రకటిస్తున్న నిర్ణయాలు, విధానాల వల్ల డాలర్ ఇంకా బలపడి వర్ధమాన దేశాల కరెన్సీలు బలహీనపడే పరిస్థితి ఉందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర పెరుగుతుంది. దీనివల్ల దిగుమతులు భారం అధికమై దేశానికి ఆర్థికలోటు తీవ్రమోతుంది. రూపాయి విలువ క్షీణించడానికి మరో కారణం ఆర్థిక పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి ఉద్యోగాల్లో కోత, సరుకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురు అవుతున్నాయి. ఇవన్నీ రూపాయి విలువపడిపోవడానికి దోహదపడుతున్నాయి. అమెరికా డాలర్ విలువ రూపాయితో పోల్చితే ఈ సంవత్సరానికి90కి వరకు చేరిన ఆశ్చర్యపడాల్సింది లేదని నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారం అని నిపుణులు సూచిస్తున్నారు. రూపాయి బలపడినప్పుడేఇబ్బందులు తగ్గుతాయని, ధరల్లో స్థిరత్వం సాధించవచ్చని వివరిస్తున్నారు. అంతర్జాతీయ ద్రవ్యమార్కెట్లో రూపాయివిలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ట దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 87.29 కనిష్ట స్థాయికి దిగజారింది. 2015 66.15/ 2016,67.93/ 2017 63.87/2018,69.77/ 2019,71.38/2020,73.07/ 2021,74.34/ 2022,82.74/ 2023,83.21/2024, 84.70/ డిసెంబర్ 3 దాక. ఆధారం లోక్‌సభలో కేంద్రం వెల్లడించిన వివరాలు. తాజాగా 3,జనవరి, 2025న, రూ. 87.29పాతాళానికి దిగజారింది. ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం, కరెంటు ఖాతా లోటు, ముడి చమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ, దేశీయంగా ఆర్థిక క్రమశిక్షణ లేమి. దుబారా పెరిగిపోవడం ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది. మన దేశ జనాభాలో 60శాతం,35ఏళ్ల లోపువారే. ఈ యువశక్తిని జనాభాలో సగభాగమైన మహిళా శక్తిని నిపుణ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించబడాలి. అలా దేశ ఉత్పాదక శక్తి పెంచుకోవడం వల్ల ప్రగతికిదారులు పడతాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారబోతుందన్న సర్కారీ ప్రచారంతోడు జీడీపీ మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నింపాలి. అంటే ఉపాధి సహిత అభివృద్ధి జరగాలి. మన దేశం వ్యవసాయ ఆధారిత జనాభా 60శాతంకు పైగా ఉంటారు. అందువల్ల వ్యవసాయం,పారిశ్రామిక రంగాల్లో సంపన్న దేశాలతో పోటీపడి అభివృద్ధిని సాధించాలి. అతిప్రధానంగా దిగుమతులపై దృష్టిసారించి, ఆయా దిగుమతుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించి ఎగుమతులు చేసే స్థాయికి చేరుకునే విధానాలు రూపొందించాలి. మన దేశంలో అవినీతి,నిర్లక్ష్యం సమూలంగా నిర్మూలించబడాలి. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చేస్తూ, సమంగా పంచబడినప్పుడే సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుంది. అలాంటి చిత్తశుద్ధితో కూడిన విధానాలు అమలు చేయాలి. ప్రజాస్వామ్య దేశంలో బహుళ పార్టీల పాలన విధానంలో అధికార దాహంతో దేశ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఓటు బ్యాంకు పథకాలకు చరమగీతం పాడాలి. ●

# డొనాల్డ్ ట్రంప్ అనాలోచిత చర్య!

కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల 47 వ అధ్యక్షుడిగా అమెరికా పగ్గాలు చేపట్టిన ట్రంప్ పలుచర్యలు తీసుకుంటున్నారు. అందులో చాలా వరకు వివాదాస్పదమైనవిగా ఉన్నాయి. దేశాలపై సుంకాలు విధించటం ప్రక్కన పెడితే, జన్మతః పౌరసత్వం కలకలం సృష్టించింది. ఫిబ్రవరి 20,2025 లోపు పిల్లలకే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. దీనిపై దుమారం చెలరేగడంతో డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాలు కోర్టుకు ఎక్కాయి. ట్రంప్ ఉత్తర్వు తాత్కాలికంగా నిలుపు చేస్తున్నాం అని ప్రకటించాయి. అమెరికా రాజ్యాంగంలో ఉన్న 14వ అధికరణం అమెరికాలో పుట్టిన పిల్లలకు పౌరసత్వం కల్పిస్తోంది. ట్రంప్‌కు విశేషమైన అధికారాలు ఉండొచ్చు. అయితే అమెరికా రాజ్యాంగం మార్చటం అంత సులభమైన పనికాదు. అయినా ట్రంప్ మొండిగా ముందుకు వెళుతున్నారు. అమెరికా, అమెరికా వాసులకే అని స్పష్టమైన ఆర్డర్ జారీ చేశారు. బాగానే ఉంది. పూర్వం నుంచి విదేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన విదేశీయులు ఎందరో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. ఉదాహరణకు భారత మూలాలు ఉన్న సునీతా విలియమ్స్ అమెరికా పతాకాన్ని రెపరెప లాడించారు. అంతేందుకు ఉపాధ్యక్షుడు భార్య ఉష, ట్రంప్ భార్య, అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన డెమోక్రటిక్ నేత కమల హ్యారీస్ విదేశీయులే వారికి అమెరికా పౌరసత్వం ఉంది. అలా ఎంతో మంది అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. వీరి పౌరసత్వం మాటేమిటి? దూకుడు నిర్ణయాలలో ఇవి కూడా ఉండాలి. అలా ఏమి ఉండదు. అందరికీ ఒకే నిర్ణయం ఉండాలి. అమెరికా గడ్డ మీద అమెరికా వాసులే ఉండాలి అనే నిర్ణయం ఎందుకు తీసుకోకూడదు. వాళ్లు ఎప్పటి నుంచో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారనే కదా! మీకు ఉన్న అధికారంతో వారి పౌరసత్వం కూడా రద్దు చేయవచ్చుకదా! దీనికి నిబంధనలు అడ్డువస్తాయి. విమర్శలు చెలరేగుతాయి. అందుకే వారి జోలికి వెళ్లకుండా తన అధికారంతో ఇప్పటి నుంచి విదేశీయులు ఎవరికీ అమెరికాలో జన్మించినా పౌరసత్వం ఇవ్వకూడదు అనే ఆర్డర్ జారీ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అని పలువురు అభిప్రాయపడ్డారు. ట్రంప్ కన్నా ముందు ఉద్దండులైన వారు అమెరికా పీఠం ఎక్కారు. వారు కదపని పౌరసత్వాన్ని ట్రంప్ కదపటంతో మేధావులు పెదవి విరుస్తున్నారు. ఇది అమలులోకి రావటం కష్టంగా ఉంటుంది.



అంతలోపు మరో అధ్యక్షుడు వచ్చి యధాతథం అంటారు. అప్పుడు మళ్ళీ విదేశీయుల పిల్లలు అమెరికాలో పుడితే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ప్రకటన చేస్తే, ట్రంప్ నిర్ణయం అభాసు పాలుఅవుతుంది. ట్రంప్ ఇటువంటి నిర్ణయాలు కాదు తీసుకోవాల్సింది అమెరికా అగ్రభాగంగా ఉండాలి. పౌరులు ఎవరైనా భద్రత కలిగి ఉండాలి. సుస్థిర ప్రగతి, దేశాలతో చక్కని దౌత్యవిధానాలు, అందరికీ అంగీకారమైన చర్యలు తీసుకోవాలి. విశ్వం శాంతిగా ఉండాలి అంటే అమెరికా విదేశీ విధానం అందరూ హర్షించే విధంగా ఉండాలి. పలు సంస్కరణలు తీసుకురావాలి కానిపౌరసత్వం వంటివి కాదు. ముందు ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిని శాశ్వత సభ్యుల సంఖ్య పెంచాలి. యుద్ధం అనే మాట ఎక్కడా వినపడకూడదు. శాంతికి బాటలు వేయాలి. దుర్భేధ్యంగా అమెరికా రక్షణ వ్యవస్థ ఉండాలి. విదేశీ, స్వదేశీ ఉద్యోగులకు స్వర్గధామంగా ఉండాలి. నేరం చేసింది ఎవరైనా శిక్షలు కఠినంగా ఉండాలి. అమెరికాలో ఎక్కడా అవాంఛనీయ చర్యలు జరగకుండా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు వస్తాయి. వీటన్నీటి మీద పాలన దృష్టి పెట్టి, పారదర్శక పరిపాలన అందించాలి. అనాలోచిత విషయాలు విడనాడాలి. స్వదేశీ, విదేశీ పౌరులనుఒక్కటిగానే చూడాలి. వివక్ష ఎక్కడా ఉండకూడదు. అమెరికా అంటే దేశాలన్నీ తలతిప్పే విధంగా ఉండాలి. కనుక ఎటువంటి అనాలోచిత, వివాదస్పద నిర్ణయాలు తీసుకోకుండా పరిపాలన మెరుగ్గా సాగించాలి. ప్రస్తుతం అమెరికాలోఉద్యోగాలు కొంత తగ్గినా, ప్రతిభ ఉన్నవారికి వెతుక్కుంటూ వస్తున్నాయి. కొందరికి రావడం లేదు. ఉద్యోగాలు రాని వారి పరిస్థితి ఆందోళనగా ఉంది. వారు ఎక్కడా అంటే వివిధ మాల్స్, రెస్టారెంట్‌లలో పని చేయకూడదు అని ట్రంప్ ఓ కండిషన్ పెట్టారు. ఇది వరకు ఏ అధ్యక్షుడు ఇటువంటి చర్యలు చేపట్టలేదు. ఏ దేశం వారైనా ఎక్కడైనా చట్టబద్ధంగా పని చేసుకునే వెసులుబాటు కల్పించాలి. ఇప్పటికే అనేక వినతులు భారత ప్రధానికి వెళ్లాయి. ఆ పరిస్థితి చర్చించటానికి మరికొన్ని దౌత్య విషయాలలో రెండు దేశాల పటిష్ట సంబంధాల కోసం భారత ప్రధాని అమెరికా రాబోతున్నారు అనే అంచనా ఉంది. మోడీ పర్యటనలోనైనా అమెరికాలో విద్యనభ్యసిస్తున్న పౌరులకు మేలుకలుగవచ్చు. తద్వారా పరిస్థితులలో మార్పులు రావొచ్చు. ఒకింత భారత్‌కు మేలుజరగవచ్చు అనే ఆశాభావం కనిపిస్తోంది. మోడీ కూడా ట్రంప్‌ను భారత్‌కు ఆహ్వానించవచ్చు. రెండు దేశాలు కలిసి ముందడుగు వేస్తే ఇక తిరుగు ఉండదు. ప్రపంచచిత్రపటంలోనే కొత్త శకానికి నాంది అవుతుంది. ప్రగతి పథంలో రెండు దేశాలు పయనిస్తాయని ఆశీద్దాం. ●

# ప్రజావాక్కు



## ఈసారి కూడా నిరాశే!

కేంద్ర ప్రభుత్వం గత శనివారం పార్లమెంటులో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రైవేటు రంగం పి.యస్.యుసంస్థల్లో దశాబ్దాలుగాపనిచేసి పదవీ విరమణపొందిన ఉద్యోగులకు వర్తించేఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్1995 (ఇ.పి.యస్95) పథకం కింద వచ్చే పెన్షన్ 7500కు పెంచేప్రకటన ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటిస్తారని దేశవ్యాప్తంగా పెన్షన్ దారులు అంతా ఎంతో ఆశతో ఎదురుచూసారు. వేతనజీవులకు మాత్రమే కొంతఊరట కల్పించి పెన్షన్ దారుల విషయంలో ఏ విధమైన ప్రకటన లేకుండా చేతులు దులుపుకుంది. ఈసారి కూడా బడ్జెట్‌లో మినిమమ్ పెన్షన్ పెంపు ప్రకటన రాకపోవటంతో పెన్షన్‌దారులు అంతా చాలా నిరాశ చెందుతున్నారు. ఈ మధ్యకాలంలో కొన్ని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏ చదువు, ఉద్యోగం చేయని వారికి నెలకు నాలుగు వేల రూపాయలు వృద్ధాప్య పింఛన్లు ఇస్తున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## చేతివృత్తులకు ఆర్థిక సహాయం

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన పథకాలలో పీఎంవి స్వనిధి కూడాఒకటి. చిరువ్యాపారులకు ఇది కల్పవృక్షంలాగా ఉంటుంది. ఈబడ్జెట్‌లో కూడా దీనికి అధిక నిధులు కేటాయించడం చిన్నవ్యాపారులకుబాసటగా ఉంటున్నది. దేశంలో ఈ పథకంకింద ఇప్పటికే 6.8మిలియన్ల మంది విధి వ్యాపారులు ఈపథకం కింద లబ్ధిపొందుతున్నారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న ఇన్ ఫార్మల్ రంగం వారు చేతి వృత్తులు చేపట్టే వారికి ఆర్థిక సహాయం చేయ డం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఇక అంత మాత్రమే కాదు వీరికి జీవిత బీమా కూడా వర్తింప చేస్తే ఈ పథకం ఒక గేమ్ చేంజర్ అవుతుంది.

- భారత అవినాష్, జనగామ

## భారత రత్నగోల

బ్యాంకుల్లో కానీ పేరున్న మంచిసంస్థల్లోకానీ పెద్ద హోదాలో పనిచేస్తున్న వారు తమ పలుకుబడిని, పరపతిని ఉపయోగించి తమ వారసులకి ఉద్యోగం ఇప్పించుకోవటమనేది గతంలోబాగా జరుగుతుండేది. అవార్డుల విషయంలోనూ ఇప్పుడు అలానేజరుగుతోంది. దేశానికి ఎంతగొప్ప సేవ చేసినవారికి ఇచ్చే భారతరత్న అవార్డును ఇవ్వాలంటూ కొందరు చాలా ప్రయత్నం చేస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

## పరిష్కారం కాని కేసుల పరిస్థితి ఏమిటి?

తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన న్యాయ విచారణ కమిషన్‌విచారణ వలన ఏమైనా ప్రయోజనం ఆశించవచ్చా? ఇప్పటికే కల్తీ నెయ్యిపై జరిగిన దర్యాప్తు పరిస్థితి తెలియదు. అలాగే గతంలో పింక్‌డైమండ్ పోయిందని, దానిపై పలుఆరోపణలు చోటుచేసుకోవడం, పరువునష్టం దావా న్యాయస్థానం విచారణలో కొనసాగుతోంది? ఇవేకాకుండా టిటిడి నమోదు చేయించిన పలు కేసులు సంవత్సరాల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదు! మరి ఇలాంటి విచారణలు ఎవరిని మభ్య పెట్టడానికి? తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తులు, విచారణల స్థితి గతులతో ఓ శ్వేత పత్రం విడుదల చేయాలి. అలాగే వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారో కూడా ప్రజలకు చెప్పాలి! భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పాలక మండలి పూర్తి పారదర్శకంగా పని చేస్తేనే విలువ, గౌరవం పెరుగుతుంది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ప్రభుత్వ బడులను మెరుగుపరచాలి

ఇటీవల జరిగిన సర్వేలో పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ బడుల్లో కన్నాచాలా తక్కువ కనిపించింది. ప్రభుత్వపాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశాలు తక్కువగాఉన్నాయి. కారణాలెన్నో అయినా ప్రభుత్వం ప్రభుత్వ బడులను ఇంకా మెరుగు పరచాలి. ఇచ్చట రాయితీలున్న, బోధన,నాణ్యత, అజమాయిషీ ఇంకా పెరగాలి. బిడ్డల వయస్సు ప్రకారం అందరూ ప్రవేశానికి ప్రభుత్వ యంత్రాంగం, సామాజిక కార్యకర్తలకు పిలుపు నివ్వాలి. ఉత్తమ ప్రభుత్వ పాఠశాల్లో ఫలితాలను చెప్పాలి. మెరుగైన ఫలితాలు ఏ తరగతి గదిలో వారైనా కృషి ప్రధానం. మనం ఎన్నుకున్న ప్రభుత్వ ప్రయత్నాలకు మనసారా కృషి చేయాలి. వీలయితే ఖాళీ సీట్లు ఉన్నాయని పత్రిక ప్రకటన ఇవ్వొచ్చు.

-బొల్లోజు మెఘానాథం విశాఖపట్నం

## పేరు, ఫొటోలతో పనేంటి!

మాజీ ప్రధాన మంత్రి పేరుమీద పేదవారికి ఇండ్లు ఇవ్వకూడదట. బియ్యం, పప్పుదినుసులు చౌకగా లభించే రేషన్ దుకాణాల్లో ప్రస్తుత ప్రధాని ఫొటో ఉండి తీరాల్సిందేనట. లేదంటే మేం ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదని అంటున్నారు. ఇలా అంటున్న వారికి కావలసింది మోడీకి మంచి పేరు రావడం బిజెపికి ప్రచారం లభించడం అంతేకాని ప్రజలకు మంచి జరగటం వీరికి అవసరం లేదు. ఎవరి ఫొటోలు ఉంటే ఏంటటా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# అంతరిక్షంలో ఏం జరుగుతోంది?

## మన నావిగేషన్ ఉపగ్రహం పనిచేస్తుందా! కూలిపోతుందా?

### భూకేంద్రాల నుంచి అలుపెరగకుండా శ్రమిస్తున్న శాస్త్రవేత్తలు

### ఇప్పటికీ అసలు కక్ష్యను చేరని ఎన్‌విఎస్-2



రాకెట్ ప్రయోగానికి ముందు క్లీన్ రూంలో నావిగేషన్ ఉపగ్రహానికి తుది పరీక్షలు చేస్తున్న దృశ్యం (ఫైల్)

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** భారత నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్2 ఇస్రో శాస్త్రవేత్తలను కంటికి కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఉపగ్రహం ప్రస్తుతం అంతరిక్షంలో పరిభ్రమించకుండా ఒక్కచోటనే ఉండిపోయినట్లు తెలుస్తోంది. నావిగేషన్ సేవల కోసం శ్రీహరికోట నుంచి గత నెల 29న జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ద్వారా 2,250 కిలోల బరువు ఉన్న ఎన్‌విఎస్-02 ఉపగ్రహాన్ని ఇస్రో అంతరిక్షంలోకి చేర్చింది. సాధారణంగా నిర్దేశ కక్ష్యకు కొంచెం అటుఇటుగా వెళ్లినప్పటికీ ఉపగ్రహంలోని లామ్‌ను మండించి ఖచ్చితమైన కక్ష్యకు చేరుస్తారు. ఈ వ్యవస్థ ఒక్క జిఎస్ఎల్‌వి రాకెట్లోనే ఉంటుంది. భూమి నుంచి కనీసం 36 వేల కిలోమీటర్ల జిఎస్‌ఓ ఆర్బిట్‌లో ఉపగ్రహం పనిచేయాల్సి రావడంతో లిక్విడ్ అపోజి మోటార్ (లామ్)ను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం ఈ లామ్ పనిచేయడం లేదు. దీనితో ఉపగ్రహంలోని థ్రస్టర్లను మండించడానికి శాస్త్రవేత్తలు మరో ప్రయత్నం చేస్తున్నారు. బెంగళూరు సమీపంలోని హాసన్‌లో ఉన్న మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు అంతరిక్షంలోని ఉపగ్రహాన్ని నియంత్రించే కార్యక్రమంలో ఉన్నారు. వాస్తవానికి 29న ప్రయోగించిన 100వ రాకెట్ ఈ ఉపగ్రహాన్ని క్షేమంగానే విడిచిపెట్టింది. గత నెల 30న అందులో సాంకేతిక లోపం తలెత్తింది. మొదటిసారి రైజింగ్ ఆపరేషన్ చేయాలనుకున్నప్పుడే లోపం శాస్త్రవేత్తలు గమనించినట్లు సమాచారం. మళ్లీ ఈనెల 1న రెండోసారి రైజింగ్ ఆపరేషన్ సమయాన ఉపగ్రహం పనితీరు సక్రమంగా లేదని గుర్తించారు. ఆక్సిడైజర్ వీవల్‌కు అందిస్తే ఉపగ్రహం పూర్తిగా తమ అదుపులోకి వచ్చి అనుకున్న కక్ష్యకు చేరుస్తే మిగిలిన నావిగేషన్ ఉపగ్రహాలతో కలిసి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అయితే అది సాధ్యమేనా అనే అనుమానాలు లేకపోలేదు. ఒకవేళ ఉపగ్రహం అక్కడే కదలకుండా ఉంటే అంతరిక్షంలో ఏదయినా ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదని కొందరు అంటున్నారు. ఈ ఉపగ్రహాన్ని వేరే ఉపగ్రహాలు ఢీకొనడం వంటి సంఘటనలు జరిగే అవకాశాన్ని కాదనలేకపోతున్నారు. అలాకాకుండా ఉపగ్రహాన్ని క్రమేణా భూవాతావరణంలోకి తీసుకొచ్చి ప్రమాదం తప్పించవచ్చన్నదీ ఒక ప్రయత్నంగా ఉంది. అయితే ఎన్‌విఎస్02 నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటిదాకా కావాల్సిన సమాచారం రాబట్టుకోవడం మాత్రమే చేస్తున్నారు. థ్రస్టర్లను మండించలేకపోవడం, వృత్తాకార కక్ష్యకు ఉపగ్రహం చేరకపోవడం వలన కక్ష్యలో వచ్చే మార్పుల కారణంగా ఉపగ్రహం ముక్కలై మండిపోవడం జరుగుతుందన్నది ఒక వాదన. భవిష్యత్ తరం నావిక్ వ్యవస్థలో భాగంగా ఇస్రో ఇప్పటికే ఎన్‌విఎస్01ను ప్రయోగించి ఉంది. ఇది రెండవ ఉపగ్రహం. మరో మూడు ఇలాంటి ఉపగ్రహాలు ప్రయోగించి ఒక దానికొకటి సహకారంతో మన జిపిఎస్ సేవలు విస్తృతం చేయాలని శాస్త్రవేత్తలు నమ్మకం పెట్టుకొని దీన్ని ప్రయోగించారు. కనీసం రూ.300 కోట్లు వెచ్చించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఉపగ్రహం ఏదయినా అయితే మళ్లీ మరో నాలుగు ఉపగ్రహాలను రూపొందించాల్సిన అవసరం ఇస్రో శాస్త్రవేత్తలకు ఉంది. దానికి కొంత సమయాభావం పడుతుందని లెక్కలు వేస్తున్నారు. మొత్తంమీద పూర్తి స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ మనకు అందుబాటులోకి రావాలంటే ఈ ఉపగ్రహం పనితీరు మెరుగుపడాలని ప్రజలు కూడా ఆశిస్తున్నారు.



# విదేశీయులను వెంటనే పంపించేయండి

## అసోం ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమంగా రాష్ట్రంలోకి వచ్చిన విదేశీయులను వెంటనే పంపివేయకుండా నిర్బంధ కేంద్రాల్లో నిరవధికంగా ఉంచడంపై మండిపడింది. వారిని స్వస్థలాలకు పంపడానికి ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నారా అని ప్రశ్నించింది. నిర్బంధ కేంద్రాల్లో ఉంచిన 63 మందిని రెండు వారాల్లోగా పంపించేయాలని న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఎవరైనా దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవారని తెలిసినప్పుడు వారిని పంపివేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. నిర్బంధంలో ఉన్న విదేశీయులను వారి దేశాలకు పంపించమంటే వారి చిరునామా తెలియదని పేర్కొంటూ మీరు తరలింపు ప్రక్రియను ప్రారంభించడానికి నిరాకరిస్తున్నారు. అది మనం పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశంకాదు. అలాగే వారిని జీవితాంతం కేంద్రంలో ఉంచి పోషించలేం కదా వెంటనే వారిని వారి దేశాలకు తరలించండి. దానికి ఏమైనా ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా? అని సుప్రీంకోర్టుప్రశ్నించింది. అస్సాంలో ఉన్న అన్ని నిర్బంధ కేంద్రాల నుంచి ఇప్పటి వరకు ఎంత మందిని వారిదేశాలకు పంపించారన్న నివేదికను సమర్పించాలని ఆదేశించింది. అస్సాం సహా మరికొన్ని రాష్ట్రాల్లో అక్రమ వలసదారులు పెద్ద ఎత్తున పెరిగిపోతుండటంతో స్థానికుల్లో అభద్రతా భావం అధికమవుతోంది. తమ వనరులు పొరుగు దేశస్తుల పాలవుతున్నాయని తాము మైనారిటీలుగా మారే ముప్పుందని వారు వాపోతున్నారు. వలసదారుల్లో కొందరు మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ దేశభద్రతకు ముప్పుగానూ పరిణమిస్తున్నారు. ఈనేపథ్యంలో అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వారిని తమ దేశాలకు పంపడంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన అత్యున్నత న్యాయస్థానం పై విధంగా స్పందించింది.

# మైయిటీలను రెచ్చగొడుతున్న సిఎం బీరేన్‌సింగ్

## సుప్రీంలో కుకీ మానవహక్కుల సంస్థ పిటిషన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4:** మణిపూర్‌రాష్ట్రంలో జాతుల వైరాన్ని ముఖ్యమంత్రి బీరేన్‌సింగే రెచ్చగొడుతున్నారని దాఖలయిన పిటిషన్లపై విచారణకు ముందు సిఎఫ్ఎస్ఎల్ నివేదిక వచ్చిన తర్వాత నిర్ణయిస్తామని సుప్రీంకోర్టుప్రకటించింది. లీక్ అయిన ఆడియో టేపులను సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీకి పంపించామని, ఆ స్వరం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌దేనా అని నిర్ధారించిన తర్వాత పిటిషన్ల విచారణపై నిర్ణయానికి వస్తామని చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన బెంచ్ ప్రకటించింది. సిఎఫ్ఎస్ఎల్ నివేదిక ఆరువారాల్లోపు సీల్డ్ కవర్‌లో అందచేయాలని ఆదేశించింది. పిటిషన్ విచారణను మార్చి 24వ తేదీకి వాయిదా వేసింది. తదుపరి వాయిదాకు ముందు ఈ కేసును మళ్లీ లిస్టింగ్ చేసుకోవాలని అప్పటికి సిఎఫ్ఎస్ఎల్ నివేదిక అందుతుందని న్యాయమూర్తులు వెల్లడించారు. కుకీ ఆధ్వర్యంలోని మానవహక్కుల ట్రస్టు ఈ ఆడియో టేపులపై స్వతంత్ర విచారణ జరిపించాలనికోరుతూ పిటిషన్ దాఖలుచేసింది. విచారణలో భారత సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మణిపూర్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. పిటిషనర్ వేర్పాటువాద ఆలోచనలతో ప్రత్యేక సిద్ధాంతాలను అమలుచేసదిగా ఆతని వైఖరి ఉందని వాదించారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు నియమించిన జడ్జిల ప్యానెల్ కూడా ఇలాంటి సంఘటనలను ప్రస్తావిస్తూ ఆందోళన వ్యక్తం చేసింది. మణిపూర్‌లో ఈ రావణకాష్టం అలాగే కొనసాగేందుకు ఈ తెగలు కృషిచేస్తున్నాయని కలవరం వ్యక్తంచేసిన అంశాన్ని గుర్తు చేసారు. కోర్టుముందుంచిన ఆడియో టేపులపై సిఎఫ్ఎస్ఎల్ నివేదిక వచ్చాకగాని నిర్ణయానికి రాలేమని అన్నారు. న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ ఈ ఆడియో టేప్‌లను ఒక ప్రైవేటు ఫోరెన్సిక్ సైన్స్‌ల్యాబ్ ట్రూత్ ల్యాబ్స్ విశ్లేషించిందని 93శాతం ఈ స్వరం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు చెందినదిగానే వెల్లడించినట్లు గుర్తుచేసారు. ప్రభుత్వ సంస్థల నివేదిక కంటే ట్రూత్‌ల్యాబ్ నివేదిక హేతుబద్ధంగా ఉంటుందని ప్రశాంత్‌భూషణ్ చెప్పారు. కుకీ గ్రూప్ సంస్థ తన పిటిషన్‌లోకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని ఆడియో క్లిప్‌లపై సత్వర విచారణచేయాలని కోరింది. క్రైస్తవులు ఎక్కువగా ఉన్న కుకీలకు, హిందూత్వం ఎక్కువ తీసుకున్న మైయిటీ కులస్తులమధ్య జాతులవైరం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్‌యూనియన్ ఆఫ్ మణిపూర్ (ఆట్సుమ్) 2023 మే 3వ తేదీ నిర్వహించిన ర్యాలీ అనంతరం ఈ ఉద్రిక్తతలు చెలరేగాయి. 2023మేనెలనుంచి కూడా మణిపూర్‌లో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం పారా మిలిటరీ దళాలను పంపించి పరిస్థితిని అదుపు చేస్తున్నా ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

# రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైజరిగిన చర్చలప్రారంభంలో రాహుల్‌చేసిన ప్రసంగం సభాహక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు విజ్ఞప్తి చేసారు. రాహుల్‌గాంధీ పార్లమెంటులో స్వయంగా చైనీ దళాలు భారత గడ్డపై ఉన్నాయని ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు తీవ్రంగా స్పందిస్తూ రాహుల్ అబద్ధాలు వల్లెవేస్తున్నారంటూ పెద్దపెట్టున నినాదాలుచేసారు. రాహుల్ ప్రసంగంలో చరిత్రాత్మక అంశాలను విస్మరించారని, మన దేశాన్ని అపహాస్యం చేసారని, భారత గణతంత్ర వ్యవస్థను కించపరిచారంటూ దూబే తన లేఖలో స్పీకర్‌కు వివరించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే అంశంపై ప్రసంగించిన రాహుల్ తన ప్రసంగంలో కేంద్రంలోని ఎన్డీయే సర్కారు, ప్రధాని మోడీపై ధ్వజమెత్తారు. ఉత్పత్తిరంగాన్ని నిర్వీర్యం చేసారని, మేకిన్ ఇండియా కార్యాచరణ మంచిదే అయినా భారత్ వినియోగించుకోలేకపోయిందని, అందుకు బాధ్యత ప్రధాని మోడీదేనని అన్నారు. అంతేకాకుండా చైనా దళాలు భారత గడ్డపైకి ప్రవేశించడానికి కూడా ప్రధాని మోడీయే బాధ్యుడనితెలిపారు. కాంగ్రెస్ నాయకుడు బోగస్ వార్తలనుప్రచారంచేస్తున్నారని ఇలాంటి అసంబద్ధ వాదనలు, భావజాలం, భాషను ఇకపై వాడకూడదని గుర్తుచేస్తున్నామని మంత్రి కిరెన్ రిజిజు అన్నారు. ఆ తర్వాత స్పీకర్ ఓంబిర్లాను కలిసి గాంధీ వ్యాఖ్యలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసారు. అంతేకాకుండా బిజెపి ఎంపిలు గాంధీపై సభాహక్కుల నోటీస్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. సాక్ష్యాధారాలు చూపించకపోతే హక్కుల ఉల్లంఘననోటీస్ తప్పదని వారంటున్నారు. పార్లమెంటను తప్పుదోవ పట్టించేవిధంగా వ్యవహరించినసభ్యులపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు జారీచేసే హక్కు పార్టీ ఎంపిలకు ఉంటుంది. పార్లమెంటులో ప్రసంగిస్తూ రాహుల్ గాంధీ నిరుద్యోగం అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఉత్పత్తిరంగ ఉద్యోగాలను చైనాకు అప్పగించేసామని, చైనా దళాలు మనభూభాగంలోని 4వేల కిలోమీటర్ల లోపలికి చొచ్చుకువచ్చాయని ఆరోపించారు. మేకిన్‌ఇండియా విఫలం కావడంతోనే చైనా మన భూభాగంలోకి వచ్చేస్తోందని ఉత్పత్తిరంగానిక కూడా చైనాకు అప్పగిస్తున్నామని ఆయన ఆరోపించారు.



# నేడు మహాకుంభ మేళాకు ప్రధాని మోడీ

## త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 5న ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపిఎస్ అధికారి చెప్పినట్లు సమాచారం. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళతారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళతారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఢిల్లీ బయలుదేరుతారు అని సదరు సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోడీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ప్రధాని వెంట యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉండనున్నారట. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోడీ ప్రయాగరాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144యేళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.

# ట్రంప్ చర్యకు చైనా ప్రతిచర్య



## దిగుమతులపై సుంకాలు పెంచిన జిన్‌పింగ్

### భయాలు రేకెత్తిస్తోన్న ఇరు దేశాల వాణిజ్య యుద్ధం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధానికి చైనా నుంచి బలమైన ప్రతిస్పందన వచ్చింది. చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ కార్య నిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేయగా.. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే బొగ్గు, లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్‌లపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు చైనా ప్రకటించింది. చమురు, వ్యవసాయ పరికరాలపై ఆ టారిఫ్ 10 శాతం ఉంటుందని స్పష్టం చేసింది. టంగ్‌స్టన్ సంబంధిత పదార్థాల ఎగుమతులపై నియంత్రణ విధించింది. పివిహెచ్ కార్పొరేషన్, ఇల్యుమినా ఇంక్ వంటి అమెరికా సంస్థలను విశ్వసనీయత లేని వాటి జాబితాలో చేర్చింది.


ఇదేగాకుండా అనైతిక వ్యాపార పద్ధతులు అవలంబిస్తున్న అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం గూగుల్‌పైనా చైనా విచారణ జరపనుంది. ఈ రెండు పెద్ద దేశాలు ఒకదానిపై ఒకటి సుంకాలు విధించుకోవడంతో ట్రేడ్ వార్ భయాలు మొదలయ్యాయి. ఇప్పటికే చైనా కరెన్సీ యువాన్ విలువ పతనమైంది. ఆ ప్రభావం ఇతర దేశాల కరెన్సీలపైనా పడింది. ఆస్ట్రేలియా డాలర్, న్యూజిలాండ్ డాలర్ విలువలు పడిపోయాయి. ట్రంప్ సుంకాలు విధించడంపై ఇప్పటికే చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండపడింది. దాన్ని డబ్ల్యుటిఒలో సవాల్ చేస్తామని ప్రకటించింది. తమ దేశ ప్రయోజనాలు, హక్కులు కాపాడుకోవ డానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదరించకుండా, ఫెంటానిల్ వంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

తాజాగా సుంకాల రూపంలో కౌంటర్ ఇచ్చింది. ఇదిలా ఉంటే ముందు నుంచీ హెచ్చరిస్తున్నట్లుగానే తమ పొరుగుదేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున టారిఫ్ విధించారు.

అయితే ఈ రెండు దేశాల విషయంలో తర్వాత ట్రంప్ కాస్త ఉపశమనం కల్పించారు. ఇరు దేశాలల అధినేతలు అమెరికా సరిహద్దుల వెంట భద్రతను కట్టుదిట్టం చేస్తామని హామీ ఇవ్వడంతో టారిఫ్‌ల అమలును నెల రోజుల పాటు నిలిపివేశారు.

# తొక్కిసలాట పెద్ద సంఘట కాదు..అనుకోకుండా జరిగిన దుర్ఘటన

## అయోధ్య ఎంపి హేమమాలిని



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** మహాకుంభ్‌నగర్‌లో జరిగిన తొక్కిసలాట పెద్ద సంఘటన ఏమీ కాదని అనుకోకుండా జరిగిన సంఘటన అని దురదృష్టకరమని అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మహాకుంభ్‌మేళాకు భారీ ఏర్పాట్లు చేసారని ఇంత పెద్దఎత్తున జరిగిన ఆధ్యాత్మికమేళాలో ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, ఈ తొక్కిసలాట అనుకోకుండా జరిగిందని, దేశవిదేశాలనుంచి అనేకమంది వస్తున్నారని, లక్షలాదిగా వస్తున్న భక్తులను అదుపు చేయడం కూడా ఒకదశలో కష్టమే అవుతుందని అయోధ్య ఎంపి అన్నారు. ప్రతిపక్షసభ్యులు చేస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. వాస్తవంగా మృతులసంఖ్యను యుపి ప్రభుత్వం దాచిపెడుతుందన్న వాదనలపై ఆమె స్పందిస్తూ వాళ్లు ఏదనుకుంటూ అదే చెపుతుంటారని, తప్పుడు వార్తలు ప్రచారంచేయడం వారి నైజమని ఆమె విమర్శించారు. గతవారంలోనే హేమమాలిని త్రివేణి సంగమంలో పవిత్రస్నానం చేసారు. తనకు లభించిన అదృష్టమని, త్రివేణి సంగమంలోస్నానంచేయడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె అన్నారు. అయితే హేమమాలిని వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపి తారిక్ అన్వర్ స్పందించారు. యుపిలోని కతిహార్‌కు చెందిన ఈ ఎంపి హేమమాలినికి ఇలాంటి తొక్కిసలాటలపై అవగాహన లేదని అన్నారు. ఆమె మహాకుంభ్‌మేళకు వెళ్లినపుడు ఆమెకు విఐపి మర్యాదలు అందాయని, అధికారులు మొత్తం విఐపిల మర్యాదల్లో మునిగి తేలుతున్నారని, క్షేత్రస్థాయిలో సామాన్యుల బాధలు వారికి ఎలా తెలుస్తాయని అన్నారు. ఇదొక పెద్ద సంఘటన కానేకాదని ఆమె చెప్పడం బాధితులపట్ల ఆమెకున్న వైఖరిని స్పష్టం చేస్తుందని విమర్శించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మెమోరియల్‌కు స్థలం కేటాయించిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ డిసెంబర్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన స్మారకం ఏర్పాటుకోసం కేంద్రం భూమి కేటాయించిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్మారకం కోసం ఇచ్చిన స్థలం పక్కనే ఉన్న ఈ భూమిని సింగ్ కుటుంబ సభ్యులకు ఇచ్చిందని పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ కోసం సింగ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయనున్న ట్రస్ట్ కోసం ప్రభుత్వం వేచి చూస్తోందని మీడియా కథనాలు తెలిపాయి. ఒకసారి



అది ఏర్పాటైన తర్వాత ఆ స్థలాన్ని అప్పగించనుంది. అంతేకాకుండా నిర్మాణం నిమిత్తం రూ.25 లక్షలు ఇవ్వనుంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలోని రాష్ట్రీయ సమితి కాంప్లెక్స్‌లో ప్రణబ్‌ముఖర్జీ స్మారకం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఈ విషయాన్ని గత నెల ఆయన కుమార్తె శర్మిష్ట ముఖర్జీ ధృవీకరించారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఢిల్లీ సిఎం అతిశిపై పోలీసుల ఎఫ్ఐఆర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్దిగంటల్లో పోలింగ్‌ప్రారంభం అవుతున్న తరుణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ ఎమ్మెల్యే అతిషి మొర్లేనాపై పోలీసులు కేసునమోదు చేసారు. ఆమె కల్కాజీ అసెంబ్లీస్థానంనుంచి పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించారంటూ ఆమెపై ఢిల్లీపోలీసులు కేసునమోదు చేసారు. స్థానిక గోవింద్‌పూరి పోలీస్‌స్టేషన్‌లో ఢిల్లీసీఎం అతిశిపై పలు సెక్షన్లకింద కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తు సాగుతోందని పోలీస్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఫతేసింగ్ మార్గ్‌లో ఆప్ అభ్యర్థి అతిషి 50నుంచి 70 మంది మద్దతు దారులతోపాటు పది వాహనాలతో కనిపించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆప్రాంతాన్ని ఖాళీ చేయాలని పోలీసులు ఆదేశించారు. కానీ ఆ అధికారిని తన విధులు నిర్వర్తించకుండా అడ్డుకున్నారని పోలీసులు వాదిస్తున్నారు. మరోవైపు సీఎం అతిశి తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. బిజెపి అభ్యర్థిరమేష్ బిదూరితోపాటు వాళ్లకుటుంబ సభ్యులు బహిరంగంగా దాడులకు దిగుతున్నారని విమర్శించారు. వీరిపై ఎన్నికల సంగం ఎలాంటి చర్యలు చేపట్టదన్నారు. ఆ క్రమంలో ఎన్నికల కమిషన్‌పై ఆమె విమర్శలు గుప్పించారు.

# శీఘ్రంగా అణుబాంబు తయారీపై ఇరాన్ సైంటిస్టుల దృష్టి



**టెహ్రాన్, ఫిబ్రవరి 4:** ఇరాన్ ప్రభుత్వం అణుబాంబు తయారుచేయాలనుకోవాలనే దానిని సిద్ధం చేసేందుకు ఉన్న మార్గాలను అక్కడి శాస్త్రవేత్తలు రహస్య యత్నాలు మొదలుపెట్టారు. ఈ విషయాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టినట్లు ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రచురించింది. దేశ నాయకత్వం నుంచి అణుబాంబు తయారీకి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన వెంటనే అందుబాటులో ఉన్న యూరేనియం నిల్వలతో కొనిన నెలల్లోనే దానిని సిద్ధం చేసేలా ప్రణాళిక వేస్తున్నారు. ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని బైడెన్ అధికారంలో ఉన్నప్పుడే సేకరించారు. తాజాగా ఇప్పుడు ట్రంప్ కార్యవర్గంతో కూడా దీనిని పంచుకొన్నారు.

ఇటీవల సిరియా, పాలస్తీనా, లెబనాన్‌లో చోటు చేసుకొన్న పరిణామాలతో పశ్చిమాసియాలో ఇరాన్ పట్టు సడలిపోయింది. దానిని పరోక్ష బలగాలను ఇజ్రాయెల్, అమెరికా మద్దతుతో సిరియా తిరుగుబాటుదారులు అణచివేశారు. ఇజ్రాయెల్ క్షిపణి, వైమానిక దాడులతో ఆయుధ తయారీ సామర్థ్యం కూడా దెబ్బతిన్నది. మరోవైపు ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే ఇజ్రాయెల్‌లో నెతన్యాహును బలోపేతం చేశారు. ఇక ఇరాన్ కూడా బాంబుగ్రేడు యూరేనియంను ఉత్పత్తి చేసే దిశగా తన సంట్రిఫ్యూజ్ లో మార్పులు చేసి 60 శాతం వరకు శుద్ధి చేస్తోందని అంతర్జాతీయ అణుశక్తి చెబుతోంది. పౌర అణు అవసరాల కోసం ఏ దేశం కూడా ఆ స్థాయిలో యూరేనియంను శుద్ధి చేయదని చెబుతున్నారు. వాస్తవానికి ఒక అణుబాంబు తయారీకి 42 కిలోలు 90 శాతం శుద్ధి చేసిన యూరేనియం ఉంటే సరిపోతుంది. ప్రస్తుతం ఇరాన్ వద్ద 200 కిలోల మేరకు 60 శాతం శుద్ధి చేసిన యూరేనియం ఉంది. గత వారం ఇరాన్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ తమ అణు స్థావరాలపై దాడులు చేస్తే చాలా వేగంగా, బలంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇది ఆలౌట్ వార్‌కు దారి తీస్తుందని పేర్కొన్నారు.

## చిన్నారి మాటలకు ఫిదా అయిన మంత్రి..

# అంగన్‌వాడీ మెనూలో మార్పులు



**తిరువనంతపురం, ఫిబ్రవరి 4:** బుజ్జిబుజ్జి మాటలతో ఓ చిన్నారి చేసిన రిక్వెస్ట్ నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఇది కాస్త మంత్రి దృష్టికి చేరడంతో ఆమె స్పందించారు. దానిని ఆమె ఫేస్‌బుక్‌లో షేర్ చేశారు. అంగన్వాడీలో ఉప్మాకు బదులు బిర్యానీ, చికెన్ ఫ్రై కావాలి అని కేరళకు చెందిన శంకు అనే చిన్నారి తన తల్లిని అడుగుతున్న వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టింది. ఇంట్లో బిర్యానీ తింటూ పిల్లాడు ఈ కోరిక కోరాడు. ఆ ముద్దుముద్దు మాటలను తల్లి వీడియో తీసి, పోస్ట్ చేయడంతో అది వైరల్ అయింది. ఇది కాస్త మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి వీణా జార్జ్ దృష్టికి చేరింది. దానిని ఫేస్‌బుక్ ఖాతాలో పోస్టు చేశారు. ఇప్పుడు పెడుతున్న ఆహారాన్ని ఒకసారి పరిశీలిస్తాం. పోషకాహారం అందేలా ప్రస్తుతం వివిధ రకాల పదార్థాలను అందిస్తున్నాం. ఈ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ ద్వారా గుడ్లు, పాలు అందించే పథకం విజయవంతంగా అమలవుతోంది అని మంత్రి మాటాడారు. ఇక శంకు వీడియోను చూసి నెటిజన్లు ముచ్చటపడ్డారు. అంగన్వాడీ పిల్లలకు మరింత మెరుగైన ఆహారం అందించాలని కోరారు.

## టెక్సాస్ నుంచి వలసదారుల విమానం..

# స్వదేశానికి 205 మంది భారతీయులు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** అక్రమ వలసదారులపై అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ సాగుతోంది. ఈ క్రమంలో అమెరికాకు అక్రమంగా వలసవెళ్లిన భారతీయులను విమానంలో వెనక్కి తరలిస్తున్నారు. ఇప్పటికే ఓ విమానం భారత్‌కు బయల్దేరింది. అందులో 205 మంది భారతీయులు ఉన్నారని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆ విమానం పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చేరుకుంటుందని తెలుస్తోంది.

సి-17 యుఎస్ ఎయిర్‌క్రాఫ్ట్ వీరిని తరలిస్తోంది. భారత్‌కు చేరుకోవాడానికి 24 గంటలు పడుతుందని అంచనా. అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాలపై ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. త్వరలో ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారని తెలుస్తోంది. ఈ తరుణంలో అక్రమంగా వలస వెళ్లిన భారతీయుల తొలి విడత తరలింపు జరుగుతోంది.

# కులగణన సర్వేపై శాసన మండలిలో చర్చ

## ప్రకటన ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

### అనుమానాల నివృత్తికి అవకాశం ఇచ్చిన మండలి చైర్మన్



**హైదరాబాద్, ఫిబ్రవరి, 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేకంగా సమావేశమైన శాసనమండలిలో ప్రభుత్వం రెండు ప్రకటనలను ప్రవేశ పెట్టింది. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులసర్వే-2024పై అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలోని ప్రత్యేక వర్గాల ఉప ఉపవర్గీకరణపై డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌తో నియమించబడిన ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికపై ప్రకటనను ప్రభుత్వం తరపున మంగళవారం శాసన మండలిలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రకటన చేసిన నేపథ్యంలో రెండు అంశాలపై చర్చ లేకుండా కేవలం మండలి సభ్యులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మంగళవారం రాష్ట్ర శాసన సభతోపాటు శాసనమండలి ప్రత్యేకంగా సమావేశమైంది. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారభం కాగానే.. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రస్తుతం కేబినెట్ మీటింగ్ కొనసాగుతోంది.. కొంత సమయం ఇస్తే మీటింగ్ ముగిసిన తరువాత రెండు అంశాలపై ప్రభుత్వం ప్రకటన చేస్తుందని తెలిపారు. దీంతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 2.20 గంటలకు సభ ప్రారంభం కాగానే.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండలిలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో శాసన మండలిలో కేబినెట్ ఆమోదం తెలిపిన కులగణన నివేదిక రిపోర్టును ప్రవేశ పెట్టారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ప్రకటనపై సాధారణంగా చర్చ ఉండదని సభ్యులు కేవలం అనుమానాలను(క్లారిఫికేషన్స్) అడగాలని మండలి చైర్మన్ సూచించారు. ప్రతిపక్ష నేత మదుసూదనాచారి మాట్లాడుతూ బీసీ కులగణనపై సమగ్రంగా చర్చ జరగాలి.. అలాంటి చర్చ జరగాలంటే పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని కోరారు. నివేదిక కోసం రాష్ట్ర ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉందని విమర్శించారు. డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వెబ్‌సైట్‌లో నివేదిక ఉందని దానిపై స్పష్టం ఇవ్వాలని బండ ప్రకాష్ కోరారు.

ప్రభుత్వం ప్రకటించిన కులగణన వివరాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పడం లేదన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నివేదికను మండలిలో ప్రవేశపెట్టిన సందర్భంగా సభ్యుల ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమాధానమిచ్చారు. షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి విధానాల రూపకల్పన చేయడానికి ప్రభుత్వం కుటుంబ సర్వే సమాచారాన్ని ఉపయోగిస్తుందన్నారు. రాష్ట్రంలో మొత్తం బీసీల సంఖ్య 56. 33 శాతం అని సమగ్ర ఇంటింటి సర్వే ద్వారా తేలింది. ఈ సంఖ్యల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, బడ్జెట్లో కేటాయింపులకు సర్వే సమాచారాన్ని వినియోగిస్తామన్నారు. సర్వే సమాచారం ఆధారంగా సమగ్రత, పారదర్శకత ప్రాతిపదికగా నడిచే పాలనకు నూతన దశ ప్రారంభాన్ని ఈ సర్వే సూచిస్తుందన్నారు. ఈ సర్వే సమాచారం ఆధారంగా రాబోయే రోజుల్లో చాలా చేయబోతున్నామని.. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్ ఒక ఎక్స్‌రే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో 3.56 లక్షల మంది సర్వేలో పాల్గొనలేదని.. అందులో కేసీఆర్, కేటీఆర్, హరీష్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వారు ఉన్నారన్నారు. వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. టిఆర్ఎస్ నాయకులు సమగ్ర కుటుంబ సర్వే పేరిట ఒకేరోజు ఆరు గంటల్లో సర్వే పూర్తి చేశామని తెలిపారు. మీరు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఏం చేసుకున్నారో.. ఎవరికీ తెలియదు. మీరు అధికారంగా చేసి ఉంటే సభలో పెట్టలేదు బహిరంగంగా ప్రకటన చేయలేదు కాబట్టి అది అధికారిక డాక్యుమెంట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కులగణనపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సైంటిఫిక్ సర్వే జరగలేదు.. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటిది. సర్వే ఆధారంగా రాష్ట్ర వనరులు సంపదను అభివృద్ధికి కావలసిన విధంగా వినియోగిస్తాం. రాజకీయ, విద్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన వారిని గుర్తించి ఆ వర్గాల ప్రగతికి వినియోగిస్తాం.

బలహీన వర్గాలకు మేలు జరగాలన్న ఆలోచన ఉండదు కాబట్టి టిఆర్ఎస్ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై నమ్మకం ఉండదన్నారు. వివిధ ప్రజా సంఘాలు సామాజికవేత్తలు మేధావులు ఇతర భాగస్వాములు అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని సర్వే షెడ్యూల్ను రూపొందించాం. హౌస్ లిస్టింగ్ షెడ్యూల్, సర్వే షెడ్యూల్, ఎన్ని మరేటర్లకు మార్గదర్శకాలు జారీ చేశాం. సర్వే ఫారం లో మొత్తం 57 ప్రశ్నలు ఉండగా అదనపు, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 75 క్షేత్రస్థాయిలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల అంశాలకు సంబంధించిన సమాచారం సేకరించబడిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్‌గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశారు

ప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్‌కి ఎన్యూమరేటర్‌ను, ప్రతి పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షించడానికి ఒక సూపర్వైజర్‌ను నియమించామన్నారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించడం జరిగింది. 6 నవంబర్ 20 24న హౌస్ లిస్టింగ్ ప్రారంభమైంది

6 నవంబర్ నుంచి 8 నవంబర్ వరకు మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్. అసలైన సర్వే 9 నవంబర్ 24 నుంచి తెలంగాణ గవర్నర్ గారితో ప్రారంభమైంది. సర్వే మొత్తం 50 రోజుల్లో పూర్తయింది. సర్వే పూర్తయ్యే సమయానికి గ్రామీణ ప్రాంతంలో 66,99,62 నగర ప్రాంతంలో 45, 15, 532 కాగా మొత్తం సర్వే చేసిన కుటుంబాల సంఖ్య 1,12,15,1134 సర్వే నుంచి వచ్చిన ఫలితాలు రాష్ట్రంలో 3,54,77,554 మందిని సర్వే చేయడం జరిగింది.

ఎస్సీలో 61,84,3119 ఉండగా ఇది మొత్తంలో 17.43 శాతం. బిసి(ముస్లిం మైనారిటీలు మినహా) 1,64,09,179 ఉండగా ఇది మొత్తంలో 46.25 శాతం. ముస్లిం మైనార్టీలలో మొత్తం 44,57,012 ఉండగా ఇది మొత్తంలో 12.56 శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీలలో బీసీలుగా 35,76,588 ఉండగా ఇది మొత్తంలో 10.08 శాతంగా ఉంది.ముస్లిం మైనారిటీలలో ఓసీలు 8,80,424 ఉండగా ఇది మొత్తంలో 2.48 శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీలు మినహా ఓసీలు 47, 21, 115 ఉండగా ఇది మొత్తంలో 13.31 శాతంగా ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# రీ సర్వే చేయాలి

## చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు

### అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేకు సంబంధించి ఫార్మెట్‌ను మార్చి రీసర్వే చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ డిమాండ్ చేశారు. ఈ సర్వే వివరాలపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. శాసనసభలో మంగళవారం ప్రవేశపెట్టిన కుల గణన సర్వే నివేదికపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సర్వే కోసం 56 అంశాలను పరిగణలోకి తీసుకున్నారని, అది సరికాదన్నారు. ఈ ప్రొఫార్మాలో పలు అంశాలు ఉండడంతో చాలా మంది సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. హడావిడీగా కాకుండా ఈ అంశాలను తగ్గించి మళ్లీ ఫార్మాట్‌ను మార్చి రీ సర్వే చేయించాలని సూచించారు. ప్రభుత్వం కేవలం కుల గణన సర్వే నిర్వహించి అసెంబ్లీలో తీర్మానం చేస్తే సరిపోదన్నారు. ఈ సర్వే విషయంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాలని స్పష్టం చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బీసీలు వెనకబడి ఉన్నారన్నారు. ఎన్నో దశాబ్దాలుగా బీసీలు తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం చేయించిన కులగణన సర్వేపై కొన్ని వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నా యని పేర్కొన్నారు. గడిచిన పదిహేనేళ్లలో బీసీల జానాభా పెరగలేదని సర్వేలో వెల్లడించడం సరికాదని తప్పుపట్టారు. 2011 జనాభా లెక్క ల ప్రకారం 3.54 కోట్ల మంది ఉన్నారని, 14 ఏళ్లలో 14 లక్షల జనాభానే పెరిగినట్లు చూపించడంలో వాస్తవం ఉందా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏ కులం జనాభా ఎంత పెరిగిందో ప్రభుత్వం వెల్లడిం చాల్సిందేనన్నారు. దేశ, రాష్ట్రాభివృద్ధిలో వెనుకబడిన వర్గాలది కీలక పాత్ర అని తెలియచేశారు. ఎస్సీల జనాభా, ముస్లింల జనాభా తగ్గినట్లుగా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే చెప్తోందన్నారు. హైదరాబద్ నగరం పరిధిలో 30 శాతం మంది కూడా సర్వేలో పాల్గొనలేదని వెల్లడైనట్లు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో చాలా మంది తమ వివరాలు చెప్పలేదని స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఎదగాలని బీసీలు భావిస్తున్నా రని స్పష్టం చేశారు. జనాభా దామాషా మేరకు రాజకీయ న్యాయం జరగాలని బీసీ వర్గాలు భావిస్తున్నారన్నాయని చెప్పారు. కేవలం సర్వే చేయించి, ఆ నివేదికను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాల్సించి కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించినట్లు బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పిందేనన్నారు. సర్వే ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు.

# కులగణన ఉద్దేశం ఏమిటి?

### సిపిఐ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కులగణనపై అసెంబ్లీలో చర్చ పెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబంశివరావు అన్నారు. కులగణనపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడారు. కులగణన సర్వేపై అనేక అభ్యంతరాలు ఉన్నాయన్నారు. సర్వేను సభలో పెట్టారని, దీని ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలన్నారు. మూడు లక్షల కుటుంబాలు సర్వేలు పాల్గొనలేదన్నారు. ఒకపనిచేస్తే విమర్శలు వస్తాయని, సమాచారం దాస్తే ఎవరికేం ఉపయోగం తనకు తెలియదన్నారు. ప్రభుత్వంపై విమర్శల కంటే సూచనలు చేస్తే ఉత్తమం అన్నారు. కులగణన లిస్టులను గ్రామాలలో ఉంచి మిగిలిన వారి పేర్లు నమోదు చేయాలన్నారు. రీ సర్వే చేయాలంటే ఎప్పటికీ అవ్వదన్నారు. 2014 సర్వేను ఈ సర్వేతో పోల్చుకూడదన్నారు. ఒక్క రోజులో హడావుడిగా చేసిన సర్వేకు ఈ సర్వేకు చాలా తేడా ఉందన్నారు. సర్వేను సభలో ప్రవేశపెట్టారు. దీని ఉద్దేశ్యం ఏమిటన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచుతారా? లేదా ? పెంచితే ఎంత పెంచుతారో చెప్పాలన్నారు. ఈ సర్వే కాగితాలకే పరమితం అవుతుందా అన్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటొద్దని సుప్రించెప్పిందన్నారు. జడ్జిమెంట్‌కు లోబడే ప్రభుత్వం పనిచేస్తుందా అన్నారు. కామారెడ్డిలో 44శాతం పెంచుతామని హామి ఇచ్చారని, ఎంత పెంచినా ప్రాక్టికల్‌గా ఉండాలని, ఇక్కడ చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దన్నారు.

# జనవరిలో ఎసిబి కేసుల సంఖ్య 19

### లంచం సొమ్ము రూ.1.45 లక్షలు,

### అక్రమ ఆస్తులు రూ.65.50 లక్షల జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి, 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఈ యేడాది జనవరి నెలలో 19 ఎసిబి కేసులు నమోదయ్యాయి. ఇందులో పది కేసులు రెడ్ హ్యాండెడ్ ట్రాప్‌కు సంబంధించినవి కాగా ఒకటి ఆదాయానికి మించి ఆస్తులు కలిగినవి. మూడు కేసులు క్రిమినల్, అసభ్య ప్రవర్తన, మరో మూడు రెగ్యులర్ కేసులు, ఇంకో మూడు అక్రమాస్తులకు సంబంధించిన విచారణ కేసులు. ఈ సందర్భంగా ఆయా సర్కారీ విభాగాలకు చెందిన 14 మంది ఉద్యోగులు, ముగ్గురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పట్టుబడగా, వీరివద్ద నుంచి లక్షా 45 వేల రూపాయల లంచం తాలూకు సొమ్మును జప్తు చేశారు. గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి ఒక అధికారి వద్ద 65 లక్షల 50 వేల అక్రమాస్తులు పట్టుబడ్డాయి. కాగా సర్కారీ విభాగాల్లో అవినీతి గురించి ఎవరి వద్ద ఎలాంటి సమాచారం ఉన్నా 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎసిబి డిజి విజయ్‌కుమార్ తెలిపారు. దీంతోపాటు ఎసిబి విభాగా నికి సంబంధించి ఫేస్‌బుక్, ట్విటర్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# హైడ్రా విషయంలో వెనక్కి తగ్గేది లేదు

### పేదల ఇళ్లు కూల్చుతామంటే ఊరుకోను

### ఇప్పటికే తనపై 173 కేసులు ఉన్నాయన్న దానం నాగేందర్

### పార్టీ మార్పునకు సంబంధించి నోటీసులు అందలేదన్న ఎమ్మెల్యే

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నగరంలోని పేదల ఇళ్లను కూల్చివేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని,అధికారుల విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఖైరతా బాద్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత దానం నాగేందర్ అన్నారు. హైడ్రా అధికారుల విషయంలోనూ వెనక్కి తగ్గేదిలేదని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే తాను అధికారుల విషయంలో రాజీ పడలేదని అన్నారు. అవసరమైతే జైలుకు కూడా వెళ్తానని, ఇప్పటికే తనపై 173 కేసులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హైడ్రా ఆపరేషన్ విషయంలో దానం నాగేందర్ అసహనం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, తన ఇంట్లో వైఎస్ రాజశేఖరరెడ్డి, కెసిఆర్ ఫొటోలు ఉన్నాయని, వారి ఫొటోలు ఉంటే తప్పేమిటని ప్రశ్నించారు. నాయకుల విషయంలో ఎవరి అభిప్రాయం వారికి ఉంటుందన్నారు.

ీ పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కెసిఆర్ ఫొటో ఉండ టంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు పంపించిన విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా, ఇప్పటివరకు తనకు ఎలాంటి నోటీసులు రాలేదని ఆయన అన్నారు. నోటీసులు వచ్చాక స్పందిస్తానని తెలిపారు. 'పేదల ఇళ్లు కుల్చుతా అంటే ఊరుకోం. హైడ్రా విషయంలో కూడా వెనక్కి తగ్గేదిలేదు. నా ఇంట్లో వైఎస్సార్, కెసిఆర్ ఫొటో ఉంది. ఇంట్లో లీడర్ల ఫొటోలు ఉంటే తప్పేం టి? ఎవరి అభిమానం వాళ్లది' అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యానించారు.

ీఎలాంటి పబ్లిక్ నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారన్నారు. అధికారులు చేసే పనుల వల్ల ప్రజల మధ్య తాము తిరగలేకపోతున్నామని అన్నారు. పేదప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. ఆయన గతంలోనూ నగరంలో ఫుట్‌పాత్‌ల కూల్చివేతలపై అధికా రులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# నిజాం నిరంకుశత్వంపై పోరాడిన మగ్దూం మొయినుద్దీన్

### 117వ జయంతి వేడుకల్లో కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఆనాటి నిజాం నవాబు నిరంకుశత్వంపై మగ్దూం మొయినుద్దీన్ రాజీలేని పోరాటం చేశారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన నిర్మాణ దక్షకుడు, ఏఐటీయూసీ ఆనాటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా మూడు నాలుగు పర్యాయాలు పనిచేశారని గుర్తు చేశారు. మగ్దూం మొయినుద్దీన్ 117వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో కూనంనేని సాంబశివరావు మొయినుద్దీన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మొయినుద్దీన్ ఉన్నతమైన చదువులు చదివి గొప్ప కవిగా పేరుగాంచారని అన్నారు. నిజాం దుందుడుకు చర్యలు, దమనకాండకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. ముస్లింలంతా నిజాం ప్రభువు తాబేదారులనే చర్చ జరుగుతుంటే షేక్ బందగి, షోయబుల్లాఖాన్, మొయినుద్దీన్ వంటి అనేకమంది న్యాయం కోసం మతం, కులాన్ని పక్కనపెట్టి నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా, ప్రజల బాధలే లక్ష్యంగా అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వస్తే 1947 సెప్టెంబర్ 11న నిజాం నవాబు స్వతంత్ర రాజ్యాంగ ప్రకటించుకున్నాడని కూనంనేని గుర్తు చేశారు.1945 నుండి కమ్యూనిస్టులు పోరాటం చేసి సాధించిన భూములను పటేల్ సైన్యం కుమ్మక్కై భూములను లాక్కునే ప్రయత్నం చేయగా.. పటేల్ సైన్యం కమ్యూనిస్టులపై చేస్తున్న దాడులను తిప్పి కొట్టడానికి సాయుధ పోరాటమే శరణ్యమని 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ అధ్యక్షులు రావి నారాయణరెడ్డి, భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ ప్రాంత కార్యదర్శి బద్దం ఎల్లారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మగ్దం మొయినుద్దీన్‌లు ముగ్గురు సాయుధ పోరాటానికి పిలిపివ్వడం జరిగిందన్నారు.

# శాసనమండలి నుంచి బిఆర్ఎస్ వాకౌట్

### బిసి రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత

### ఇవ్వాలి: ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే నివేదికపై ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసనమండలి నుంచి వాకౌట్ చేసింది. శాసనమండలిలో ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై ప్రభుత్వం ప్రకటన చేసింది. అయితే ఈ నివేదికపై ప్రకటన కాకుండా చర్చకు అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. ప్రభుత్వం ప్రకటన జారీ చేస్తే దానిపై చర్చ ఉండదని.. కేవలం అనుమానాల నివృత్తి(క్లారిఫికేషన్స్) మాత్రమే ఉంటుందని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రకటనపై క్లారిఫికేషన్లు ఉంటే అడగాలని చైర్మన్ సూచించారు. ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వేపై కొండను తవ్వి ఎలుకను పట్టిందన్నారు. గతంలో బీఆర్ఎస్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలకి.. ఇప్పటి లెక్కలకి బీసీ జనాభా తగ్గిందనే అభిప్రాయం వ్యక్తం అవుతుందని అన్నారు. అందుకు మంత్రులు కలుగజేసుకొని గతంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తే వాటి వివరాలను గత బీఆర్ఎస్ ఎందుకు ప్రకటించలేదని.. ఎక్కడ దాచిపెట్టిందని ప్రశ్నించారు. వారు అప్పటి లెక్కలను బహిర్గతం చేసి ఉంటే.. ఇప్పటి లెక్కలతో పోల్చి చూసేవారమని ఉప ముఖ్యమంత్రి భట్టి సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందని భావించామని.. కానీ రెండు రోజుల క్రితం కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే.. ప్రకటన రూపంలో శాసనమండలిలో చెప్పడం ద్వారా ఉపయోగమేమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా? లేదా? అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. బీసీలను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతుందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే చేస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలన్నారు. ఇంతవరకు ఖచ్చితమైన డేటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదని.. 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయ న్నారు. అంతర్జాతీయంగా, జాతీయంగా 10 సంవత్సరాలలో సగటున 13.5 శాతం జనాభా పెరుగుతుందన్నది అంచనా అని.. ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా తగ్గినట్లు కేవలం ఓసీల జనాభానే పెరిగినట్టు కనిపిస్తుందన్నారు. అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం చర్చకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమయంలో చైర్మన్ చర్చకు అంగీకరించక పోవడంతో.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెల్‌లోకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాము సమగ్ర కుల గణన సర్వే నివేదికను వ్యతిరేకిస్తున్నామని.. అందుకు నిరసనగా వాకౌట్‌చేస్తున్నట్టు ప్రకటించి సభ నుంచి బయటికి వెళ్లిపోయారు.

# బిసిలకు అన్యాయం చేస్తే మరో ఉద్యమం తప్పదు



మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బీసీలకు ప్రభుత్వం అన్యాయం చేస్తే బీసీల ఐక్యంతో మరో అతిపెద్ద ఉద్యమం వస్తుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని అన్నారు. తెలంగాణ ఉద్యమం కన్నా తీవ్రంగా ఈ ఉద్యమం ఉండబోతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలు గమనిస్తున్నారని, బీసీల కోసం మరో ఉద్యమం రాబోతోందన్నారు. 1947 స్వతంత్ర ఉద్యమం, 1969 తెలంగాణ ఉద్యమం మనం చూడలేదని, కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం చూశామని, కానీ ఇప్పుడు బీసీలకు అన్యాయం జరిగితే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. శాసనసభ రూల్స్, ప్రోసిజర్స్ తుంగలో తొక్కారని, తెలంగాణ సమాజం న్యాయం కోసం, కామారెడ్డి డిక్లరేషన్ యధాతథంగా అమలు చేయడం కోసం తెలంగాణ సమాజం ఎదురుచూస్తుందన్నారు. స్పీకర్ శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అడిగిన వెంటనే సభ వాయిదా వేయడం ఖండిస్తున్నామన్నారు. స్పీకర్ సభను వాయిదా వేసే ముందు మమ్మల్ని అడగరా అని ప్రశ్నించారు. ప్రాధాన్యత గల అంశాలపై నాలుగు రోజులు చర్చ లేకుండా ఒక్క రోజులో ముగించడం ఏమిటన్నారు. నేను ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని, ఇంత బాధ్యతారహి తంగా, అన్యాయంగా, కుట్రపూరితంగా వ్యవహరించడం ఎప్పుడు చూడలేదన్నారు. సర్వేలో అనుమానాలు ఉన్నాయని, అవి నివృత్తి కావాలన్నారు. కుల గణన తప్పు అని మేము అంటున్నామని, కరెక్టు అని నిరూపించుకోవాలన్నారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ అని పిలిచి నిమిషం కూడా నడపక ముందు వాయిదా వేయడం అంటే అవ మానించినట్లే అన్నారు.

### ఒక్క మాట మాట్లాడకుంటా వాయిదా : వేముల ప్రశాంత్‌రెడ్డి

అసెంబ్లీ ప్రారంభం కాగానే ఒక్క మాట కూడా మాట్లాడకుండానే వాయి దా వేశారని, శాసన సభ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చేశారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపీ చరిత్రలో కూడా ఇలా జరగలేదని, సభలో ఒక్క మాట కూడా చెప్పకుండా వాయిదా వేశారన్నారు. ఒక్క మంత్రి కూడా శాసన సభలో లేరని, ఇది శాసనసభను అవమాన పరచడం కాదా అన్నారు.

### కాంగ్రెస్ బిసిలకు ఇచ్చే గౌరవం ఇదేనా?: గంగుల కమలాకర్

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చే గౌరవం ఇదేనా ? బీసీ గణనపై చర్చ అని అసెంబ్లీకి 11 గంటలకు పిలిచి వాయిదా ఎందుకు వేశారని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రశ్నించారు. బీసీలను రమ్మని సభ వాయిదా వేశారని, ఇదా మీరు బీసీలకు ఇచ్చే గౌరవమన్నారు. కేబినెట్ చర్చ లేకుండా, అప్రూవల్ లేకుండా ఇదేం పద్ధతని, ఏం చేసే ఉద్దేశ్యంతో మీరు ఇలా చేస్తున్నారని మండిపడ్డారు.



### బిసిలపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బిసిలపై బీఆర్ఎస్‌మొసలి కన్నీరు కారుస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. గతంలో ఒక్కరోజు సర్వే చేసి నివేదిక బయట పెట్టని ఈ పార్టీ ఈరోజు బీసీ కుల గణనపై మాట్లాడుతుందన్నారు. స్పీకర్ అనుమతితో సభ వాయిదా పడిందన్నారు. స్థానిక సంస్థల్లో 34శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లు 29శాతానికి తగ్గించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దన్నా రు. ఆ రోజు బీసీలపై మీకున్న చిత్తశుద్ధి ఏ మైందనిప్రశ్నించారు.

### దేశ చరిత్రలో గుర్తు ఉండిపోయే రోజు : బీర్ల ఐలయ్య

50 రోజుల్లో కులగణన దేశచరిత్రలో ఎన్నడూ జరగలేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గంగుల కమలాకర్‌కు బీసీ కుల గణనపై మాట్లాడే హక్కు లేదని, మీరు గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు ఫాంహౌస్‌లో దాచి పెట్టారని విమర్శించారు.

### తెలంగాణ రోల్ మోడల్: ప్రభుత్వ విప్ రాంచంద్రానాయక్

దేశ చరిత్రలో తెలంగాణ ఒక రోల్ మోడల్, కేవలం 50 రోజుల్లో కుల గణన పూర్తి చేశామని ప్రభుత్వ విప్ రాంచంద్రానాయక్ అన్నారు. సభాపతి అందరికీ మాట్లాడే అవకాశం ఇస్తామని అన్న కూడా రాజకీయ అవివేకంతో బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడుతున్నారన్నారు.

## మీడియా పాయింట్

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి దగ్గర తయారు చేసిన స్క్రిప్ట్ మీలాగా మేము చదవడం లేదని దేవరకద్ర ఎమ్మెల్యే చధుసూదన్ రెడ్డి అన్నారు. ఫాం హౌస్‌లో నలుగురు కూర్చొని బిల్లులు అసెంబ్లీలో పెట్టే సాంప్రదాయం మాది కాదన్నారు. ఇప్పుడు అంతా ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందని, ఇది హరీశ్‌రావు గుర్తించాలన్నారు.

### ప్రభుత్వ తీరు బాగాలేదు: ఎమ్మెల్యే పాయల్ శంకర్

శాసనసభలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాగాలేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



అన్నారు.బిజెపి ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, రాకేష్ రెడ్డి, రామారావు పవార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ మేము హుటాహుటిన నియోజకవర్గం నుండి వస్తే సభ ప్రారంభించిన వెంటనే వాయిదా వేయడం భాదాకరన్నారు. వారికి సమస్యల పై చర్చించే ఆలోచన లేనట్లు ఉందని, కేబినెట్ మీటింగ్ కూడా ఒకే రోజు పెట్టాల్సిన అవసరం ఏముందన్నారు. మేము ప్రజా సమస్యలపై మాట్లాడితే ప్రజాసమయం దుర్వినియోగం అంటారని, మరి ఈ రోజు వారు చేసిందేమిటని ప్రశ్నించారు.



ప్రజావాణిలో దరఖాస్తుదారుల సమస్యలు వింటున్న డా.జి.చిన్నారెడ్డి

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 7,142

**హైదరాబాద్ (బేగంపేట) ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 7,142 దరఖాస్తులు అందాయి. ఇందులో అధిక శాతం ఇందిరమ్మ ఇళ్ల కోసం 4,860 దరఖాస్తులు వచ్చాయి. పౌర సరఫరాల శాఖకు సంబంధించి 1,861, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 175, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 46 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి ఒక దరఖాస్తు అందినట్లు అధికారులు తెలియజేసారు. ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు.


మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో భేటీ అయిన బిఆర్ఎస్ మాజీ మంత్రి కెటిఆర్, పార్టీ ఎమ్మెల్యేలు

# ఎస్సీ వర్గీకరణ నివేదికకు శాసన మండలి ఆమోదం

## మండలిలో ఏకసభ్య కమిషన్ నివేదికను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదికను శాసనమండలి ఆమోదించింది. మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశాల్లో ఈ నివేదికను ప్రభుత్వం ప్రవేశ పెట్టగా ఎవరూ నివేదికపై అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంతో నివేదికను సభ ఆమోదించినట్టయింది. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ)లోని ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణ కోసం ప్రభుత్వం నియమించిన డాక్టర్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు అనుగుణంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందులో భాగంగా.. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌తో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ సోమవారం మధ్యాహ్నం కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి నివేదికను అందజేసింది. అనంతరం దీనిపై మంత్రివర్గంలో చర్చించి మంగళవారం ఉదయం ఆమోదించారు. మంత్రివర్గం ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికకు ఆమోదం తెలిపిన అనంతరం.. నివేదికను మధ్యాహ్నం తెలంగాణ శాసన మండలిలో ప్రవేశ పెట్టారు. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం తరపున భట్టి ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణ కమిషన్ ప్రతిపాదనల్లో ప్రధానంగా .. 3 గ్రూపులుగా ఎస్సీలను వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను గుర్తించిన వర్గీకరణ కమిషన్ ఎస్సీ కులాలను గ్రూప్ 1, 2, 3గా వర్గీకరించాలని సిఫారసు చేసింది. గ్రూప్1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ సిఫారసు చేసింది. గ్రూప్1లో ఉన్న 15 ఎస్సీ ఉపకులాల జనాభా 3.288 శాతంగా ఉన్నట్టు ప్రకటించింది. గ్రూప్2లో 18 ఉపకులాలకు 9 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సిఫారసు చేసింది. ఈ గ్రూప్2లోని 18 ఉపకులాల జనాభా 62.748 శాతంగా ఉంది. ఇక గ్రూప్3లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్ సిఫారసు చేసింది. గ్రూప్3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా 33.963 శాతం ఉన్నట్టు ప్రకటించింది. ఉద్యోగ ఖాళీలను క్రమబద్ధంగా, సమాన పద్ధతిలో భర్తీ చేయడానికి కమిషన్ ప్రిఫరెన్షియల్ మోడల్‌ను ప్రతిపాదించింది. గ్రూప్-1లో నోటిఫై చేయబడిన భర్తీ చేయని ఖాళీలను తదుపరి ప్రాధాన్యత గ్రూప్ అంటే గ్రూప్-2 ద్వారా భర్తీ చేయాలి. గ్రూప్-2లో భర్తీకాని వాటిని గ్రూప్-3 ద్వారా భర్తీ చేయాలి. అన్ని గ్రూపుల్లో తగిన అభ్యర్థులు అందుబాటులో లేకపోతే భర్తీ చేయని ఖాళీలను క్యారీ ఫార్వర్డ్ చేయాలని కమిషన్ సిఫారసు చేసంది. ఎస్సీ కులాలకు రోస్టర్ పాయింట్లను సిఫారసు చేసింది. గ్రూప్-1కి 7, గ్రూప్-2కి 2, 16, 27, 47, 52, 66, 72, 87, 97.. గ్రూప్-3కి 22, 41, 62, 77, 91 పాయింట్లను ప్రతిపాదించింది. 4వ ప్రతిపాదనగా క్రీమీలేయర్‌ను ప్రవేశ పెట్టాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్‌పీ ఛైర్మన్లు, మేయర్లు తదితర ప్రజా ప్రతినిధులతో పాటు గ్రూప్-1 సర్వీసుల్లో ఉన్న వారిని క్రీమీలేయర్‌గా పరిగణించాలని కమిషన్ సిఫారసు చేసింది. ఈ వ్యక్తుల రెండోతరం రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందకుండా మినహాయించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించింది. అయితే ఏకసభ్య కమిషన్ ప్రతిపాదించిన నాలుగు ప్రతిపాదనల్లో మూడింటిని ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల పరిధి నుంచి క్రీమీలేయర్‌ను మినహాయించడానికి సంబంధించిన సిఫారసును తిరస్కరించిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసన మండలిలో ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన నివేదికపై అందరూ ఆమోదం తెలిపారు. అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు.

## బలహీనవర్గాల మార్పునకు నాంది

### బిసి డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాలకు కుల గణన సర్వే రోడ్‌మ్యాప్ లాంటిదని బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బలహీన వర్గాల శకం నేటి నుంచి ప్రారంభ మైందన్నారు. భవిష్యత్‌లో వారి అభ్యున్నతి కోసం పాటుపడు తామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన నివేదిక ఈ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తుందని వెల్లడించారు. శాసనస సభలో మంగళవారం కుల గణన సర్వే నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా జరిగిన చర్చలో మాట్లాడుతూ బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉందన్నారు. 1931 నుండి సరైన నివేదికలు లేవన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే నివేదిక మంగళవారం అసెంబ్లీకి వచ్చిందన్నారు. బలహీన వర్గాలకు న్యాయం చేసేందుకు సేకవరించిన సమాచారానికి సంబంధించి ఇంకా ఏమైనా సర్వే చేయాల్సి ఉంటే మరిన్ని సలహాలు, సూచనలు ఇవ్వాలని సభ్యులను కోరారు. ప్రతిపక్షాఉ ప్రతీదాన్ని రాజకీయం చేయొద్దని హితవు పలికారు. కుటుంబ సర్వే, రిజర్వేషన్లు ఇది బలహీన వర్గాల ఆకాంక్ష అని పేర్కొన్నారు. తెలంగాణ బలహీన వర్గాల నాయకత్వం ప్రతీ జిల్లాల్లో ఇవాళ స్వేచ్ఛగా, ఆకాంక్షను సంఘాలు, మేథావులు వెలిబుచ్చాల్సిన అవసరం ఉందన్నారు. చాలాకాలంగా కుల గణన కోసం డిమాండ్ చేస్తున్న వారి ఆకాం క్ష నెరవేరిం దన్నా రు. జనాభా సమాచారాన్ని తీసుకొని భవిష్యత్‌లో ఆయావర్గాలకు ఎలాంటి న్యాయం చేయాలో చేస్తామన్నారు. బలహీన వర్గాల తరఫున గొంతెత్తి వారికి న్యాయం చేయాలని చెప్పే ప్రతి రాజకీయ పార్టీ స్వాగతించి భవిష్యత్ ప్రణాళికలకు సలహాలు ఇచ్చి దీన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు. నివేదికపై చర్చించి సూచనలు ఇచ్చి రోడ్‌మ్యాప్‌ను నిర్ణయిస్తే భవిష్యత్‌లో అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.

## కమిషన్ ఇచ్చిన నివేదికను సభలో పెట్టాలి?

### ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవాం**కులగణన సర్వేను సభలో ప్రవేశపెట్టాలని, అదేవిధంగా పబ్లిక్ కమిషన్ ఇచ్చిన నివేదికను సైతం సభలో పెట్టాలని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. కులగణనలో భాగంగా అక్బరుద్దిన్ ఓవైసి మాట్లాడుతూ పబ్లిక్ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో చర్చకు ఎందుకు పెట్టడం లేదని ఈ సందర్భంగా ఒవైసీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమగ్ర కుటుంబ సర్వే కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదని గుర్తు చేస్తూ.. కేవలం ప్రకటనలతో ప్రయోజనం ఉండదదన్నారు. అన్ని కులాలు, వర్గాలలో పేద వాళ్లు ఉన్నారన్నారు. అయితే మనమందరం భారతీయులం అన్నారు. కులగణన విషయంలో ప్రభుత్వంలో క్లారిటీ లేదన్నారు.


బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఒబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్‌గౌడ్

## స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఏమయ్యాయి?

### బిజెపి ఒబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికి సంవత్సరం గడిచినా అమలుకు నోచుకోలేదని బిజెపి ఒబిసి మోర్చా అధ్యక్షులు ఆనందం కుమార్‌గౌడ్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వేతో బిసిలకు న్యాయం జరుగుతుందని ఆశించారు. కానీ అనుకున్నదొకటి.. అయిందొక్కటి..! కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోయి బిసిల సంఖ్యను తగ్గించి చూపించిందన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగావకాశాలను దెబ్బతీసేందుకే బిసి కులగణన సర్వే ద్వారా సంఖ్యను తక్కువ చేసి చూపించిందన్నారు. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. దేశంలో బిసిలు 50 శాతం పైగా ఉన్నారన్నారు. రెండు నెలల పాటు కులగణన సర్వే చేసి రిపోర్టును అసెంబ్లీలో విడుదల చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో 3 కోట్ల 70 లక్షల మంది జనాభా ఉండగా.. బిసిల జనాభా కోటి 64 లక్షల 9 వేలు ఉన్నట్లు చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 3 కోట్ల 52 లక్షల మంది ఉన్నారని, 2014 సమగ్ర సర్వేలో బిసిల జనాభా లెక్కలు తప్పంటూ ప్రకటించారు. 10 శాతం ఉన్న ఓసిల జనాభా 15.89 లక్షలు పెరిగింది. ఇది ఎలా సాధ్యం? అసెంబ్లీలో బిసి కులగణన పై మా బిజెపి శాసనసభ్యులు పాయల్ శంకర్ గారిని మాట్లడనీయకుండా కాంగ్రెస్ మంత్రులు అడ్డుపడ్డారు. వారి మిత్రపక్షం ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు మాత్రం నోరు మెదపలేదన్నారు. కేవలం కులగణనతో కాంగ్రెస్ పార్టీ దేశంలో రాజకీయంగా లబ్ధి పొందాలనే ఆలోచన తప్పితే బిసిలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి వారికి లేదు.

## తొలిసారి కులగణన సర్వే నిర్వహించి చరిత్ర సృష్టించాం

### 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో బిఆర్ఎస్ వాళ్లే చెప్పాలి

### అసెంబ్లీలో మీడియాతో చిట్‌చాట్ చేసిన సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** దేశంలోనే మొదటిసారి కులగణన సర్వే నిర్వహించి చరిత్ర సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించినట్లు సీఎం తెలిపారు. అసెంబ్లీలోని లాబీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధిలేదని, వారిని పరిగణనలోకి తీసుకోవడంలేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా అన్నారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు, 17.5 శాతం ఎస్సీలు మొత్తం 73.5 శాతం ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమవుతాయని, ప్రధానిపై కూడా ఒత్తిడి పెరుగుతుందని సీఎం పేర్కొన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నామన్నారు. సభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ భవిష్యత్‌లో ఎపుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్ అవుతుందని వివరించారు. అసెంబ్లీలో 88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చామని 33 శాతం సీట్లు ఇచ్చామని వివరించారు. కోర్టు ఇచ్చిన క్రీమి లేయర్‌ను తిరస్కరిం చామన్నారు. బీసీ రిజర్వే షన్లపై కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ వేసినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాని వారు అసెంబ్లీ టైం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

కొందరు ఉప ఎన్నికల గురించి మాట్లాడు తున్నారు, సిరిసిల్లలో కేటీఆర్ సూసైడ్ చేసుకుం టాడేమోనని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎక్కడ ఉందో కూడా తెలియదన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేసారు? ఎలా చేసారు? ఆ రిపోర్ట్ ఎక్కడ పెట్టారో ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. తాము ఎన్నికల కోసం కులగణన చేయలేదుని, అభివృద్ధి ఫలాలు అందించడం కోసమే వారి తాపత్రయం అంతా అని సీఎం వివరించారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ మేమే చేశాం, 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలి బిఆర్ఎస్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. తాము చేపట్టిన తెలంగాణలో కలగణన రాబోయే రోజుల్లో పలు రాష్ట్రాలకు రిఫరెన్స్‌గా మారనుందని సిఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూముల వివరాలు అడిగితే కెసిఆర్, కెటిఆర్‌కు భయమెందుకు?

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** అసెంబ్లీలో కులగణన చర్చ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం ఇంటింటి సర్వే చేస్తే కొందరు ప్రముఖులు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొనని వారు ఎవరెవరో వారి పేర్లను బయటపెట్టారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తన్నీరు హరీష్ రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదని అన్నారు. ఇదే విషయంపై పలువురిని అడిగితే నువ్వు ఇచ్చిన సర్వేలో ఐదో పేజీలో భూమి వివరాలు అడిగాం. ఒక్క దెబ్బకు ఎవరూ సమాచారం ఇవ్వలేద్దు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడు కోట్ల 54 లక్షల మంది సర్వేలో పాల్గొంటే ఇక్కడున్న ఎమ్మెల్యేలు, మంత్రులంతా వివరాలు ఇచ్చారని తెలిపారు. కానీ భూముల వివరాలు అడిగినందుకే కొందరు సర్వేలో పాల్గొనకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంత ముఖ్యమైన చర్చలో తప్పుడు నివేదకలు తీసుకువచ్చి రచ్చ చేస్తున్నారని మండిపడ్డారు. మేము చెప్పిన ప్రకారం 15 శాతం ఓసీలు ఉంటే, ఓసీలు 21శాతం అంటూ తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 51 శాతం అని.. మేం చేసిన సర్వే ప్రకారం బీసీ జనాభా 56 శాతంగా ఉందన్నారు. సర్వేపై అపోహాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పాయల్ శంకర్ అపోహాలు సృష్టించేలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. 1930 నుంచి ప్రతీ పది సంవత్సరాలకు జనాభా లెక్కలు చేశారని తెలిపారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యత స్వీకరించాక ఈరోజు వరకు జనాభా లెక్కలు చేయడం లేదని అన్నారు. బలహీన వర్గాలకు వారి హక్కులు ఇవ్వడం బీజేపీ ఇష్టం లేని కారణంగా జనాభా లెక్కలు చేయడం లేదని విమర్శించారు. స్వాతంత్రం వచ్చాక 70 సంవత్సరాలు కొనసాగిన జనాభా లెక్కల ప్రక్రియ మోదీ ప్రధాని అయ్యాక ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. 2024లో చేపట్టిన ఈ లెక్కలే.. అధికారిక లెక్కలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారికంగా సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజాప్రతినిధులుగా ఉండే పక్కదారి పట్టించి... వివరాలు ఇవ్వకుండా సభలో తప్పుడు లెక్కలు చూపుతున్నారని మండిపడ్డారు. సర్వలో పాల్గొనని ఎమ్మెల్యేలు సర్వేలో పాల్గొని వివరాలు ఇవ్వాలన్నారు. ఇన్ని సంవత్సరాలు ఆలస్య మైనప్పటికీ ఇప్పటికైనా బలహీన వర్గాల కోసం పనిచేద్దామని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన పిసిసి చీఫ్, మంత్రులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ అమలుకు సంబంధించి అసెంబ్లీలో ఆమోదం పొందడంపై మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య రాజకీయ, కుల సర్వే-2024 తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహ, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా కులగణన అమలు చేయాలి

### కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** దేశంలోని వివిధ కులాల సంబంధిత స్థితిగతులను అర్థం చేసుకోవడానికి, తెలంగాణలో నిర్వహించిన విధంగానే దేశవ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ కుల సర్వేను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేసింది. తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వే ను నిర్వహిం చిందని తీర్మానంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సర్వే రాష్ట్రం లోని వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ స్థితిగతులను వెలుగులోకి తెచ్చిందన్నారు.

## చంద్రుడిపై అన్వేషణకు దూసుకెళుతున్న డ్రాగన్



**బీజింగ్, ఫిబ్రవరి 4:** చంద్రుడిపై అన్వేషణ రేసులో చైనా దూసుకెళు తోందని, అక్కడ దక్షిణధృవంపైకి నీటి అన్వేషణకోసం స్మార్ట్‌రోబోటిక్ ఫ్లయర్ టిటెక్టర్‌ను పంపించేందుకు ఏర్పాట్లుచేస్తోంది. బీజింగ్‌కు చెందిన లూనార్ మిషన్‌లు భవిష్యత్తులో అక్కడ రీసెర్చి స్టేషన్ ఏర్పాటు చేయడం కోసం అవసరమైన క్షేత్రస్థాయి సమాచారం సేకరిస్తున్నారు. 2026లో చేపట్టనున్న ఛాంగే-7 మిషన్‌లో ఈ ఫ్లయింగ్ రోబో డిటెక్టర్‌తో భాగం అవుతుంది. దీనితోపాటు ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌ను పంపించనున్నది. ఈ యాత్రలో జాబిల్లిపై గడ్డకట్టిన మంచు, అదిగ్రపయాణించిన మార్గాలను స్పష్టంగా గుర్తించడమే లక్ష్యం. ఇక ఈ మిషన్ దక్షిణధృవంపై లాండ్‌కావడం దాని సామర్థ్యం తెలియజేస్తుంది. ప్రాజెక్టు డిప్యూటీ చీఫ్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్న టాంగ్ యూహువా మాట్లాడుతూ చంద్రుడిపై గడ్డకట్టిన నీటిని విజయవంతంగా గుర్తించగలిగితే భూమిపైనుంచి అక్కడినీటిని తరలించాల్సిన సమయం ఖరీదు గణనీయంగా తగ్గిస్తుంది. మానవ స్థావరాన్ని అక్కడ ఏర్పాటుచేసే వీలుంటుంది. చంద్రుడితర్వాత అంగారకుడిపై అన్వేషనను సులువుచేస్తుంది. ఇక స్మార్ట్‌రోబో కఠినమైన ప్రదేశాలవద్దకూడా ల్యాండ్‌కాగలదు. మనిషి ఎత్తయిన ప్రదేశంనుంచి దూకితే ఎలా కాళ్లను కొంచెం మడతపెడతారో ఇదికూడా అలాగే చేస్తుందని తెలిపారు. చీఫ్ డిజైనర్ వూ వెరెన్ మాట్లాడుతూ ఛాంగే-7 భారీ సవాళ్లను ఎదుర్కొంటున్నదని అన్నారు. అది మైనస్ 100 డిగ్రీలపరిస్థితిలోకూడా తట్టుకునేలా తయారుచేసారన్నారు. ఇక ఫ్లయింగ్‌రోబో ఒక్కసారి గాల్లోకి ఎగిరితే డజన్లకొద్దీ మైళ్లు ప్రయా ణించగలదని సౌత్‌చైనా మార్నింగ్‌పోస్టు కథనంలో వెల్లడించింది ఎగుడు దిగుడు ప్రదేశాలపై కూడా ఇది నడిచేందుకు వీలుగా పలుకాళ్లు అమ ర్చారు. దీనితో నాలుగు ఇంధన ట్యాంకులున్నాయి. చిన్న థ్రస్టర్లను కూడా అమర్చారు. దీనితో టేకాఫ్ ల్యాండింగ్ సులువుగా జరుగుతాయి. ఇప్పటికే చైనా సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. దానిలోకి వ్యోమగాములను పంపి ప్రయోగాలుకూడా చేపట్టింది.

## సకలమ్మ మరణవార్తతో దిగ్భ్రాంతి చెందా

### కెసిఆర్‌కు సంతాప సందేశాన్ని పంపిన ప్రధాని నరేంద్ర మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు అక్క సకలమ్మ ఇటీవల కన్నుమూశారు. మంగళవారం ఆమె దశ దిశ కర్మ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కు ప్రధాని మోదీ సంతాప సందేశాన్ని పంపారు. ఈ మేరకు కేసీఆర్‌కు లేఖ రాశారు. అక్క మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్‌కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. సకలమ్మ మరణవార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని చెప్పారు. ఈ ఘటన తనను బాధకు గురి చేసిందని తెలిపారు. ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు.

సకలమ్మ అనురాగశీలి, మానవీయ దయా గుణాలు కలిగిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. ఆమె మానవతా విలువలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. కుటుంబ సభ్యులకు ఆమె అందించిన విలువలు, మార్గదర్శనం ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతున్నానని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఈ విషాద క్షణాలను అధిగమించే శక్తి, సహనాన్ని కుటుంబసభ్యులు పొందాలని లేఖలో పేర్కొన్నారు


THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
Regd. Office: Kothagudem- 507101, Telangana

E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services / Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in - or- https://scclmines.com

NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).

EST24O0117 - Procurement of Metal fan blade for Condensor of Package Air conditioners at STPP, Jaipur, Mancherial, Telangana -11.02.2025 -12.01 PM. GM (E&M), STPP

E0624O0358 - Procurement of 7 Nos. of 6.4 Cu.M (not less than 6.0 Cu.M bucket capacity) Front End Loaders along with Spare Parts and Service Supervision under cost cap contract for a period of 09 years or 40,000 Hours whichever is earlier from the date of commissioning - 13.02.2025 - 17:00 Hrs.

E1924O0364 - Hiring of Security -Guards and Security Supervisors for S and PC Dept. of Corporate Area of SCCL for a period of 2 (Two) years under Unit Rate System -15.02.2025 -17:00 Hrs.

E1024O0345 - Procurement of NFLP HT SRI Motors -17.02.2025 -17:00 Hrs.

E1124O0366 - Drilling, Excavation, Loading, Transportation, Dumping, Spreading and Levelling, Etc., of 466.745 LBCM of IN-SITU OB (which includes 2.945 LBCM of top soil, 2.945 LBCM of sub soil, 440.495 LBCM of hard OB and 20.360 LBCM of coal), and re-handling of 19.465 LCM of loose top soil with conventional equipment, and additional works viz., 3000 shovel hours, 2000 dozer hours and 1,80,000 RMT of drilling at KTK opencast-III project, Bhupalpalli Area during a period of 36 months - 18.02.2025 - 15:00 Hrs.

E0324O0363 - Procurement of Biodegradable Waste management items (Plastic Bins and Covers) on rate contract basis for a period of 2 years -18.02.2025 -17:00 Hrs.

E0124O0365 - Tender for Hiring of techno commercial consultant for Mining of Rare earth Elements (REEs) and Extraction of Rare earth elements from coal ash, clay and overburden - 18.02.2025 -17:00 Hrs.

E0624O0360 - Procurement of not less than 410 HP capacity Bulldozers with Spare Parts and Service Supervision contract with cost cap for a period of 09 years / 27,000 hours, whichever is earlier from the date of commissioning - 19.02.2025 - 17:00 Hrs.

E0624O0359 - Procurement of 11 Nos. of Diesel operated crawler mounted Hydraulic Rotary Blast Hole (RBH) Drills having capacity to drill 150 mm dia holes with Spare Parts under Cost Cap for a period of 07 years/ 15,000 hours from the date of commissioning whichever is earlier - 19.02.2025 - 17:00 Hrs. GM (MP)

NIT/Enquiry No. - Description /Subject / Estimated Contract Value - Last date and time.

CRP/CVL/BHP/TN-73(2)/2024-25, Dt.28.01.2025 - Earth transportation, filling & levelling in adjacent land of lease area at Uppal Railway siding for coal unloading & wharf loading activities at Bhupalpalli Area, Jayashankar Bhupalpalli Dist., Telangana State. (Invited under earmarked works - Contractors belonging to Waddera/Sagara/Uppara community only are eligible) - Rs. 62,34,800/- - 11.02.2025 - 05.00 PM.

CRP/CVL/RG-I/TN-86/2024-25, dt.30.01.2025 - Construction of Shopping Complex at Chowrastha near Market area in RG-I Area, Godavarikhani, Peddapalli Dist., Telangana State - Rs. 10,66,40,198/- - 14.02.2025 - 04.30 PM. GM (Civil)

PR/2025/ADVT/STPP/MP/CVL/11

DIPR.NO. 9947-PP/CL/ADVT/1/2024-25, DT: 04-02-2025


# లోన్ పేరుతో ఆటోడ్రైవర్‌కు టోపీ

### ఇంటిని రాయించుకున్న దళారులు

### ఆయిల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించిన ఆటోడ్రైవర్ కుటుంబం

### పోలీసులు, న్యాయవాదుల జోక్యంతో రుణం చెల్లింపునకు గడువు

**హైదరాబాద్ (బేగంపేట) ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కుమార్తె వివాహం చేసే స్తోమత లేని బేగంపేట ప్రకాశంనగర్‌కు చెందిన ఓ ఆటోవాలా కుటుంబం మధ్యవర్తిల ద్వారా ప్రయివేటు ఫైనాన్స్ ఇప్పించాలంటూ దళారులను ఆశ్ర యించారు. వారి అమాయకత్వాన్ని తమకు అను కూలంగా మార్చుకున్న సదరు మధ్యవర్తులు ఆటో వాలా కుటుంబాన్ని మాయ మాటలతో మోసగించి వారి ఇంటిని వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుంది. అంతటితో ఆగకుండా ఓ ప్రయివేటు బ్యాంకులో ఇంటి పేపర్లు పెట్టి భారీ మొత్తంలో రుణం తీసుకుని చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు నోటీసులు పంపారు. వాటిని పట్టించుకోవద్దంటూ మరోసారి వారిని నమ్మించారు. దీంతో రికవరీ చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు ఇంటిని జప్తు చేసేందుకు రావడంతో ఆటో వాలా కుటుంబం ఇంట్లోకి వెళ్లి వంటిపై ఆయిల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించడం తీవ్ర కల కలం రేపింది. మంగళవారం మధ్యాహ్నం ఈ ఘటన బేగంపేట ప్రకాశం నగర్‌లో చోటు చేసుకుంది. ఇదే సమయంలో పోలీసులు భారీ సంఖ్యలో చేరుకుని బాధిత కుటుంబంతో చర్చించడం, ఇదే సమయంలో న్యాయవాది కూడా బ్యాంక్ అధికారులు, పోలీసులకు నచ్చజెప్పి మరికొంత సమయం ఇప్పించడంతో ఈ హైడ్రామాకు తెరపడింది. వివరాలిలా ఉన్నాయి. బేగంపేట ప్రకాశం నగర్ కు చెందిన బచ్చుల అనసూయ. భరత్‌భూషణ్‌లు భార్యాభర్తలు, వీరు తమ కుమార్తె వివాహం కోసం లోన్ కావాలని భానుప్రకాష్, షఫీలను ఆశ్రయించారు. వీరు అనసూయ, భరత్ భూషణ్‌లకు 2019లో విడతల వారీగా రూ 7లక్షల నగదు లోన్‌గా ఇప్పించారు. వీరు లోన్ తీసుకునే సమయంలో ఇంటి పేపర్లు మార్టిగేజ్ చేయాలని చెప్పడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి దినకర్, రజనీ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించారు. ఆతర్వాత నెలకు రూ 15,000ల చొప్పున కిస్తీలు కడుతూ వచ్చారు. కాగా దళారీలు సదరు ఇంటి పేపర్లను ఓ ప్రయివేటు బ్యాంకులో తాకట్టు పెట్టి రూ 40లక్షల వరకు లోన్ తీసుకుని కిస్తీలు కట్టకుండా నిలిపివేసారు. దీంతో కొన్నేళ్లుగా అనసూయ, భూషణ్‌లు లోన్ చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేస్తూ వచ్చారు. ఈ విషయాన్ని భూషణ్ కుటుంబం దళారులకు తెలియజేయగా వాటిని (నోటీసులు) పట్టించుకోవద్దంటూ సూచించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలియజేసారు. మంగళవారం మధ్యాహ్నం బ్యాంకు అధికారులు ఇంటిని జప్తు చేసేందుకు రావడంతో భయాందోళనలకు గురైన ఆటోవాలా కుటుంబం ఇంట్లోకి వెళ్లి ఆయిల్‌పోసుకుని ఆత్మహత్యకు యత్నిం చారు. సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, బాధిత కుటుంబం తరుపున న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాది అక్కడకు చేరుకుని వారికి నచ్చజెప్పి బయటకు రప్పించారు. ఇదే సమయంలో బ్యాంకు అధికారులు, బాధిత కుటుంబానికి మధ్య సంధి కుదిర్చి డబ్బులు చెల్లించేందుకు కొంత సమయం గడువు ఇప్పించడంతో హైడ్రామాకు తెరపడింది. ఈ ఘటనపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ప్రకాశ్‌నగర్‌లో బ్యాంకు అధికారులు జప్తు చేసేందుకు వచ్చిన ఇల్లు.


# 'భవానీ వార్డ్ 1997' ప్రీ రిలీజ్ ఈవెంట్

హారర్, సస్పెన్స్, థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో 'భవానీ వార్డ్ 1997' చిత్రాన్ని జీడీఆర్ మోషన్ పిక్చర్, విభూ మీడియా సమర్పణలో చంద్రకాంతసోలంకి, జీడీ నరసింహా నిర్మించారు. ఈ మూవీకి జీడీ నరసింహా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో గాయత్రీ గుప్తా, గణేష్ రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్, జబర్దస్త్ అప్పారావు, ఈశ్వర్ బాబు ధూళిపూడి తదితరులు నటించారు. ఈమూవీ ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో,ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, "భవానీ వార్డ్ 1997' ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను నేనే లాంఛ్ చేశారు. సాయి సతీష్ పిలవడం వల్లే నేను ఇక్కడకు వచ్చాను. సినిమా రిలీజ్ టైం దగ్గర పడుతుంటే టీంకు ఓ టెన్షన్ ఉంటుంది. ఈ సినిమాను ఎంతో కష్టపడి చేశారు. అది వీళ్ల మాటల్లోనే అర్థం అవుతోంది. ఇక ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్ కోసం వీరంతా ఎదురుచూస్తున్నారు. వీళ్ల టెన్షన్ పోగొట్టేందుకు, మోరల్ సపోర్ట్ ఇచ్చేందుకు వచ్చాను. కంటెంట్ ఉన్న సినిమాలే ఇప్పుడు ఆడుతున్నాయి. ఈ చిత్రంలో కంటెంట్ ఉందని నేను నమ్ముతున్నాను. నాకు హారర్ చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిన్న చిత్రాలే పెద్ద సౌండ్ చేస్తున్నాయి. ఇలాంటి సినిమాలకు మీడియా సపోర్ట్ ఇవ్వాలి. ఫిబ్రవరి 7న రాబోతోన్న ఈ మూవీని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు. దర్శకుడు జి.డి. నరసింహా మాట్లాడుతూ, 'మా సినిమా ఈవెంట్‌కు వచ్చి సపోర్ట్ చేసిన రాజ్ కందుకూరికి థాంక్స్. సీనియర్ జర్నలిస్ట్ రాంబాబు మాకోసం వచ్చి సపోర్ట్ చేశారు. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన సాయి సతీష్‌కి థాంక్స్. మా సినిమాలో ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు. గణేష్, పూజా కేంద్రే ఇలా అన్ని పాత్రలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. మ్యూజిక్ మీ అందరినీ భయపెట్టేలా ఉంటుంది. విజువల్స్ చాలా కొత్తగా ఉంటాయి. ఫిబ్రవరి 7న మా చిత్రం రాబోతోంది. అదే రోజున తండేల్ కూడా రాబోతోంది. అన్ని సినిమాలు చూసి సపోర్ట్ చేయండి. హారర్ చిత్రాలను ఇష్టపడే వారందరికీ మా భవానీ వార్డ్ 1997 నచ్చుతుంది' అని అన్నారు.



# 'ది అవార్డ్ 1996' ట్రైలర్ విడుదల

దేశానికి రైతన్న ఎంత ముఖ్యమో.. దేహానికి నేతన్న అంతే ముఖ్యం. అలాంటి చేనేత రంగంలో ప్రతిభా వంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం వహించిన చిత్రం ది అవార్డ్ 1996. పలు యదార్థ సంఘటన ఆధారంగా మెగా మేజ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి సమర్పణలో చిరందాసు ధనుంజయ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ సురేష్ బాబుగారి చేతుల ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం వీక్షించిన సురేష్ బాబు దర్శక నిర్మాతలు, నటీ నటులు, సాంకేతిక నిపుణులను అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ, ది అవార్డు 1996 ట్రైలర్ చాలా బాగుంది. మంచి హృదయంతో ఈ సినిమా తీశారు. చేనేత కళాకారులు, వారి సమస్యలను సమాజానికి చూపించాలను కోవడం అభినందనీయం. సోషల్ రిలవెంట్ టాపిక్ ఇది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. అనంతరం చిత్ర యూనిట్‌కు సంబంధించిన ఇతర వివరాలను సురేష్ బాబు అడిగి తెలుసుకున్నారు. తమ మూవీ ట్రైలర్‌ను సురేష్‌బాబు విడుదల చేయడం పట్ల నిర్మాత ధనుంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో అను భవం ఉన్న నిర్మాత సురేష్ బాబుకు ట్రైలర్‌నచ్చడం, సినిమా గురించి అడిగి తెలుసు కోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ట్రైలర్ కంటే సినిమాలో ప్రేక్షకులకు ఆకట్టుకునే ఎన్నో అంశాలున్నాయన్నారు. త్వరలోనే ది అవార్డ్‌ను ప్రేక్షకుల ముందు కు తీసుకొస్తామని తెలిపారు. ఈ చిత్రంలో శివరామ్ రెడ్డి, సాయి చందన జంటగా నటించగా బన్నీ అభిరన్ కీలక పాత్ర పోషించారు. సంగీతం: ప్రశాంత్ మార్క్, సినిమాటోగ్రాఫర్: లింగా గౌడ్, ఎడిటింగ్:



# 'హరి హర వీరమల్లు' విజయం సాధిస్తాం..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తాను నిర్మిస్తున్న భారీ చిత్రం హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందని ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం నమ్మకం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న తన పుట్టినరోజు సందర్భంగా ప్రకటన విడుదల చేసిన ఎ.ఎం.రత్నం, హరి హర వీరమల్లుతో పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భారతదేశం గర్వించదగ్గ నిర్మాతలలో ఒకరు ఎ.ఎం. రత్నం. కేవలం నిర్మాతగానే కాకుండా గీత రచయితగా, రచయితగా,దర్శకుడిగా తెలుగు, తమిళ సినీ పరిశ్రమలలో తనదైన ముద్ర వేశారు. ఎ.ఎం.రత్నం 1953 ఫిబ్రవరి 4వ తేదీన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో జన్మించారు. సినిమానే తన జీవితంగా భావించి, అసాధారణ కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ భారతీయ సినీ దిగ్గజాలతో ఒకరిగా నిలిచారు. కర్తవ్యం వంటి మహిళా సాధికారత సబ్జెక్ట్‌తో నిర్మాతగా ప్రయాణాన్ని ప్రారంభించిన ఎ.ఎం.రత్నం, తొలి చిత్రంతోనే చరిత్రలో నిలిచిపోయే అడుగు వేశారు. నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా తన సినీ ప్రయాణంలో ఆయన ఎల్లప్పుడూ నైతికత, సామాజిక బాధ్యతను కొనసాగించారు. సమాజంపై చెడు ప్రభావాన్ని చూపించే చిత్రాలను ఎ.ఎం.రత్నం ఎప్పుడూ నిర్మించలేదు. కుటుంబ విలువలు, ఐక్యత గురించి చెప్పే పెద్దరికం, సంకల్పం వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు ఎ.ఎం.రత్నం. నిర్మాతగా కూడా నైతికత, సామాజిక బాధ్యతతో ఇండియన్, నట్పుక్కాగ, కధలర్ దినం, ఖుషి, బాయ్స్, గిల్లి, 7/బి రెయిన్‌బో కాలనీ వంటి చిత్రాలను నిర్మించారు. మెగా బడ్జెట్ చిత్రాల నిర్మాతగా పేరుగాంచిన ఈ దిగ్గజ నిర్మాత, ఎ.ఆర్. రెహమాన్, శంకర్ వంటి భారతీయ సినిమా దిగ్గజాలతో పలు సినిమాలకు చేతులు కలిపారు. అలాగే స్నేహం కోసం చిత్రానికి మెగాస్టార్ చిరంజీవితో కలిసి పనిచేశారు.






# ప్యూర్ లవ్ స్టోరీ 'తండేల్'

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ రోజు నిర్మాత బన్నీవాసు విలేకరుల సమావేశంలో 'తండేల్' విశేషాల్ని పంచుకున్నారు.




**'తండేల్' ఎలా స్టార్ట్ అయ్యింది?**

నా క్లాస్ మేట్ భాను. తను కో ప్రొడ్యూసర్‌గా కూడా చేస్తాడు. రైటర్ కార్తిక్ దగ్గర ఈ కథ విని బావుందని నా దగ్గరికి తీసుకొచ్చాడు. కార్తిక్ చెప్పిన కథలో ఎసెన్స్ నాకు చాలా నచ్చింది. తనది కూడా మత్స్యలేశ్యం ఊరు పక్కనే. అక్కడ స్ఫూర్తి పొంది కథని రాసుకున్నాడు. పాయింట్ నాకు చాలా నచ్చింది. కార్తికేయ 2 తర్వాత చందుకి ఈ కథ వినమన్నాను. తనకీ చాలా నచ్చింది. అలా డెవలప్ చేసుకుంటూ వచ్చాం.

**తండేల్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

మత్స్యలేశ్యం అనే ఊరుని బేస్ చేసుకుని తీసుకున్న కథ ఇది. ఇక్కడి వారు గుజరాత్ పోర్ట్‌కి ఫిషింగ్ కి వెళ్తారు. అక్కడ బోట్లు వున్న వారికి బిరుదులు వుంటాయి. మెయిన్ లీడర్‌ని తండేల్ అంటారు. ఇది గుజరాతీ వర్డ్.

**తండేల్ అవుట్ పుట్ చూసి నాగార్జున రెస్పాన్స్ ఏమిటి?** రీసెంట్‌గా ఆయన్ని నేను కలవలేదు. అయితే కంటెంట్ ఆయనకి బాగా నచ్చిందని చైతన్య చెప్పారు. **చైతుకి ఈ కథ ఎప్పుడు చెప్పారు?** నాలుగేళ్ల క్రితం ఓ ఇన్విటేషన్ ఇవ్వడానికి వెళ్లాను. ఈ మధ్య విన్న మంచి కథ ఏమిటని అడిగారు. అప్పుడు ఈ కథ గురించి చెప్పాను. ఆయనకి పాయింట్ చాలా నచ్చింది. భలే వుంది మనం చేస్తున్నామని అన్నారు. అయితే ఇందులో ఫిషర్ మ్యాన్ క్యారెక్టర్, సముద్రంలోకి వెళ్లిన తర్వాత నెలల పాటు స్నానం వుండదు, అంతా ఒరిజినల్ లా షూట్ చేయాలని అనుకుంటున్నాం.. యాస కూడా వుంటుందని చెప్పాను. ఖినేను వర్క్ చేస్తాఖినని చెప్పారు. ఆయన ఈ పాత్ర కోసం మోల్డ్ అయిన విధానం అద్భుతం. ఆడియన్స్ అందరికీ ఫిబ్రవరి 7న చైతు సర్ ప్రైజ్ ఇస్తారు. చివరి అరగంట కుమ్మేశారు. సాయి పల్లవి సినిమా చూసి నేను మామూలుగా చేసుకుంటూ వెళ్లాను.

**దేవిశ్రీ మ్యూజిక్ గురించి?** ఇది రూటెడ్ స్టోరీ. నేచురల్‌గా షూట్ చేశాం. అంత నేచురల్‌గా మ్యూజిక్ కూడా వుంటుంది. ఇప్పటికే పాటలు బ్లాక్ బస్టర్ అయ్యాయి.

**ఇందులో సిజీ వర్క్ ఉందా?** ఇందులో తుపాన్ ఎపిసోడ్ తప్పితే మిగతా సీన్స్ అన్నీ ఒరిజినల్ సముద్రంలోనే షూట్ చేశాం. ప్రతి షాట్ ఒరిజినల్‌గా వుంటుంది. షామ్ దత్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఈ సినిమాని కేరళ, మంగళూరు, గోవా, వైజాగ్ ఇలా నెంబర్ ఆఫ్ లోకేషన్స్‌లో షూట్ చేశాం. ఈ సినిమాకి చేసినంత అవుట్ డోర్ ఏ సినిమాకి చేయలేదు. ఆర్ట్ వర్క్ కూడా అద్భుతంగా వుంటుంది. ఈ కథ చెప్పే విధానం నేచురల్‌గా వుండాలి. ప్రతి ఫేస్ కొత్తగా ఫ్రెష్‌గా వుండాలి. అందుకే చాలా వరకూ కొత్త ఫేసస్‌ని తీసుకున్నాం.

**ట్రైలర్‌లో దాదాపుగా కథ చెప్పిన భావన కలిగింది?** ట్రైలర్‌లో చూసింది తక్కువే. అందరికి తెలియనిది సినిమాలో చాలా వుంది. జైల్లో ఎలాంటి ఇన్సిడెంట్స్ ఎదురుకున్నారో ఎవరికీ తెలీదు. సినిమాలో చాలా ఇంట్రస్టింగ్ కంటెంట్ వుంది.

# 28న వరల్డ్ వైడ్ 'శబ్దం' రిలీజ్

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7బి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ 'శబ్దం' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న తెలుగు, తమిళం, కన్నడ హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. 'వైశాలి'లో 'వాటర్' హారర్ ఎలిమెంట్‌తో అందరినీ ఆకట్టుకున్న దర్శకుడు అరివజగన్ ఈ సినిమాలో 'సౌండ్' అనే సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. లక్ష్మీ మీనన్ ఈ సినిమాలో హీరోయిన్. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. 7జి ఫిల్మ్స్ శివ తమిళ చిత్ర పరిశ్రమలో 225కి పైగా చిత్రాలను పంపిణీ చేసి ద్రౌపతి, రుద్ర తాండవం వంటి చిత్రాలను సహ నిర్మాతగా చేయడం ద్వారా ప్రముఖ స్థానాన్ని కలిగి వుంది. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించడం ద్వారా ఆయన ఇప్పుడు నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పటివరకు ఆది కెరీర్‌లో మొదటి భారీ బడ్జెట్ చిత్రం. ఈ చిత్రం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించబడింది, ప్రేక్షకులకు 'హారర్' స్టయిల్‌లో కొత్త తరహా సినిమా అనుభవాన్ని అందిస్తుంది. సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించారు, ఈ సినిమా సౌండ్ ఆధారంగా రూపొందినందున, ఈ చిత్రానికి అవుట్ స్టాండింగ్ ఆడియోగ్రఫీని టి ఉదయ్ కుమార్ సమకూర్చారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులుతుది దశకు చేరుకునాయి. ప్రేక్షకులు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పొందేలా విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ ఎఫెక్ట్స్ ఉండబోతున్నాయి. ఈ చిత్రం వి సినిమాస్ ద్వారా ఆంధ్ర, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

తారాగణం: ఆది పినిశెట్టి, సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్స్లీ, ఎం.ఎస్. భాస్కర్, రాజీవ్ మీనన్
బ్యానర్: 7జి ఫిల్మ్స్, నిర్మాత: శివ
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: అరుణ్ బత్మనాబన్, స్టంట్‌లు: స్టన్నర్ సామ్.



# 'కాంత' ఫస్ట్ లుక్ పోస్టర్లు

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్, ప్రఖ్యాత సురేష్ ప్రొడక్షన్స్ భాగస్వామ్యంతో, సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన మల్టీ లింగ్వెల్ ఫిల్మ్ కాంతను నిర్మిస్తోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్‌లో నటించగా, భాగ్యశ్రీ ఫీమేల్ లీడ్‌గా, సముద్రఖని కీలకపాత్రలో కనిపించనున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంత ఫస్ట్ లుక్ పోస్టర్‌ను దుల్కర్ సల్మాన్ 13 సంవత్సరాల చిత్ర పరిశ్రమలో అద్భుతమైన ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదల చేశారు.

నిర్మాతలు విడుదల చేసిన రెండు పోస్టర్లు దుల్కర్ సల్మాన్‌ను కొత్త హెయిర్ స్టైల్‌తో కూడిన సూట్‌లో అద్భుతంగా, ఇంటెన్స్ అవతార్‌లో చూపిస్తున్నాయి. ఒక పోస్టర్‌లో ఆయన సిగరెట్ తాగుతున్నట్లు, మరొక పోస్టర్‌లో ఆయన ఫెరోషియస్ ఎక్స్ ప్రెషన్‌తో కనిపించారు. 1950ల మద్రాస్ నేపథ్యంలో తెరకెక్కిన కాంత ఆ ఎరాలో మానవ సంబంధాలు, సామాజిక, సంక్లిష్టతలను ప్రజెంట్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ 2012లో అరంగేట్రం చేసినప్పటి సక్సెస్ ఫుల్‌గా కెరీర్‌ని కొనసాగిస్తున్నారు. తన ప్రతిభ, అంకితభావంతో ప్రశంసలు అందుకున్నాడు. బెంగళూరు డేస్, కన్నుమ్ కన్నుమ్ కొలయాడితల్, ఓ కాదల్ కన్మణి, మహానటి కురుప్ వంటి ప్రసిద్ధ చిత్రాల నుంచి సీతా రామం లక్కీ భాస్కర్ వంటి ఇటీవలి భారీ విజయాలతో దూసుకుపోతున్నారు. కాంత సినిమాను అభిమానులకు చూపించడమే కాకుండా, దుల్కర్ సల్మాన్ 13వ సంవత్సరం సినీ జీవితంలో అద్భుతమైన మైలురాయిని జరుపు కుంటున్నందుకు మేము చాలా సంతోషంగా ఉన్నాము అని నెట్‌ఫ్లిక్స్‌లో గతంలో ది హంట్ ఫర్ వీరప్పన్ అనే డాక్యుమెంటరీ సిరీస్‌ను అందించిన చిత్ర దర్శకుడు సెల్వమణి సెల్వ రాజ్ అన్నారు. ఈ చిత్రం, నటుడి కెరీర్ లాగానే గొప్ప ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ఈ సినిమా రానా దగ్గుబాటి నేతృత్వంలోని స్పిరిట్ మీడియా రూపంలో రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలను ఒకచోట చేర్చింది, ఇది అతని తాతగారు, దిగ్గజ డి. రామానాయుడు యొక్క అద్భుతమైన వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతుంది మరోవైపు, మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి కుమారుడు దుల్కర్ సల్మాన్ నేతృత్వంలోని వేఫేరర్ ఫిల్మ్స్ కూడా భాగమైయింది.



# సస్పెన్స్ మూవీ 'ఒక పథకం ప్రకారం'

సంచలన దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ నటించిన సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ ఒక పథకం ప్రకారం. వినోద్ విహాన్ ఫిల్మ్స్ విహారి సినిమా హౌస్ ప్రై. లిమిటెడ్ బ్యానర్స్‌పై గార్లపాటి రమేష్‌తో కలిసి నిర్మిస్తూ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. శ్రీలక్ష్మి ఫిలిమ్స్‌పై బాపిరాజు ఈ మూవీని రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్‌లో భాగంగా దర్శక, నిర్మాత వినోద్ కుమార్ విజయన్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన ఆసక్తికరమైన విషయాలివే..**మీ సినీ జర్నీ ఎలా ప్రారంభమైంది? మాలీవుడ్‌లో మీరు చేసిన చిత్రాలేంటి?** చాలా చిన్న వయసులో మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాను. నేను అక్కడ ప్రొడక్షన్ చేశాను. చాలా చిత్రాలను నిర్మించాను. దర్శకత్వం వహించాను. నేను చేసిన చిత్రాలకు జాతీయ అవార్డులు కూడా వచ్చాయి. ఫాహద్ ఫాజిల్‌ను, గోపీ సుందర్ వంటి వారిని ఇండస్ట్రీకి నేనే పరిచయం చేశాను. ఇప్పుడు మమ్ముట్టి సర్, ఫాహద్ ఫాజిల్‌లతో ప్రాజెక్టులు కూడా చేస్తున్నాను.




**ఒక పథకం ప్రకారం సినిమా జర్నీ ఎలా ప్రారంభమైంది?**

చిన్నప్పుడు మా ఇంటి పక్కన తెలుగు వాళ్లుండే వారు. వారింట్లోనే నేను ఎక్కువగా ఉండేవాడ్ని. అలా నాకు తెలుగు అలవాటు అయింది. ఆ టైంలో వారింట్లో నేను ఎన్టీఆర్ సినిమాలు చూసేవాడిని. తెలుగులో నాకు సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉంది. పైగా నాకు సాయి రామ్ శంకర్ ఎప్పటి నుంచో తెలుసు. మేం ఇద్దరం చాలా మంచి స్నేహితులం. ఓ సారి ఈ కథ గురించి చెప్పాను. అలా ఈ జర్నీ ప్రారంభమైంది.

**ఒక పథకం ప్రకారం ఎలా ఉండబోతోంది? కాన్సెప్ట్ ఏంటి?**

ఇది ఒక స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. ప్రతీ శుక్రవారం ఎన్నో సినిమాలు వస్తుంటాయి. ఈ శుక్రవారం మాత్రం ప్రేక్షకులు చాలా కొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను చూడబోతోన్నారు. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సీటు అంచున కూర్చోబెట్టేలా ఉంటుంది. ఇంటర్వెల్‌లోనే విలన్ ఎవరో కనిపెట్టండని ముందే సవాల్ విసురుతున్నాం.

**ఒక పథకం ప్రకారం ప్రమోషన్స్‌ను ఎలా ప్లాన్ చేశారు?** ఇంటర్వెల్ తరువాత విలన్ ఎవరో కనిపెడితే పది వేలు ఇస్తా మని అంటున్నాం.

# 'కర్మ స్థలం' ఫస్ట్ లుక్ లాంచ్

రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం 'కర్మ స్థలం'. ఈ సినిమాలో అర్చనశాస్త్రి, మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించారు. పాన్ఇండియా రేంజ్‌లో ఈచిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కర్మస్థలం అంటూ రిలీజ్‌చేసిన ఈ పోస్టర్‌లో కనిపించిన పాత్రలు, ఆ పోస్టర్‌ను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకునేలా ఉంది. ఇక అర్చనా లుక్, గెటప్ ఈ పోస్టర్‌లో హైలెట్ అవుతోంది. బ్యాక్ గ్రౌండ్‌లో అమ్మవారి షాడో కనిపించడం చూస్తుంటే.. ఈ చిత్రానికి ఏ రేంజ్‌లో వీఎఫ్ఎక్స్‌ను వాడారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెంచేశారు. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన అనంతరం.. హీరోయిన్ అర్చన మాట్లాడుతూ, 'మహిషాసుర మర్దిని కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. ఇంత మంచి సబ్జెక్ట్‌ని, కర్మ స్థలం వంటి అద్భుతమైన టైటిల్‌తో సినిమాను తెరకెక్కించిన రాకీ గారికి థాంక్స్. కథను చెప్పేందుకు వచ్చినప్పుడు రాకీని చూసి కొత్త వాడు కదా.. ఎలా తీస్తారో అని అనుకున్నాను. కానీ కథను అద్భుతంగా నెరేట్ చేశారు. కథను చాలా మంది అద్భుతంగా చెబుతారు. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు. దర్శకుడు రాకీ షెర్మన్ మాట్లాడుతూ, 'కర్మ స్థలం' సినిమాకి మేం అంతా ప్రాణం పెట్టి, ఎంతో ఇష్టంతో పని చేశాం. వీఎఫ్ఎక్స్ పనుల వల్ల ఈ చిత్రం ఆలస్యం అవుతూ వచ్చింది. పాన్ ఇండియా రేంజ్‌లో ఆకట్టుకునేలా ఈ సినిమా ఉంటుంది. నిర్మాత శ్రీనివాస్ నా వెన్నంటి ఉండి నడిపించారు. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు. నిర్మాత శ్రీనివాస్ సుబ్రహ్మణ్య మాట్లాడుతూ, 'కర్మ స్థలం' సినిమాను ఎంతో కష్టపడి చేశాం. మా దర్శకుడు ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో అందరినీ ఆకట్టుకునేలా చేశారు. అర్చన గారు అద్భుతంగా నటించారు. మా సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. సంగీత దర్శకుడు ఎం.ఎల్. రాజా మాట్లాడుతూ, 'నా మీద నమ్మకం పెట్టి నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. పాటలు చాలా బాగా వచ్చాయి. ముందుందు అవి రిలీజ్ కాబోతున్నాయి. అందరికీ నచ్చేలా ఈ చిత్రం ఉంటుంది' అని అన్నారు.



# పరీక్ష భయాన్ని పోగొట్టి !



పరీక్షా ఫలితాలొస్తున్నాయంటే ఆ స్కూల్ పిల్లలకు వణుకు మొదలవు తుంది. వాళ్లందరికీ ఒక్క ఆంగ్లంలో తప్ప, మిగిలిన సబ్జెక్టులలో నుంచి మార్కులే వస్తాయి. అటువంటి పరిస్థితిలో రూపశ్రీ టీచర్ ఆ స్కూల్లోకి అడుగుపెట్టారంటే. ఏడాదిలో ఫలితాలు మారిపోయాయి. ఆంగ్లంపై అంతా పట్టు సాధించారు. ఇంతకీ ఆమె చేసిన కృషి ఏంటంటే.. తమిళనాడు కృష్ణగిరిలోని కొత్తనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రెండేళ్ల క్రితం బదిలీపై వచ్చారు రూపశ్రీ టీచర్. ఆ పాఠశాల పిల్లలంతా ఇంగ్లీషులో వెనుకబడి ఉన్నారని సూచించబడింది. ఆ భాషపై భయాన్ని ఎలాగైనా దూరం చేయాలనుకున్నారామె. ప్రత్యేకంగా ఓ ప్రాజెక్టునే రూపొందించారు. దీనికోసం పాఠశాలలో వినియోగించకుండా ఉన్న తరగతి గదిని ఎంపిక చేశారు. అందులో ఆంగ్ల పదాలున్న నిచ్చెనలు, గేమ్స్, క్రాస్వర్డ్స్, పెయిట్ షో వంటివన్నీ ఏర్పాటు చేశారు. ఈ ఆంగ్ల ఫోరం ఏర్పాటుకు నెలన్నరకు పైగా పట్టింది. ఈ గది ఇంటీయర్ను రంగురంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాం. దీనికోసం రూ.2లక్షలకు పైగా నా డబ్బునే వెచ్చించా. పిల్లల కోసం ఇదంతా చేసింది. ఇక్కడ మొదట పూర్తిగా ఆంగ్లం రాణి విద్యార్థుల కోసం ప్రాజెక్టు ప్రారంభించి, క్రమేణా మిగిలిన స్థాయిలో ఉన్నవారినీ జత చేశా. ఈ ప్రత్యేక మైన గదికి పిల్లలు ఎప్పుడైనా రావొచ్చు. తరగతులు జరగనప్పుడు లేదా ఖాళీగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చిన పుస్తకాలు చదవచ్చు. గేమ్స్ ఆడొచ్చు. పూర్తిగా ఆంగ్లపదాలతోనే ఆటలన్నీ ఉంటాయి. అలాగే ఆంగ్లంలో కథల పుస్తకాలు ఉంచాం. వాటిని చదవడం నేర్పడం నుంచి అర్థం చెప్పడం వరకు ఓ వ్యాయామంలా అలవాటు చేశాం. చదువులా కాకుండా గేమ్స్‌గా మార్చి భాష నేర్పడానికి నేను చేసిన ప్రయత్నం సక్సెస్ అయ్యింది. పిల్లల్లో ఆ భాషపై ఆసక్తి పెరిగింది. ఏడాదిలోపే మార్పు మొదలవడం సంతోషంగా ఉంది. అంటారు 41 ఏళ్ల రూపశ్రీ ఇలాంటి టీచర్స్ ఉంటే పిల్లలు ఫెయిల్ అనే పదానికి దూరంగా ఉంటారేమో. ఈ టీచర్ కృషి అభినందనీయమే కదూ. □

# మన 'త్రిష' తిరుగులేని విజయం



క్రికెట్లో దేశం తరపున ఆడే అవకాశం రావడమే గొప్ప. అలాంటిది అందిపుచ్చుకోకుంటే అప్పటిదాకా పడిన కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరవుతుంది. అదే విజయవంతమైతే మాత్రం ఇక తిరుగుండదు. అదే జోరును అంతర్జాతీయ టోర్నీల్లోనూ కొన సాగిస్తే.. అద్భుతమైన కెరియర్‌కు పునాది పడ్డట్టే మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ కప్ మన తెలుగు తేజం గొంగడి త్రిష అదే పని చేసింది. కోచ్, కెప్టెన్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంది. తన ట్రేడ్ మార్క్ షాట్ చెలరేగుతూ... పరుగుల వరద పారిస్తూ ఒంటిచేత్తో భారత జట్టును గెలిపించింది టీనేజర్. విధ్వంసక ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి సూపర్ సెంచరీతో ప్రపంచానికి తన సత్తాను తెలియజేసింది. అండర్ 19 ప్రపంచ కప్ చరిత్రలో సెంచరీ బాదిన తొలి క్రీడా కారిణిగా రికార్డు నెలకొల్పింది. టోర్నీ ఆరంభం నుంచి ఇటు బ్యాటింగ్‌లో.. అటు బౌలింగ్‌లో చెలరేగిపోయిన త్రిష.. ఫైనల్లోనూ అదరగొట్టేసింది. బౌలింగ్‌లో 3 వికెట్లు, బ్యాటింగ్‌లో 44 పరుగులతో రెచ్చిపోయిన త్రిషను ప్రత్యర్థి జట్టు నుంచి నిలిచే వారే కరవ య్యారు. ఈ మేరకు మిథాలీ రాజ్ తనకు ఆదర్శ మంటున్న త్రిష.. వరల్డ్ కప్ షోతో సీనియర్ జట్టులో చోటుకు మరింత చేరువైంది. ప్రస్తుతం దేశమంతా తన పేరు మార్మోగుతున్న వేళ ఈ భద్రాచలం అమ్మాయి స్ఫూర్తిదాయక క్రీడా ప్రయాణమిది.

ఏ రంగంలోనైనా సరే వచ్చిన రెండు చేతులా అందిపుచ్చు. లేదంటే ఏళ్లకేళ్లు నిరీక్షించాల్సి వస్తుంది. విపరీతమైన పోటీ ఉంటే క్రికెట్ అందుకు కారణం కాదు. ఒక్క సిరీస్‌లో విఫలమైనా ఇంటికే పరిమితమవ్వాల్సి ఉంటుంది. అలాంటిది వరల్డ్ కప్ మెగా టోర్నీలో పరుగులు చేయకున్నా, వికెట్ తీయకున్నా డగౌట్ ఉండిపోవాల్సిందే. ఈ విషయం బాగా తెలిసిన త్రిష చిన్న పొరపాటు కూడా చేయలేదు. మ్యాచ్ మ్యాచ్‌కు రాటు దేలిన తను వరల్డ్ కప్ విజేతగా సగర్వంగా స్వదేశానికి తిరిగి వస్తోంది.

**చిరస్మరణీయ విజయంలో...!** లీగ్ దశ నుంచే దంచికొట్టిన త్రిష.. సూపర్ 6లో భాగంగా స్కాట్‌లాండ్‌పై మెరుపు శతకం బాదింది. ఈ మెగా టోర్నీ చరిత్రలో వంద కొట్టిన తొలి ప్లేయర్‌గా రికార్డు పుస్తకాల్లో తన పేరు రాసుకుంది. ఆ తర్వాతి మ్యాచులోనూ చెలరేగిన త్రిష.. ఫైనల్లో దక్షిణాఫ్రికాపై విశ్వరూపం కనబరిచింది. తన బౌద్దైన మూడు కీలక వికెట్లు పడగొట్టి ఆపై స్వల్ప ఛేదనలో 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచిపోవడంతో చిరస్మరణీయ విజయాన్ని అందించింది. ఆల్రౌండ్ ప్రదర్శన చేసి ఒంటిచేత్తో జట్టును గెలిపించి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్న త్రిష.. టోర్నమెంట్ ఆసాంతం అద్భుతమైన ఆటతీరుతో అభిమానులను అలరించి నందుకు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గానూ ఎంపికైంది. భారత జట్టు అజేయంగా ఛాంపియన్ కావడంలో ముఖ్య భూమిక పోషించిన త్రిష ఈ సందర్భంగా తండ్రి రామిరెడ్డి కష్టాన్ని గుర్తు చేసుకుంది.

**నాన్నకు రిటర్న్ గిఫ్ట్..!** వరుసగా రెండోసారి ఛాంపియంగా నిలిచినందుకు సంతోషంగా ఉంది. విశ్వ వేదికపై సత్తా చాటి.. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డులు గెలుపొందడాన్ని నమ్మలేకపోతున్నా. ఈ రెండు నాకెంతో ప్రత్యేకం. మనసంతా ఆనందంతో నిండిపోయిన ఈ క్షణాన నాకు ఏం మాట్లాడాలో తోచడం లేదు. నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. 'వరల్డ్ కప్' అని నేనేమీ ఒత్తిడికి లోనవ్వలేదు. మైదానంలో అడుగుపెట్టిన ప్రతిసారీ అత్యుత్తమ ప్రదర్శన చేయాలనుకున్నా. ఫైనల్‌లో కూడా అదే చేశాను. నన్ను క్రికెటర్‌గా చూడడం కోసం నాన్న ఎన్నో కష్టనష్టాలను భరించారు. అందుకే.. రిటర్న్ గిఫ్ట్ ఈ అవార్డులను ఆయనకు అంకితం చేస్తున్నాను.



**సూపర్ సెంచరీ!** రెండేళ్ల క్రితం ఛాంపియంగా నిలిచిన భారత జట్టులో సభ్యురా లైన త్రిష.. ఈసారి ఒంటిచేత్తో మ్యాచ్‌లు గెలిపించింది. అప్పుడు టోర్నీ మొత్తానికి 116 పరుగులతో ఫర్వాలేదనిపించిన తను మలేషియా ఆతిథ్య మిచ్చిన ప్రపంచ కప్లో ఆల్రౌండర్గా తన ముద్రలను వేయాలనుకుంది. అను కున్నట్టే అటు బ్యాటుతో, ఇటు బంతితో తన తడాఖా చూపించింది. స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ మ్యాచ్‌లో త్రిష ఆకాశమే హద్దుగా చెలరేగింది. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి సూపర్ సెంచరీతో రికార్డులు బద్దలుకొట్టాయి. 59 బంతుల్లోనే 110 పరుగు లతో నాటౌట్‌గా నిలిచి.. ఈ టోర్నీ చరిత్రలోనే శతక్కొట్టిన తొలి ప్లేయర్‌గా ఘనత సాధించింది. 4 సిక్స్‌లు, 13 ఫోర్లతో విధ్వంసక ఆడిన త్రిష ఆపై ఫైనల్ లోనూ అదే జోరు కొనసాగించింది. ఈ మెగాటోర్నీలో 7 మ్యాచుల్లో దంచి కొట్టిన ఈ తెలుగమ్మాయి రికార్డు సెంచరీతో కలిపి మొత్తం 309 పరుగులు చేసింది. లెగ్ స్పిన్‌తో మాయ చేస్తూ 7 వికెట్లు పడగొట్టిన త్రిష ఫీల్డింగ్ లోనూ మెరికలా కది లింది. త్రిష స్వస్థలం భద్రాచలం. తండ్రి రామిరెడ్డికి ఆటలంటే మక్కువ ఎక్కువ. జాతీయ స్థాయిలో ఖోఖో ఆడిన ఆయన తమ ఒక్కగానొక్క కూతురిని సైతం క్రీడా కారిణిగా చూడాలను కున్నాడు. అందుకే.. పసి వయసు నుంచే త్రిష ఆటల వైపు ఆకర్షితురాలిని చేశాడు. మొదట టెన్నిస్, బ్యాడ్మింటన్.. వంటి ఆటల్లో రాణించేలా తన చిట్టితల్లిని ప్రోత్సహించాలనుకు న్నాడు.. తన కూతురి శారీరక సత్తువ, దేహదారుఢ్యం క్రికెట్‌కే బాగా సరిపోతుందని గుర్తించాడు. త్రిష మా ఒక్కగా నొక్క అమ్మాయి. తను పుట్టక ముందే.. మాకు పుట్టబోయేది అమ్మా యైనా, అబ్బాయైనా ఆటల్లో ప్రోత్సహించాలనుకున్నా. నా ఇష్టమే నా కూతురి లోనూ ఉందని నెలల వయ సులోనే గుర్తించా. ఇంట్లో టీవీలో మేమంతా క్రికెట్ చూస్తుంటే పసి వయసులోనే తనూ మ్యాచులు చూసేది. మేం మ్యాచుల్ని ఎంజాయ్ చేస్తుంటే తనూ కాళ్లూ, చేతులు కదిలిస్తూ నవ్వేది.. అది చూసి మేం ఆశ్చర్య పోయేవాళ్లం. అలా క్రికెట్ ఆటంటే తనకెంతో ఇష్టమని గుర్తించి రెండేళ్ల వయసు నుంచే ఈ క్రీడలో ప్రోత్సహించాం. మొదట ప్లాస్టిక్ బాల్, బ్యాట్తో చేసే సాధనది. ఆపై టెన్నిస్ బాల్‌లో సాధించా. రోజుకు 200-300 బాల్స్‌ని ఫేస్ చేస్తుంది. క్రమంగా ఈ సంఖ్యను పెంచుతూ పోయా. ఇక తనకు ఏడేళ్లొచ్చాక సికింద్రాబాద్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో చేర్చా.." అంటూ తన కూతురి గురించి చెబుతారు రామ్. చిన్న వయసులోనే క్రికెట్‌నే తన కెరీర్‌గా మార్చుకున్న త్రిష. చదువును మాత్రం నిరక్ష్యం చేయలేదు. ప్రాక్టీస్ కారణంగా స్కూలుకు వెళ్లలేక పోయినా ఇంట్లోనే ట్యూషన్లు పెట్టుకొని మరీ పరీక్షలు రాశానంటోంది స్టార్ ప్లేయర్. ఉదయం నాలుగంటలు, సాయంత్రం నాలుగు గంటల చొప్పున రోజుకు ఎనిమిది గంటల పాటు క్రికెట్ సాధన చేస్తున్నాను. దీంతో స్కూలు కెళ్లడం వీలు కాక.. కొన్ని రోజులు ఇంట్లోనే ట్యూషన్లు పెట్టుకున్నా.. ఫైనల్ పరీక్షలు రాశాను. నాకు మొండితనం ఎక్కువ. ఏదైనా అనుకుంటే అది చేసి తీరతా. ఆ మొండి తనమే నేను క్రికెట్‌లో రాణించేలా చేస్తోంది. క్రికెట్‌లో శిక్షణ తీసుకోవడానికి చాలా డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అయినా వెనకాడకుండా నాన్న నన్ను ప్రోత్సహించారు. ఆయన కల నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. □

# పిల్లల్లో స్థితప్రజ్ఞత

**భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి స్థితప్రజ్ఞత అవసరం.** అప్పుడే ఎవరైనా విజయం సాధించగలుగుతారు. మరి ఇది పిల్లల్లో అలవడాలంటే ఏం చేయాలో తెలుసా? రోజూ ఒకే సమయానికి నిద్రపోవాలి. దానికి దీనికి సంబంధం ఏంటీ




అంటారా? ది జర్నల్ ఆఫ్ డెవలప్మెంటల్ అండ్ బిహేవియరల్ పీడియాట్రిక్స్ ప్రకారం... ఒకే సమయానికి నిద్రపోయే పిల్లలు భావోద్వేగాలనూ, ప్రవర్తననూ నియంత్రించుకోగలరట. ఈ పరిశోధనకోసం శాస్త్రవేత్తలు ఆరేళ్ల పిల్లలను ఎంచుకుని, వారి నిద్రవేళలు, ఎంతసేపు నిద్రపోతున్నారు లాంటి అనేక అంశాలను పరిశీలించారు. ఆ తరవాత వాళ్లకి ఒక టాస్క్ పెట్టారు. వాళ్లను నచ్చిన బొమ్మను ఎంచుకోమని, దాన్ని ఒక పారదర్శక బాక్సులో పెట్టి తాళం వేశారు. ఆ తాళానికి సెట్ కాని ఆరు తాళపు చెవులను ప్రతి ఒక్కరికీ ఇచ్చారు. ఆ సమయంలో వాళ్ళు ఎలా ప్రవర్తిస్తున్నారో, వాళ్లని వాళ్లు ఎలా నియంత్రించుకుంటున్నారో గమనించారు. కొందరు పిల్లలు అసలు ప్రయత్నించకుండా ఉండిపోతే, కొందరు అన్నింటినీ ప్రయత్నించడం, మరికొందరు వాళ్లలో వాళ్లు మాట్లాడుకోవడం, సహకరించుకోవడం వంటివి చేశారట. నాలుగు నిమిషాల తరవాత వారికి అసలు తాళంచెవి ఇచ్చి బొమ్మతో ఆడుకునేలా చేశారట. ఆ తరవాత పిల్లల నిద్రవేళల డేటాను, ఈ టాస్క్ ఫలితాలనూ పోల్చి చూశారట. నిద్రవేళలు క్రమపద్ధతిలో లేనిపిల్లలు భావోద్వేగాలను నియంత్రించుకోలేక పోయారని తేల్చారు. అందుకే, పిల్లలు రోజూ ఒకే సమయంలో నిద్రపోయేలా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు నిపుణులు. □

# ఈ గింజలతో అందం !

**అందం అంటే మేకప్ అనే భ్రమలో మీరు ఉన్నారా... కానేకాదు, ఆహారపదార్థాలతోనూ. దీన్ని సొంతం చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు, దీనికి రోజూ చియా పొద్దుతిరుగుడు, అవిసె, గుమ్మడి గింజలతోపాటూ** నువ్వుల్ని కలిపి గుప్పెడు. తినమంటున్నారు.



✦ అవిసెల్లో ఉండే ఒమేగా3 ఫ్యాటీయాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఇన్ఫ్లమేషన్‌ను దూరం చేస్తాయి. చర్మం పొడిబారకుండా కాపాడతాయి. అంతే కాదు, ముడతలు, కళ్లకింద నల్లటి వలయాలు, పిగ్మెంటేషన్ పాటు వృద్ధాప్య ఛాయల్నీ దరిచేరనివ్వవు. ✦ చర్మం పొడిబారే సమస్య ఎక్కువగా ఉన్నవాళ్లకి చియా గింజలు మంచి ఎంపిక. వీటిలో అవిసెల కన్నా ఎక్కువ మొత్తంలో ఒమేగా3 ఉంటుంది. చర్మాన్ని మృదువుగా చేసే విటమిన్ ఇ, జింక్, నియాసినమైట్లూ అధికమే. ✦ పొద్దుతిరుగుడు గింజల్లో సెలీనియం పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి కొలాజెన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. చర్మం పొడిబారే సమస్యనూ నివారిస్తాయి. ✦ ముఖంపై వచ్చే మొటిమలు, జిడ్డుని గుమ్మడి గింజలు దూరం చేస్తాయి. వీటిలో జింక్, విటమిన్‌ఇ నూనెలు పేరుకుని మూసుకు పోయిన చర్మ రంధ్రాల్ని శుభ్రం చేస్తాయి. సహజ తేమను కాపాడ తాయి. ✦ వేడి చేయ డానికి నువ్వుల్ని తినడానికి చాలా మంది ఇష్టపడతారు. కానీ వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లూ, సిసామెల్ పోష కాలూ పిగ్మెంటే షన్ని దరిచేరనీ యవు. యూవీ కిరణాల నుంచీ చర్మాన్ని రక్షిస్తాయి. □



# పెరుగుతో వీటిని కలపకూడదు !

**పెరుగుతో ఓ ముద్ద తినందే భోజనం పూర్తి కాదు చాలామందికి అయితే కొందరు కూరల తయారీలో, ఇతర పదార్థాల్లో కూడా పెరుగును వాడుతుంటారు. నిజానికి కొన్ని పదార్థాలతో**



**పెరుగును కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల అజీర్తితో పాటు ఇతర సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందంటున్నారు. మరి, పెరుగును వేటితో కలిపి తీసుకోకూడదో తెలుసుకుందాం రండి..**

.. కొంతమంది రుచి కోసం సలాడ్స్‌లో పెరుగును వాడుతుంటారు. పెరుగును క్రీమీగా చిలికి సలాడ్పై గార్నిష్ చేస్తారు. అయితే కొన్ని రకాల పండ్లతో పెరుగును తీసుకుంటే ఆరోగ్యకరం కాదంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మామిడి, జాకూట్, ఆప్రికాట్.. వంటి పండ్లు శరీరంలో వేడి పుట్టించే స్వభావాన్ని కలిగి ఉంటాయి. అదే పెరుగు చలువ చేస్తుంది. ఈ భాగాలనీ కలిపి తీసుకోవడం వల్ల శరీర నియంత్రణ తప్పుతుంది. ఫలితంగా శరీరంలో టాక్సిన్లు విడుదలవడంతో పాటు చర్మం పైనా ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు. నిపుణులు. పెరుగన్నంలో వేపుళ్లు, చిప్స్ నంజుకొని తినే అలవాటు చాలామందికి ఉంటుంది. అయితే ఇలాంటి నూనె పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకున్నప్పుడు కడుపుబ్బరం, కడుపునొప్పి, అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలు వేధిస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకు కారణం.. ఈ ఫుడ్ కాంబినేషన్ జీర్ణక్రియను నెమ్మదించేలా చేయడమేన!



**నిమ్మజాతి పండ్లు**, టొమాటో, ప్రాసెస్ట్ ఫుడ్స్, మసాలాలు దట్టించిన పదార్థాల్లో ఆమ్ల గుణాలు అధికంగా ఉంటాయి. వీటిని పెరుగుతో కలిపి తీసుకున్నప్పుడు పొట్టలో పీహెచ్ స్థాయులు అదుపు తప్పుతాయి, అజీర్తి, పొట్టలో ఆమ్లత్వం పెరిగిపోయి సమస్యలుగా అనిపించడం.. వంటివన్నీ. కాబట్టి ఈ కలయికకు దూరంగా ఉండటం మంచిది. వంకాయ పెరుగు కాంబినేషన్ కూడా ఆరోగ్యకరం కాదంటున్నారు నిపుణులు.

**చేపల కూర** తిన్నాక పెరుగు తినకూడదంటారు పెద్దలు. ఎందుకంటే ఈ ఆహారాన్ని ఒకేసారి తీసుకోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. ఫలితంగా కడుపు పట్టేసినట్లుగా, నొప్పిగా అనిపిస్తుంది. చేపలే కాదు.. చికెన్, వంటి మాంసాహారం కూడా కలిపి తీసుకోకూడదంటున్నారు నిపుణులు.

**వంకాయల్లో** ఉండే టానిన్ పెరుగుతో కలిసినప్పుడు జీర్ణ సమస్యలొచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు.. శరీరం గ్రహించే పోషకాల పైనా ఇది ప్రతికూల ప్రభావం చూపుతుంది.. ఆకుకూరల్ని పెరుగుతో కలిపినప్పుడు.. ఆకుకూరల్లోని ఆక్స లేట్స్, పెరుగులోని క్యాల్షియాన్ని నశింపజేస్తాయి. తద్వారా క్యాల్షియం లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ రెండూ కలిపి తీసుకోవడమూ మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. పెరుగు, పులియబెట్టిన ఆహార పదార్థాలు/పచ్చళ్లు.. ఈ రెండింటిలోనూ ప్రొబయోటిక్స్ ఉంటాయి. ఈ భాగాలను కలిపి తీసుకోవడం వల్ల జీర్ణాశయంలో ప్రొబయోటిక్ స్థాయులు పెరిగి పోయి.. జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. కాబట్టి ఈ ఫుడ్ కాంబినేషన్స్‌కి దూరంగా ఉంటూనే.. పెరుగును ఓట్స్, మ్యూజీ, డ్రైఫ్రూట్స్.. వంటి పదార్థాలతో కలిపి తీసుకుంటే మంచిదంటున్నారు నిపుణులు. □



# కొత్తగా ఉద్యోగంలో చేరుతున్నారా ?

మొదటి సారిగా ఉద్యోగంలో చేరుతున్న శరణ్యకు భయంగా అనిపిస్తోంది. అక్కడి వాతావరణం, పై అధికారి వద్ద ఎలా మసలుకోవాలి వంటివన్నీ ఆమెలో ఆందోళన పెంచుతున్నాయి. కొలువులో ఎలాంటి నైపుణ్యాలను ప్రదర్శించాలో నిపుణులు చెబుతున్నారిలా...

✦ ఉద్యోగం అంటే కొందరి మనసులో కాస్తంత బెరుకుగా ఉండటం సహజమే. మరికొందరికైతే విధుల్లో చేరిన వెంటనే అధికారులందరినీ ఇంప్రెస్ చేయాలనే అత్రుత ఎక్కువ. ఈ ఆలోచన ఉండటం మంచిదే. కానీ క్రమేణా దీన్ని సాధించడానికి కృషి చేయాలి. ✦ ఒక్కో అధికారి పనితీరు ఒక్కోలా ఉంటుంది. వాళ్ల పనిచేయించే తీరు, బాధ్యతలు నిర్వర్తించే విధానాన్ని పరిశీలించాలి. దేనికి ప్రాధాన్యమిస్తున్నారో గుర్తించాలి. ప్రతిరోజూ సమావేశాల్లో చర్చకొచ్చే ప్రముఖ అంశాలు, సంక్షిప్తంగా పంపాల్సిన మెయిల్స్, వివరణాత్మకంగా అందించాల్సిన ప్రాజెక్టుల నివేదికలపై అవగాహన పెంచుకోవాలి. ఇది మీ బాధ్యత లను మెరుగ్గా చేసేలా సాయపడుతుంది.



✦ మీ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పూర్తిచేయాల్సిన పనులకు గడువు తీసుకోవాలి. రెండుమూడు రోజుల్లో మొత్తం నివేదిక అందిస్తానని వాగ్దానం చేసి మరో వారంపాటు ఆలస్యం చేయడం మంచిది కాదు. మొదట్లోనే పైఅధికారుల వద్ద మీపై నమ్మకం మీరే తగ్గించుకున్నట్లు అవుతుంది. అలాకాకుండా కాస్తంత ఎక్కువ గడువు తీసుకున్నా కూడా నాణ్యతతో పని పూర్తిచేసి చూపించగలిగితే చాలు. టీమ్లో మీ విలువ పెరుగుతుంది. ✦ సమావేశాల్లో లేదా చర్చల్లో పాల్గొన్నప్పుడు మీ అభిప్రాయాలను, ఆలోచనలను తప్పక చెప్పాలి. అలాగని విలువలేని అంశాలు కాకుండా ఆలోచించదగ్గవీ, ప్రాజెక్టుకు ఉపయోగపడేవీ ఎంచుకుని మాట్లాడాలి. దీనికి ముందుగానే హోమ్ ర్వ్క చేసి పాయింట్స్‌ను ప్రిపేర్ చేసుకోవాలి. అప్పుడే మీ ఆలోచనలకు అంతా పెద్దపీట వేసే స్థాయికి చేరుకుంటారు. ✦ మీరు పూర్తిచేస్తున్న బాధ్యతలు, చేపడుతున్న పనులన్నింటినీ ఎప్పటికప్పుడు పైఅధికారికి నివేదిక అందించడం మంచిది. ఈ రెగ్యులర్ అప్డేట్స్‌పాటు, పనిలో మీరెదుర్కొంటున్న సవాళ్లనూ తెలియజేయాలి. దీంతో మీ పనితీరు అవతలివారికి ఎప్పటికప్పుడు అర్థమవుతుండా మీ లోపాలను వివరించడానికి వాళ్లకు అవకాశం ఉంటుంది. వాటిని స్వీకరించి సరిదిద్దుకునేందుకు కృషి చేస్తే మిమ్మల్ని మీరు మరింత మెరుగుపరుచు కోవచ్చు. ✦ పనిచేసే చోట మీ సమస్యలను వివరించాలే తప్ప, ఇతరులపై ఫిర్యాదు చేయకూడదు. ఇలా చేస్తే ఆఫీసు వాతావరణాన్ని భంగపరిచినవారు అవుతారు. అలాకాకుండా అవసరమైనప్పుడు మీ సూచనలు చెప్పడానికి ప్రయత్నించాలి. అలాగే ముఖ్యమైన బాధ్యతలు చేపట్టాల్సిన సమయంలో టీమ్తో కలిసి పనిచేసి ప్రాజెక్టును పూర్తిచేయడంలో మీవంతు పాత్ర వహించాలి. □


# మూలల్లో శుభ్రం..

నీళ్ల సీసాలు, జ్యూస్ బాటిళ్లని శుభ్రం చేయడం అంత తేలికా? కాసిన్ని నీళ్ల పోసి గిలక్కొట్టేస్తే శుభ్రం అయిపోవు. బాటిళ్ల అంచుల దగ్గర, మూతలోపల చేరుకుని పాచి వాసన వస్తుంటాయి. ఈ మురికి, బ్యాక్టీరియా మామూలు బ్రష్లతో శుభ్రం చేయడం అంత తేలిక కాదు. ఇలాంటి సమయంలో ఈ ట్రైన్ వన్ బ్రష్ మీ దగ్గ రుంటే.. ఈ పని చేయడం తేలిక. మూడు రకాల కుచ్చులు ఉంటాయి. వీటితో సీసాలని అన్ని మూలల్లోనూ శుభ్రం చేయొచ్చు. పరిమాణంలోనూ చిన్నగా ఉండి వాడుకోవడానికి అనువుగా ఉంటాయి. □





# దానం మోక్ష ద్వారం



అన్ని **గుణాల్లో** దానగుణం ఉత్తమం అన్నది పెద్దల మాట. అది సామాజిక సంక్షేమానికి నిలువుటద్దం, మోక్షానికి ద్వారం. సమకాలీన సమాజంలో అన్ని వర్గాలవారు ఎంత సంక్షేమంగా, ఆనందంగా ఉన్నారని అయితే అక్కడి దాతల సంఖ్య ప్రమాణం. ఆక్సిడెంటదరిచేరనీ రక్షి స్తాయి. ధర్మార్థకామ మోక్షాలంటే నాలుగు పురుషార్థాల సాధన ధార్మికుల లక్ష్యం. ఇందులో చివరిదైన మోక్షం కృత, త్రేత, ద్వాపర యుగాల్లో తపస్సు, యజ్ఞయా గాదుల ద్వారా పొందేవారు. కానీ కలియుగంలో అలా కఠోర తపస్సు చేయటానికి, యజ్ఞాలు నిర్వహించడానికి అవకాశం తక్కువ. అందుకు ప్రత్యామ్నాయం దానం. దానం, దైవారాధన, నామ పారాయణ, దైవస్మ రణలతో కఠోర తపస్సును మించిన ఫలి తాన్ని పొందే పురాణాలు ఉన్నాయి. ఆపదలో ఉన్నవారిని గట్టెక్కించే ఉద్దేశంతో పుట్టినవే దానధర్మాలు. ఇవి మానవతను చాటుతాయి.

ఇచ్చినవారికి సంతృప్తిని, పుచ్చుకున్నవారికి సుఖశాంతులను కలిగిస్తాయి. దానానికి తూకాలూ కొలతలూ అంటూ లేవు. తమ శక్తిని బట్టి దానం చేయొచ్చు. అయితే అత్త సొమ్ము అల్లుడుదానం అన్నట్టు ఒకరి సొమ్ము ఇంకొకరు లేదా వేరొకరు అనుభవించాల్సిన దాన్ని మరొకరు దానం చేస్తే ఫలితం శూన్యమే. దానం మనస్ఫూర్తిగా చెయ్యాలి. ఆడంబరాలకు పోకూడదు. ఇచ్చినందుకు ప్రచారం లభించాలని ఆశించకూడదు. రెండో చేతికి, మూడో కంటికి తెలియని విధంగా చేసే గుప్తదానం ఉత్తమం. దానానికి తూకాలూ కొలతలూ అంటూ లేవు. తమ శక్తిని బట్టి దానం చేయొచ్చు. దానం మనస్ఫూర్తిగా చెయ్యాలి. ఆడంబరాలకు పోకూడదు. ఇచ్చినందుకు ప్రచారం లభించాలని ఆశించకూడదు. రెండో చేతికి, మూడో కంటికి తెలియని విధంగా చేసే గుప్తదానం ఉత్తమం.

ఆధ్యాత్మికం

# సజ్జ రొట్టెలు తిందామా !



చిరుధాన్యాల్లో సజ్జలు ముఖ్యమైనవి. చూడటానికి చిన్న జొన్నల్లా ఉంటాయి కానీ వీటి రుచి వేరు. అమ్మమ్మ, నాన్నమ్మలను అడిగితే అవెంత మేలుచేస్తాయో చెబుతారు. సజ్జలతో జావ, రొట్టెలు, బూరెలు, కిచిడీ, పులావ్ చేయొచ్చు. ఇంతకీ వీటిలో ఉన్న సుగుణాలేమిటంటే.

✦ సజ్జల్లో సోడియం, ఫోలేట్, ఐరన్, కాపర్, మాంగనీస్, మెగ్నీషియం, థియామిన్, నియాసిన్, భాస్వరం, జింక్, రిబోఫ్లేవిన్, విటమిన్ బి6 ఉన్నాయి. శాకాహారులు వీటిని తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయి.

✦ హిమోగ్లోబిన్ ను వృద్ధి చేస్తుంది. రక్తబలహీనతతో బాధపడేవారు సజ్జలను జావ లేదా రొట్టె రూపంలో తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ✦ జుట్టు పెరుగుతుంది, గోళ్ల దృఢంగా ఉంటాయి. ✦ మధుమేహాన్ని నియంత్రిస్తాయి. కొలెస్ట్రాల్ పెరగకుండా. ఎముకలను దృఢంగా ఉంచుతాయి. చర్మాన్ని సంరక్షిస్తుంది.. ✦ పిల్లల్లో వచ్చే శ్వాస ఇబ్బందులు, ఉబ్బసాన్ని తగ్గిస్తాయి.

✦సజ్జలు తినడం వల్ల అజీర్తి, గుండె జబ్బులు, నెలసరి ఇబ్బందులు, ఊబకాయం, బట్టతల వంటి అనేక సమస్యల నుంచి బయటపడొచ్చు. రెండు కప్పుల సజ్జపిండిలో తగినంత ఉప్పు వేసి.. ముప్పావు కప్పు వేడినీళ్ల పోసి స్పాటులతో పిండి కలపాలి. చల్లారాక, చేత్తో మరోసారి కలిపి.. రొట్టెలు చేయాలి. పెనం మీద వేసి.. నూనెకు బదులు చెంచా నీళ్ల చిలకరించాలి. ఒకవైపు బంగారు రంగులోకి మారాక, తిరగేసి.. అటు కూడా కాల్చుకుంటే సరిపోతుంది. మనకు ఈనాడు. నెట్‌లో కనిపించే వ్యాపార సంస్థలు వివిధ దేశాల్లోని వ్యాపాకస్తులు, సంస్థల నుంచి వస్త్రాలు కొన్ని ప్రభువులు పా అభిరుచనిసవరించి కృత్రిమ మేధస్సుతో తగిన జాగ్రత్త వహించి ఉత్పత్తులు లేదా సేవ గురించి సమునిత విచారణ చేయండి. □

## ఐసిసి టీమ్ ఆఫ్ ది టోర్నీలో నలుగురు

# భారత్ అమ్మాయిలకు చోటు




**న్యూఢిల్లీ:** అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌ను వరుసగా రెండోసారి సాధించిన భారత జట్టులోని పలువురు ప్లేయర్లకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) టీమ్‌లో చోటు దక్కింది. ఈ నెల 2వ తేదీన మలేసియాలో జరిగిన అండర్ టీ20 వరల్డ్ కప్ టైటిల్ పోరులో నికీ ప్రసాద్ నేతృత్వంలోని భారత అమ్మాయిల జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై జయభేరిమోగించిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీ ఆసాంతం విశేషంగా రాణించిన తెలంగాణ స్టార్ ఓపెనర్ గొంగడి త్రిష సహా మొత్తం నలుగురు భారత క్రికెటర్లకు ఐసీసీ టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్‌లో స్థానం లభించింది. త్రిష ఓపెనింగ్ భాగస్వామి కమలిని, లెఫ్టార్మ్ స్పిన్ ద్వయం వైష్ణవి శర్మ, ఆయుశి శుక్లాలు కూడా ఐసీసీ ఎంపిక చేసిన జట్టులో ఉన్నారు. హార్డ్ హిట్టర్ త్రిష ఈ టోర్నీ చరిత్రలోనే తొలి సెంచరీతో సహా 309 పరుగులు చేసింది. లెగ్‌స్పిన్‌తో 7 వికెట్లను కూడా పడగొట్టింది. ఆమెతో జోడీగా దిగిన కమలిని 143 పరుగులు చేసింది. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో కమలిని (50 బంతుల్లో 56 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీతో ఆకట్టుకుంది. భారత స్పిన్నర్లలో ఆయుశి 14 వికెట్లను చేజిక్కించుకోగా, వైష్ణవి 17 వికెట్లతో టోర్నీలోనే అగ్రస్థానంలో ఉంది. మలేసియా పై హ్యాట్రిక్‌తో ఆమె (5/5) అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసింది. ఇక ఈ ఐసీసీ టీమ్ ఆఫ్ ద టోర్నీలో స్థానం దక్కిన వారిలో కైలా రేనెకె (కెప్టెన్, దక్షిణాఫ్రికా), జెమ్మా బోతా (దక్షిణాఫ్రికా), త్రిష, కమలిని, ఆయుశి శుక్లా, వైష్ణవి శర్మ (భారత్), దేవినా పెరిన్, కేటీ జోన్స్ (ఇంగ్లండ్), కావొంహెబ్రే (ఆస్ట్రేలియా), చమొది ప్రబొద (శ్రీలంక), పూజ మహతో (నేపాల్), 12వ ప్లేయర్‌గా ఎస్తబిసెంగ్ నిని (దక్షిణాఫ్రికా) ఉన్నారు.

# నేషనల్ గేమ్స్‌లో.. తెలంగాణ షూటర్ సురభికి కాంస్యం



**న్యూఢిల్లీ:** నేషనల్ గేమ్స్‌లో తెలంగాణకు రెండో పతకం లభించింది. షూటర్ సురభి భరద్వాజ్ కాంస్య పతకం గెలిచింది. భోపాల్ వేదికగా జరిగిన విమెన్స్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో సురభి 488.8 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి పతకం అందుకుంది. ఇండియా స్టార్ షూటర్, పంజాబ్‌కు చెందిన సిఫ్ట్ కౌర్ సమ్రా 461.2 స్కోరుతో గోల్డ్ అందుకుంది. అదే రాష్ట్రానికి చెందిన సీనియర్ షూటర్ అంజుమ్ మోద్గిల్ 458.7 స్కోరుతో సిల్వర్ గెలిచింది. మరో గేమ్‌లో మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్‌లో సురభి 425.9 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశ పరిచింది. ఈ విభాగంలో ప్రియ (461.4), విదర్భ (461.1), మాణిని (448.6) పతకాలు కైవసం చేసుకున్నారు. మరోవైపు బాస్కెట్ బాల్ 3+3 మహిళల విభాగంలో తెలంగాణ విమెన్స్ టీమ్ ఫైనల్ చేరుకొని పతకం ఖాయం చేసుకుంది. ఇక మెన్స్ బాస్కెట్‌బాల్ టీమ్ కాంస్య పతక పోరుకు అర్హత సాధించింది.

## మరో లీగ్‌లోకి ఐపిఎల్ ఫ్రాంచైజీ ఎంట్రీ

### రూ.1,251.11 కోట్లతో కొత్త జట్టు కొనుగోలు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో లీగ్ లోకి అడుగుపెట్టింది. ది హండ్రెడ్ లీగ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. తాజాగా ఈ లీగ్ కు చెందిన మాంచెస్టర్ ఒరిజినల్స్ టీమ్ వేలానికి రాగా, లిలిబి యాజమాన్యం ఆ జట్టును కళ్లు చెదిరే ధర పెట్టి దక్కించుకుంది. టీమ్ మొత్తం విలువలోని 49 శాతం వాటాను ఊహించని విధంగా భారీ ధరతో బిడ్డింగ్



వేసి గెలుపొందింది. అంతకుముందు హండ్రెడ్ లీగ్ లోని లండన్ స్పిరిట్ జట్టు కోసం బిడ్ వేసి విఫలమైన లక్నో సూపర్ జైంట్స్ యాజమాన్యం, ఇప్పుడు మాంచెస్టర్ ఒరిజినల్స్‌ను బిడ్డింగ్ వేసి సొంతం చేసుకుంది. దాదాపు 116 మిలియన్ పౌండ్ల (దాదాపు రూ.1,251 కోట్లు) భారీ ధరకు మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టును లక్నో యాజమాన్యం అయిన సంజీవ్ గోయెంకా ఆర్‌పిఎస్‌జి గ్రూప్ కొనుగోలు చేసింది. తమతో లక్నో జత కట్టడంపై మాంచెస్టర్ కు చెందిన లంకషైర్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. తాజాగా ది హండ్రెడ్ లీగ్ లోకి ఐపీఎల్ స్టార్ టీమ్ ముంబయి ఇండియన్స్ కూడా అడుగుపెట్టింది. ఈ లీగ్ కు చెందిన ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టును భారీ ధరకు ముంబయి యాజమాన్యం కొనుగోలు చేసింది. దీంతో ది హండ్రెడ్ లీగ్ లోకి అడుగుపెట్టిన రెండో ఐపీఎల్ టీమ్ గా లక్నో జెయింట్స్ నిలిచింది. గతంలో 2016-17 సమయంలో ఐపీఎల్ లో రైజింగ్ పుణె జెయింట్స్ ను కొనుగోలు చేసిన సంజీవ్ గోయెంకా గ్రూప్ 2021లో లక్నో జట్టును రూ.7,090 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అలానే సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం అయిన సన్ గ్రూప్ కూడా హండ్రెడ్ లీగ్ లోని నార్తరన్ సూపర్ ఛార్జర్స్, ట్రెంట్ రాకెట్స్‌ను కొనుగోలు చేయాలని ఆసక్తిగా చూపిస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ కో ఓనర్స్ అయిన జీఎమ్ఆర్ గ్రూప్ సౌత్‌రాన్ బ్రేవ్ లో వాటాను సొంతం చేసుకోవాలని ఆశిస్తోంది.



## భారత్‌లో తొలిసారి బాక్సింగ్

# ప్రీమియర్ లీగ్

### వచ్చే నెలలో 6 ప్రధాన నగరాల్లో పోటీలు

**న్యూఢిల్లీ:** భారత బాక్సింగ్ అభిమానులను ఆకట్టుకునేందుకు మరో కొత్త లీగ్ ప్రారంభం కాబోతోంది. ఇటీవల దేశంలో తొలిసారి ఖో ఖో వరల్డ్ కప్ పోటీలు నిర్వహించిన భారత్ ఇప్పుడు బాక్సింగ్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించబోతోంది. ఇందులో భాగంగా ప్రముఖ బాక్సింగ్ లీగ్‌గా పేరొందిన అంథోనీ పెట్టిస్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (ఏపీఎఫ్‌సీ), ఇండియన్ ప్రొ బాక్సింగ్ లీగ్ (ఐపీబీఎల్) భారత్‌లో తొలిసారి బాక్సింగ్ పోటీలు నిర్వహించబోతున్నాయి. వచ్చే నెలలో దేశంలోని ఆరు ప్రధాన నగరాలు ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, ముంబై, గోవా, బెంగుళూరు వేదికలుగా ఈ బాక్సింగ్ పోటీలను నిర్వ హించనున్నాయి. ఇందుకోసం యూఎఫ్‌సీ లైట్‌వెయిట్ మాజీ చాం పియన్ అంథోనీ పెట్టిస్ తొలిసారి భారత్‌కు రాబోతున్నాడు.
డబ్ల్యూ బీసీ, ఇండియా ఛాంపియన్ సబరి జైశంకర్, సెర్గియో పెట్టిస్ మధ్య ప్రధాన పోరు జరుగుతుందని ఇండియన్ ప్రో బాక్సింగ్ లీగ్ మంగళవారం ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే పలు ప్రపంచ బాక్సింగ్ కౌన్సిల్ (డబ్ల్యూ బీసీ) టైటిళ్లు సొంతం చేసుకున్న సబరి, సెర్గియో మధ్య పోరు రసవత్తరంగా సాగే అవకాశముంది.

# తొలి వన్డేలో డేంజరస్ ప్లేయర్స్

## పవర్ ఫుల్ ప్లేయింగ్ 11

### రేపు ఇంగ్లండ్‌తో రోహిత్ సేన ఢీ

**న్యూఢిల్లీ;** భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఈ నెల 6న ప్రారంభం కానుంది. టీ20 సిరీస్ లో భారత జట్టు 41తో విజయం సాధించిన నేపథ్యంలో, వన్డే సిరీస్‌పై అంచనాలు పెరిగాయి. రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు, ఇంగ్లాండ్‌ను ఓడించడానికి పవర్ ఫుల్ ప్లేయింగ్ ఎలెవెన్‌తో సిద్ధమవుతోంది. తొలి వన్డేలో టీమిండియా ప్లేయింగ్ 11లో డేంజరస్ ఆటగాళ్లతో రోహిత్ రంగంలోకి దిగుతున్నాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగిసింది. టీం ఇండియా పూణేలో విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. కానీ, ముంబైలో కూడా ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదు. ఐద వ, చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌ను 150 పరుగుల తేడాతో ఓడించి 4-1తో సిరీస్‌ను గెలుచుకుంది. భారత జట్టు మొదట బ్యాటింగ్‌లో ఇంగ్లండ్‌పై తన అత్యధిక టీ20ఐ స్కోరును చేసింది. తరువాత బౌలింగ్‌లో అద్భుతాలు చేసింది. ఇంగ్లండ్ జట్టును కేవలం 97 పరుగులకే ఆలౌట్ చేసింది. వాంఖడే స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు చాలా బాగుంది. కానీ, ఇంగ్లండ్ జట్టు విఫలమైంది. వన్డే సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ మరోసారి ఢీ కొట్టనుంది. టీ20 సిరీస్ ముగిసిన తర్వాత, ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో భారత్ ఇంగ్లండ్ మధ్య అభిమానులు ఉత్కంఠను చూచే అవకాశం మళ్లీ వచ్చింది. ఈ రెండు జట్ల మధ్య 3 వన్డే మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ఈ నెల 6 నుంచి సిరీస్ ప్రారంభం కానుంది. ఇందుకోసం, టీ20 సిరీస్‌లో భాగం కాని భారత జట్టులోని కొంతమంది ఆటగాళ్లు మొదటి వన్డే ఆడాల్సిన నాగ్‌పూర్‌కు చేరుకున్నారు. భారత్-ఇంగ్లండ్ మధ్య రెండో వన్డే ఈ నెల 9న కటక్‌లో జరగనుండగా, సిరీస్‌లోని మూడో, చివరి వన్డే ఈ నెల 12న అహ్మదాబాద్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతాయి. టాస్ అరగంట ముందుగా అంటే మధ్యాహ్నం 1 గంటలకు జరుగుతుంది. ఈ సిరీస్ కోసం టీమిండియా ప్లేయర్లను ఇప్పటికే భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. ఇందులో చాలా మంది కీలక ఆటగాళ్లు తమ తమ బ్యాటక్లకు పదును పెడుతున్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భాగమైన కొంతమంది ఆటగాళ్లు ఈ ఇప్పుడు వన్డే జట్టులో కూడా కనిపించనున్నారు. ఇక ఈ వన్డే సిరీస్‌కు టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11లో రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ షమీ.




# ఐదు రోజులూ ఆఫీసుకు రావాల్సిందే: డెల్

**ముంబై, ఫిబ్రవరి 4:** టెక్ కంపెనీలన్నీ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి స్వస్తి పలుకుతున్నాయి. ఇప్పటికే చాలా సంస్థలు తమ ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని అల్టిమేటం జారీచేశాయి. తాజాగా ప్రముఖ కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ కూడా హైబ్రిడ్, రిమోట్ వర్క్ పాలసీకి స్వస్తి చెబుతున్నట్లు పేర్కొంది. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ మైఖేల్ డెల్ ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు సమాచారం అందచేసినట్లు కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. డెల్ కార్యాలయాల దగ్గర నివసించే ఉద్యోగులు ఇకపై హైబ్రిడ్, రిమోట్ వర్క్ విధానంలో పని చేయడానికి వీలుండదని మైఖేల్ డెల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో తెలిపారు. వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీస్ నుంచి పని చేయాలని తెలియ చేశారు. మార్చి 3 నుంచే ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే కార్యాలయం సమీపంలో నివసిస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలుస్తోంది. సుదూర ప్రాంతాల్లో నివసించే ఉద్యోగులు రిమోట్‌గా పని చేసేందుకు సీనియర్ లీడర్ల నుంచి తగ్గిన కారణాలు చూపించి తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంటుంది. లేదంటే వారెవరికీ పదోన్నతులు ఉండవని తెలుస్తోంది. భవిష్యత్తులో నియమించుకొనే వారికి ఇకపై రిమోట్ విధానం ఉండదని అందులో పేర్కొంది. కరోనాకు ముందు నుంచే డెల్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్




విధానం అమల్లో ఉండేది. కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ మైఖేల్ డెల్ ఖుదా దీన్ని ప్రోత్సహించే వారు. పైగా ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్న కంపెనీలను ఆయన తప్పుబట్టారు. కానీ తాజాగా డెల్ విధానాల్లో సమూల మార్పులు వచ్చాయి. అందరూ కలిసి పనిచేయడం, తమ ఆలోచనలను పంచుకోవడం సంస్థ వృద్ధికి దోహదం చేస్తుందని కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ ఆఫీసుకు రావాలని కోరుతోంది.

# బిఎస్ఇ టర్నోవర్ రూ.425 లక్షల కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలు రాణించాయి. కెనడా, మెక్సికో దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. వాణిజ్య యుద్ధ భయాలు రేపిన ట్రంప్ నుంచి సానుకూల నిర్ణయం వెలువడడంతో ఆసియాతో పాటు మన మార్కెట్లు సూచీల భారీ లాభాలకు కారణమైంది. చివరికి సెన్సెక్స్ 1226.94 పాయింట్లలాభంతో 78,413.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 378.20 పాయింట్లు పెరిగి 23,739.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.07గా కొనసాగుతోంది. రూ.5.5 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద పెరిగి రూ.425 లక్షల కోట్లకు చేరింది. ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, రిలయన్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడగా, ఐటిసి హోటల్స్, జొమాటో, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మెక్సికో, కెనడాపై సుంకాల విషయంలో ట్రంప్ తన నిర్ణయాన్ని వాయిదా వేయడం సూచీల లాభాలకు కారణమైంది. దీంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. రేట్లకోతపై ఆర్‌బిఐ నుంచి సానుకూల సంకేతం వస్తుందన్న అంచనాలతో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కూడా సూచీల ర్యాలీకి కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. జనవరిలో కార్ల విక్రయాలు స్థిరమైన వృద్ధిని నమోదు చేయడంతో మున్ముందు ఆటోమొబైల్ రంగానికి డిమాండ్ ఉంటుందన్న అంచనాలతో ఆయా కంపెనీల షేర్లు రాణించాయి. ఇటీవల మార్కెట్ పతనాన్ని ఇన్వెస్టర్లు అవకాశంగా తీసుకుని కొనుగోళ్లకు దిగడం మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.




# జిమ్నీ మేనియా బుకింగ్స్ నిలిపివేత

**జపాన్, ఫిబ్రవరి 4:** దేశీయ ప్రముఖ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా జపాన్‌లో తీసుకొచ్చిన జిమ్నీ 5డోర్ వేరియంట్ బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. జపాన్‌లో మారుతీ జిమ్నీ బుకింగ్‌లను జనవరి 30 నుంచి ప్రారంభించింది. ఏప్రిల్ 3 నుంచి డెలివరీలు అందిస్తామని కంపెనీ పేర్కొంది. ఈ ఎస్‌యువి అక్కడి ప్రజల నుంచి మంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంది. బుకింగ్‌లు ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే 50వేల బుకింగ్‌లు సొంతం చేసుకుంది. డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం, వెయిటింగ్ పీరియడ్ పెరగడంతో బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ బుకింగ్‌లు ఎప్పుడు తిరిగి ప్రారంభించేదీ వెల్లడించలేదు. జపాన్‌లో మారుతీ జిమ్నీ స్పీడ్ మాన్యువల్ వేరియంట్ ప్రారంభ ధర రూ.14.88 లక్షలు, ఏటీ వెర్షన్ ధర రూ.15.43 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. భారత్‌లో వీటి ధరలు రూ.12.74 లక్షలు, రూ.14.79 లక్షలుగా ఉన్నాయి. మహీంద్రా థార్ రాక్స్, ఫోర్స్ గుర్ఖా వంటి 5 డోర్ ఎస్‌యువిలకు జిమ్నీ పోటీ ఇస్తోంది.




# డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ డీలా

**ముంబై, ఫిబ్రవరి 4:** డాక్టర్‌అగర్వాల్స్ ఐ హాస్పిటల్ మాతృ సంస్థ డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. డిస్కౌంట్‌తో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చి ఇన్వెస్టర్ల నిరాశపర్చాయి. ఇష్యూ ధర రూ.402తో పోలిస్తే బిఎస్ఇలో 1.27శాతం డిస్కౌంట్‌తో రూ.396 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ జనవరి 29న ప్రారంభమై 31న ముగిసింది. ధరల శ్రేణి రూ.382-402గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.3,027.26 కోట్లు సమీకరించాలనుకుంది. ఐపిఒలో భాగంగా రూ.300 కోట్లు విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.2,727.26 కోట్ల విలువైన షేర్లు జారీ చేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కోసం రూ.14,070 వెచ్చించారు. ఈ పబ్లిక్ ఇష్యూ మొత్తంగా 1.55 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. అయినప్పటికీ లిస్టింగ్‌లో మాత్రం రాణించలేకపోయింది. డిస్కౌంట్‌తో లిస్ట్ అయిన తర్వాత ఈ షేర్లు మరింత కుంగాయి. వాస్తవానికి 2010లో




స్థాపించబడిన డాక్టర్ అగర్వాల్స్ హెల్త్ కేర్ ప్రజలకు దేశవ్యాప్తంగా కంటి ఆరోగ్యానికి సంబంధించిన అనేక సేవలను అందిస్తోంది. ఇదే క్రమంలో సర్జికల్ అండ్ నాన్ సర్జికల్, కంటి ఆరోగ్యానికి సంబంధించిన మందులు, లెన్స్ వంటి వాటిని కూడా విక్రయిస్తోంది. తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తాన్ని కంపెనీ రుణాల చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని నిర్ణయించింది.

## వాణిజ్యం

# టాటా కంపెనీ కొనుగోలుకు ఆర్‌బిఐ గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** టాటా గ్రూప్ ఆధ్వర్యంలో ఉన్న టాటా కమ్యూనికేషన్స్ పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్ (టిసిపిఎస్‌ఎల్)ను భారత్‌లోని ఆస్ట్రేలియాకు చెందిన ఫిన్‌టెక్ కంపెనీకి విక్రయించేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆమోదం లభించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఫైండీ ఆధ్వర్యంలోని భారతీయ అనుబంధ సంస్థ ట్రాన్సాక్షన్ సొల్యూషన్స్ ఇంటర్నేషనల్ (టిఎస్ఐ)కు టిసిపిఎస్‌ఎల్‌ను విక్రయించే ప్రణాళికలను ఆర్‌బిఐ ముందుంచారు. దాంతో తాజాగా వాటిపై ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. రూ.330 కోట్ల విలువైన ఈ డీల్ వల్ల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఆర్థిక సేవలు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నవంబర్ 2024లో ప్రకటించిన ఈ కొనుగోలు టిసిపిఎస్‌ఎల్ వైట్ లేబుల్ ఎటిఎం ప్లాట్ ఫామ్, ఇండికాష్ ఎటిఎంల నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోవడానికి ఫైండీకి వీలు కల్పిస్తుంది. టిఎస్ఐ ప్రస్తు తం 7,500కు పైగా బ్రౌన్ లేబుల్ ఎటిఎంలకు బ్యాక్ ఎండ్ కార్యకలాపాలు అందిస్తోంది. ఈ కొనుగోలుతో ఫైండీ 4,600 ఆపరేషనల్ ఇండికాష్ ఎటిఎంలను తీసుకుంటుంది. మరో 3వేల ఎటిఎం పొందేందుకు ఫైండీకి అవకాశం లభిస్తుంది. ఫైండీ సిఇఒ దీపక్ వర్మ మాట్లాడుతూ భారత్‌లో ఆర్థిక సేవలను విస్తరించేందుకు ఈ కొనుగోలు ఉపయోగపడుతుందన్నారు. ఈ ఎటిఎంలను కంపెనీ ప్రస్తుత నెట్‌వర్క్‌తో అనుసంధానించడంతో బ్యాంకింగ్ సేవలు లేని మారుమూల ప్రాంతాల్లో ఆర్థిక సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.




# జోరందుకున్న తయారీ రంగం

**ముంబై, ఫిబ్రవరి 4:** భారత తయారీ రంగం జనవరి నెలకు పటిష్టమైన వృద్ధిని నమోదు చేసింది. హెచ్‌ఎస్‌బిఐఇ ఇండియా తయారీ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) గత డిసెంబరులో 56.4 శాతంగా ఉంటే, 2025 జనవరి నెలలో 57.7కు దూసుకెళ్లింది. ఎగుమతులు 14 యేళ్లలోనే బలమైన వృద్ధిని చూపించడం ఇందుకు మద్దతుగా నిలిచినట్టు ఈ సర్వే అభిప్రాయపడింది. 50 పాయింట్లకుపైగా తయారీ పిఎంఐ నమోదు అయితే దాన్ని విస్తరణగా, అంతకు దిగువకు పడిపోతే క్షీణతగా పరిగణిస్తుంటారు. 'భారత తయారీ పిఎంఐ ఆరు నెలల గరిష్ఠ స్థాయికి జనవరిలో చేసుకుంది. దేశీయ, ఎగుమతుల డిమాండ్ బలంగాఉంది. ఇది వృద్ధికి మద్దతునిచ్చింది' అని హెచ్‌ఎస్‌బిసి ముఖ్య భారత ఆర్థిక వేత్త ప్రంజుల్ భండారీ తెలిపారు. తయారీదారులకు కొత్త ఆర్డర్లలో వృద్ధి ఉన్నట్లు దీనికి అనుగుణంగా తమ ఉత్పత్తిని పెంచుకుంటున్నట్లు పిఎంఐ సర్వే తెలిపిం ది. రానున్న కాలంలో 32శాతం సంస్థలు వృద్ధి పట్ల సానుకూల అంచనాలతో ఉంటే, కేవలం ఒకశాతం సంస్థలు క్షీణతను అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.